నమస్తే తెలంగాణ వరంగల్ రూరల్

వాతావరణం
గరిష్ఠం 30^{0}
కనిష్ఠం 11^{0}

ఆదివారం 07, జనవరి 2018 ntnews.com ntwglrl.com పేజీలు : 16

అభివృద్ధి చేసి చూపిస్తున్నా!

- గత ఎమ్మెల్యేలు వెళ్లని గ్రామాలకు వెళ్తున్నా
- నర్సింహులపల్లిని గ్రామ పంచాయతీగా మారుస్తా
- శాసనసభ స్పీకర్ మధుసూదనాచారి
- సీసీ రోడ్లు, వాటర్ ప్లాంట్ ప్రారంభం


16

బాలికలు మురిసె



- ఇంటిని మరిపించే రీతిలో భోజనం
- కస్తూర్బా బాలికలకు సర్కార్ అండ
- విద్యార్థినులకు కడుపునిండా అన్నం
- కొత్త మెనూతో మరింత పౌష్టికాహారం
- హెల్త్ కిట్లతో ఆరోగ్యం మెరుగు
- జిల్లాలో 2160 మంది బాలికలకు లబ్ధి
- బాలికా విద్యకు అధిక ప్రాధాన్యం

ఒకప్పుడు నీళ్లచారు.. ఉడికీఉడకని అన్నం.. దొడ్డు బువ్వ.. అందులో పురుగులు.. సగం తిని కడుపు మాడ్చుకున్న పరిస్థితి.. కానీ తెలంగాణ సర్కారు బాలికలను తమ సొంతబిడ్డల్లా చూసుకుంటోంది.. ఇంటిని మరిపించేలా సన్న బియ్యంతో భోజనం వడ్డిస్తోంది. కస్తూర్బాగాంధీ బాలికల, మోడల్ స్కూల్స్‌లో బాలికలకు బలవర్ధకమైన ఆహారాన్ని అందిస్తున్నది. నూతన సంవత్సర కానుకగా జనవరి నుంచి కొత్తమెనూ అమల్లోకి తీసుకొచ్చింది. రోజుకు ఐదుసార్లు పౌష్టికాహారం, వారానికి రెండు రోజులు మాంసాహారంతో వండిస్తోంది. బాలికలకు ఆరోగ్యపరంగా ఇబ్బందులు కలగకుండా 15 వస్తువులతో కూడిన కాస్మోటిక్ కిట్లను అందజేస్తున్నది. ఈ కిట్లతో జిల్లాలోని 12 కేజీబీవీల్లోని 2160 మంది విద్యార్థినులకు ప్రయోజనం చేకూరనుంది.

-శాయంపేట విలేకరి

2

విశ్వవ్యాప్త మేడారం..!

- జాతీయ పండుగగా గుర్తించాలని డిమాండ్
- కేంద్ర మంత్రులను కలిసిన రాష్ట్ర బృందం
- గూడెం నుంచి పార్లమెంట్‌కు చేరిన నినాదం
- రెండు దశాబ్దాల క్రితమే రాష్ట్ర పండుగగా గుర్తింపు
- 705 తెగల ఆత్మగౌరవ ప్రతీక కానున్న సమ్మక్క-సారలమ్మ

మధ్య పేజీల్లో



- మధ్య పేజీల్లో

24 గంటల ఉచిత విద్యుత్ భేష్

- సీఎం కేసీఆర్ చరిత్ర సృష్టించారు
- అభివృద్ధిలో తెలంగాణ రాష్ట్రం అగ్రగామి
- అర్హులకే సంక్షేమ, అభివృద్ధి పథకాలు అందాలి
- డిప్యూటీ సీఎం కడియం
- జెడ్పీ సర్వసభ్య సమావేశంలో సీఎంకు ఏకగ్రీవ ధన్యవాదాలు



11



అపర భగీరథుడు..

- సాగు, తాగునీటికి నిరంతరం శ్రమిస్తున్న సీఎం కేసీఆర్
- త్వరలోనే 24వేల ఆవాసాలకు శుద్ధి చేసిన నీరు
- పనులు పూర్తిచేసి ట్రయల్ రన్‌కు సిద్ధం కండి
- రెండు నెలల్లోనే నీటి సరఫరా జరగాలి
- చేతకాకపోతే చెప్పండి.. వేరే చూసుకుంటాం..
- వర్క్ ఏజెన్సీలపై వేముల, తుమ్మల, స్మిత సబర్వాల్ ఆగ్రహం

బాలికలు మురిసె..!

- ఇంటిని మరిపించే రీతిలో భోజనం
- కస్తూర్బా విద్యార్థినులకు ప్రభుత్వ అండ..
- కొత్త మెనూతో మరింత పౌష్టికాహారం
- హెల్త్‌కిట్లతో ఆరోగ్యం మెరుగు
- జిల్లాలో 2160 మంది బాలికలకు లబ్ధి
- బాలికా విద్యకు సర్కార్ భరోసా



శాయంపేట: తెలంగాణ సర్కార్ ప్రాథమిక విద్యతో పాటు ఉన్నత విద్యకు అత్యంత ప్రాధాన్యతనిస్తున్నది. గత ప్రభుత్వ హయాంలో ఎన్నో ఒడిదొడుకులతో బాలికలు ఇబ్బందులు పడాల్సి వచ్చింది. కస్తూర్బాలో ఏఅండలేని అనాథలు, నిరుపేద కుటుంబాలకు చెందిన బాలికలే చదువుతున్నారు. సరైన పౌష్టికాహారం గతంలో పెట్టిన దాఖలాలు లేవు. కానీ తెలంగాణ సర్కారు బాలికలతోపాటు ప్రభుత్వ పాఠశాలు, హాస్టళ్లు, రెసిడెన్షిల్స్‌లో సన్న బియ్యంతో భోజనాన్ని పెడుతూ సొంతబిడ్డల్లా చూస్తోంది. గతంలో ఎన్నడూ ఏప్రభుత్వం చేయలేని సాహసాన్ని చేసి రుచి, శుచి ఉన్న భోజనాన్ని అందిస్తున్నది. అయితే, దానిని మరింత బలవర్ధకంగా మార్చిన ప్రభుత్వం కొత్త మెనూను అమల్లోకి తేవడంతో బాలికలు హర్ష వ్యక్తం చేస్తున్నారు.

మరింత పౌష్టికాహారం

కస్తూర్బాతోపాటు అన్ని గురుకులాలకు పౌష్టికాహారాన్ని ప్రభుత్వం అందిస్తున్నది. దీనిని మరింత మెరుగుపర్చి బలవర్ధకమైన ఆహారాన్ని అందించేందుకు చర్యలు తీసుకున్నది. గతంలో గురుకులాలకు చికెన్, మటన్ వంటివి పెట్టలేదు. ఎన్నడో రిపబ్లిక్ డే, స్వాతంత్ర్య దినోత్సవాల్లో మాత్రమే పెట్టేవారు. కానీ పిల్లల్లో పౌష్టికాహార లోపం లేకుండా ప్రొటీన్లు, విటమిన్లు అందేలా ఎంత ఖర్చు అయినా వెనుకాడకుండా చికెన్, మటన్ పెడుతున్నది. నెలలో మూడుసార్లు చికెన్, రెండుసార్లు మటన్ అందించాలని అధికారులకు నిర్దేశించింది. అంతేగాకుండా రోజూ బూస్టు, రాగి జావా, హర్లిక్స్ అందిస్తున్నారు. ప్రతీరోజు ఐదు సార్లు ఆహారం అందించేలా మెనూలో మార్పులు చేశారు. అల్పాహారంతో మొదలు పెట్టి మధ్యాహ్న, రాత్రి భోజనాల్లో మార్పులు చోటు చేసుకున్నాయి. రోజూ150 మిల్లీలీటర్ల పాలు, 200గ్రాముల ఆకు కూరలు, కూరగాయలు, 500 గ్రాముల అన్నం అందిస్తున్నది. వారంలో ప్రతీ బాలికకు 150గ్రాముల చికెన్, 40 గ్రాముల మటన్ వడ్డిస్తున్నారు.

అల్పాహారం..!

అల్పాహారంలో ఆదివారం రెండు చపాతిలు ఆకు కుర్మ, సోమవారం నాలుగు ఇడ్లీలు సాంబారు చట్నీ, మంగళవారం నాటురవ్వ ఉప్మా, పల్లి, పుట్నాల చట్ని, నిమ్మకాయ చట్నీ, బుధవారం నాలుగు పూరీలు, పెసర పప్పు, గురువారం నాలుగు ఇడ్లీలు సాంబారు చట్నీ, శుక్రవారం నాటు రవ్వ ఉప్మా, పల్లి, పుట్నాల చట్నీ, శనివారం అటుకులు, ఉప్మా అందిస్తున్నారు.

మధ్యాహ్న భోజనం

ఆదివారం బగార అన్నం, ఒకటి, మూడు, ఐదో ఆది వారాల్లో కోడికూర, రెండో, నాలుగో ఆదివారాల్లో మటన్‌కర్రీతో, ఏదైనా ఒక రకమైన కుర్మ(శాఖాహారులకు), రసం, పెరుగుతో అందిస్తున్నారు. సోమవారం అన్నం, ఉడకబెట్టిన గుడ్డు, ఆలు, వంకాయకూర, పప్పు, రసం, పెరుగు, నెయ్యితో వడ్డిస్తారు. మంగళవారం అన్నం, గుడ్డు, బీట్‌రూట్ లేదా క్యారెట్, పప్పు, మునగాకు, రసం, పెరుగు, నెయ్యి, బుధవారం అన్నం, బెండకాయ, పప్పుతో పాలకూర, రసం, పెరుగు, నెయ్యి, గురువారం అన్నం, గుడ్డు, ఆలుగడ్డ, పప్పుతో గోంగూర, రసం, పెరుగు, నెయ్యి, శుక్రవారం అన్నం, కోడిగుడ్డుకూర, దోసకాయ, పప్పుతోటకూర, రసం, పెరుగు, నెయ్యి, శనివారం అన్నం, బీరకాయ, పప్పుతో చుక్కకూర, రసం, పెరుగు, నెయ్యితో వడ్డించాలని మెనూలో ఉంది.

సాయంత్రం స్నాక్స్

ఆదివారం ఉడకబెట్టిన బఠాణీ, శనగలు, 25 గ్రాముల టీ, సోమవారం ఉడకబెట్టిన పెసర్లు, బఠాణీలు, టీ, మంగళవారం ఉడకబెట్టిన శనగలు, టీ, బుధవారం మరమరాలు, లేదా స్వీట్‌కార్న్, టీ, గురువారం వేయించిన అటుకుల మిక్చర్, టీ, శుక్రవారం పల్లిపట్టీలు, టీ, శనివారం ఒకటో వారం గులాబ్‌జాం, రెండో వారం సేమియా, మూడోవారం రవ్వకేసరి, నాల్గోవారం ఫ్రూట్ సలాడ్ అందించాలని నిర్ణయించారు.

రాత్రి భోజనంలో..

ఆదివారం అన్నం వంకాయ, బీన్స్, సోమవారం అన్నం క్యాబేజి లేదా బెండకాయ, చట్నీ, సాంబారు, మజ్జిగ, అరటి పండు, మంగళవారం అన్నం, దోశ, చట్నీ, సాంబారు, మజ్జిగ, అరటిపండు, బుధవారం అన్నం, కోడికూర (రెండో, నాల్గోవ బుధవారం), ఆలుకూర్మ, చట్నీ, సాంబారు, గురువారం అన్నం, బీట్‌రూట్, చట్నీ, సాంబారు, అరటిపండ్లు, శుక్రవారం అన్నం, ఆలుగడ్డ కూర, చట్నీ, సాంబారు, మజ్జిగ, అరటి పండ్లు, శనివారం అన్నం, వంకాయ లేదా కాకరకాయ, చట్నీ, సాంబారు, మజ్జిగ, అరటిపండు, సీజనల్ ఫ్రూట్స్ అందించాలని నిర్దేశించారు.

కేసీఆర్ సార్‌కు కృతజ్ఞతలు



-ప్రత్యూష, పదో తరగతి విద్యార్థిని

బాలికల విద్యపై ప్రత్యేక శ్రద్ధపెట్టిన సీఎం కేసీఆర్‌సార్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు. మాకు సన్నబియ్యంతో భోజనం పెట్టడం గొప్ప విషయం. ఇప్పుడు కొత్త మెనూ అమల్లోకి తెచ్చి పౌష్టికాహారాన్ని అందించడం ఆనందంగా ఉంది. బాగా చదువుకుని మంచి గుర్తింపు తెచ్చి ఉన్నత శిఖరాలకు చేరుకుంటాం.

ప్రభుత్వానికి ధన్యవాదాలు

: పీ సుకన్య, తొమ్మిదోతరగతి, విద్యార్థిని



జనవరి ఒకటి నుంచి మాకు అమలు చేస్తున్న మెనూ భిన్నంగా ఉంది. తెలంగాణ ప్రభుత్వం ఎంతో మంచి ఆలోచనతో చేస్తున్నందుకు కృతజ్ఞతలు. గతమెనూలో అల్పాహారంలో మూడు సార్లు రైస్ టిఫిన్ తినేవాళ్లం. ఇప్పటి మెనూలో రెండు సార్లు ఇడ్లీ, రెండు సార్లు నాటు రవ్వ, పూరి, చపాతి ఉన్నాయి. వీటితోపాటు నాలుగు సార్లు చికెన్, రెండు సార్లు మటన్ పెట్టడం ఎంతో సంతోషంగా ఉంది.

హెల్త్‌కిట్లతో ఆరోగ్యం

: ఎం సుప్రజ, పదోతరగతి విద్యార్థిని



మంచి మెనూతోపాటు హెల్త్ కిట్లను అందించడం మంచి నిర్ణయం. గతంలో ఎవరూ బాలికలను పట్టించుకోలేదు. తెలంగాణ ప్రభుత్వం ఉదాత్తస్వభావంతో బాలికల విద్యపై, ఆరోగ్యంపై శ్రద్ధ చూపడం అభినందనీయం. సన్న బియ్యంతోపాటు అన్నిరకాల పౌష్టికాహారాన్ని అందిస్తున్న సర్కారు కృతజ్ఞతలు.

ప్రభుత్వ చర్యలు బాగున్నాయి



:మాధవి, ప్రత్యేక అధికారి

కస్తూర్బా విద్యార్థునుల కోసం ప్రభుత్వం చేపట్టిన చర్యలు బాగున్నాయి. ఇప్పటికే సన్నబియ్యంతో అన్నం పెడుతున్నాం. అదనంగా పౌష్టికాహారాన్ని పెంచడం అభినందనీయం. చికెన్‌తో పాటు మటన్ పెడుతున్నాం. అల్పాహారం, భోజనంలోనూ మార్పులు చేశారు. జనవరి నుంచి మారిన కొత్త మెనూ అమలు చేస్తున్నాం. హెల్త్ కిట్ల ప్రయోజనకరంగా ఉన్నాయి.



కస్తూర్బా బాలికలకు అందించిన హెల్త్ కిట్

15 రకాల వస్తువులతో స్వచ్ఛ కిట్

కొత్త మెనూతోపాటు బాలికలను ఆరోగ్యంగా తయారు చేయడంతోపాటు మానసికంగా సంసిద్ధులను చేసేందుకు వారి ఆరోగ్య పరిరక్షణకు స్వచ్ఛకిట్లను అందించనుంది. 15రకాల కాస్మోటిక్ వస్తువులతో ఒక్కొక్కటి రూ.300విలువైన కిట్‌ను అందజేసింది. కస్తూర్బాలో చదివే ప్రతీ విద్యార్థికి కిట్‌ను అందిస్తున్నారు. గతంలో ప్రతీ విద్యార్థినికి నెలకు రూ.100 అందించేవారు. దీంతో కాస్మోటిక్ వస్తువులను బాలికలు కొనుగోలు చేసే పరిస్థితి ఉండేది కాదు. దీనిని గుర్తించిన ప్రభుత్వం ప్రతీ మూడు నెలలకోసారి కాస్మోటిక్ కిట్‌ను అందించాలని నిర్ణయించింది. ఇందులో బ్రాండెండ్ వస్తువులు నాణ్యమైనవి ఉండేలా చర్యలు తీసుకుంటున్నది. కిట్‌లో షాంప్స్, సావ్‌లాన్ సబ్బులు, ట్రిపుల్‌ఎక్స్-2సబ్బులు, డెటాల్ సోప్స్, హ్యాండ్ వాష్ లిక్విడ్, ఆల్‌అవుట్, కొబ్బరి నూనె, బ్రష్, పేస్టు, జడరిబ్బెన్లు, సానిటరీ న్యాప్‌కిన్స్, దువ్వెన ఉన్నాయి. బాలికలకు అవసరమైనవి అన్ని ఉండటంతో సర్వత్రా హర్షం వ్యక్తం చేస్తున్నారు.



స్వాధీనం చేసుకున్న బెల్లం, పటిక, నిందితులతోపాటు పోలీసులు

బెల్లం, పటిక స్వాధీనం
రెండు వాహనాలు సీజ్

పరకాల, నమస్తే తెలంగాణ: పరకాల మీదుగా భూపాలపల్లికి అక్రమ తరలిస్తున్న బెల్లం, పటికతోపాటు రెండు వాహనాలను పరకాల పోలీసులు శనివారం స్వాధీనం చేసుకున్నారు. ఏసీపీ వైవీఎస్ సుధీంద్ర కథనం ప్రకారం.. కామారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన పగిడిపల్లి అశోక్‌కు టీఎస్17టీ 0540 నంబర్‌గల వాహనంలో బెల్లాన్ని తీసుకుని బయలుదేరారు. ఈ వాహనానికి ఎస్కార్ట్‌గా ఏపీ 02 ఏఈ 9471 అనే ఇండికా కారులో పటికను హైటెక్ పద్ధతిలో ప్రయాణికుల మాదిరిగా తరలిస్తున్నారు. కారు పైలెట్‌గా ముందు నడువగా బొలేరోలో తీసుకుని వచ్చారు. కరీంనగర్, హుజురాబాద్ మీదుగా పరకాల నుంచి భూపాలపల్లికి తరలించేందుకు వాహనాలు బయలుదేరాయన్న సమాచారంతో పరకాల మండలం నాగారం గ్రామంలో వాహనాలను తనిఖీ చేసి పట్టుకున్నట్లు చెప్పారు. ధరంసోత్ రమేశ్ (గణపురం,ములుగు), ఈర్ల రాజ్‌కుమార్ (గణపురం,ములుగు), సన్నాల రఘుపాల్(భూపాలపల్లి), పగిడిపల్లి అశోక్ (కామారెడ్డి)ను ఎస్సై శ్రీకాంత్‌రెడ్డి అదుపులోకి తీసుకున్నారు. అంతడుపు ఆంజనేయులు(నిజామాబాద్) పరారీలో ఉన్నాడు. ఐదుగురిపై కేసు నమోదు చేసి వాహనాలను సీజ్ చేసినట్లు ఏసీపీ వివరించారు. బెల్లం, పట్టికను స్వాధీనం చేసుకున్న ఎస్సైలు శ్రీకాంత్‌రెడ్డి, రవికిరణ్, రవీందర్, సిబ్బందిని ఏసీపీ అభినందించారు.

సర్టిఫికేషన్ కోర్సుపై ముగిసిన శిక్షణ

చెన్నారావుపేట, జనవరి06: చెన్నారావుపేట మండలం మగ్ధుంపురంలోని జయముఖి ఇంజినీరింగ్ కళాశాలలో విద్యార్థులకు సర్టిఫికేషన్ కోర్సుపై ఇస్తున్న శిక్షణ శనివారం ముగిసింది. తెలంగాణ అకాడమీ ఫర్ డెవలప్‌మెంట్ టాస్క్ వారి సహకారంతో కళాశాలలో కంప్యూటర్ సైన్స్ చదువుతున్న తృతీయ సంవత్సరం విద్యార్థులకు సెల్స్‌ఫోర్స్ ఎషెన్షియల్ ఫర్ బిజినెస్ స్పెషలిస్ట్ అను సర్టిఫికేషన్ కోర్సుపై వారంరోజల పాటు శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ ముగింపు కార్యక్రమంలో ట్రెయినర్, టాస్క్ ప్రతినిధి భవేశ్‌కుమార్‌జ్యా పాల్గొన్నారు. కార్యక్రమంలో కళాశాల సంయుక్త కార్యదర్శి టీవీఆర్ఎన్ రెడ్డి, డైరెక్టర్ రంగయ్య, ప్రిన్సిపాల్ లోక్‌నాథ్‌రావు, టీపీవో శ్రావణ్‌కుమార్ పాల్గొన్నారు.

హెడ్‌కానిస్టేబుల్ సాంబయ్యకు ఏఎస్సైగా పదోన్నతి

ఖానాపురం: ఖానాపురం పోలీస్‌స్టేషన్‌లో హెడ్‌కానిస్టేబుల్‌గా విధులు నిర్వర్తిస్తున్న చింతల సాంబయ్యకు ఏఎస్సైగా పదోన్నతి లభించింది.1987లో కానిస్టేబుల్‌గా విధుల్లో చేరిన ఆయన పరకాల, వరంగల్ ఇంతేజార్‌గంజ్, డీసీఆర్‌బీ (డిస్ట్రిక్ క్రైమ్ రికార్డ్ బ్యూరో), జనగామ, దుగ్గొండి పోలీస్‌స్టేషన్లలో పనిచేశారు. 2012లో హెడ్ కానిస్టేబుల్‌గా పదోన్నతి పొందారు. దేవరుప్పలలో కొంత కాలం పనిచేసి 2013లో ఖానాపురానికి బదిలీపై వచ్చారు. శనివారం ఏఎస్సైగా పదోన్నతి పొందారు. ఈ సందర్భంగా సాంబయ్యను ఎస్సై అభినవ్, పోలీసు సిబ్బంది అభినందించారు.

మూఢ నమ్మకాలు అభివృద్ధికి అవరోధాలు

చెన్నారావుపేట, జనవరి06: మూఢనమ్మకాలు అభివృద్ధికి అవరోధాలు అని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయ మ్యాజిక్ అధ్యాపకుడు ఇట్టిమల్ల చంద్రయ్య అన్నారు. మగ్ధుంపురంలో సిద్ధార్థ డిగ్రీ, పీజీ కళాశాల ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ శిబిరం జరుగుతుంది. ఇందులోభాగంగా మూఢ నమ్మకాలపై శుక్రవారం రాత్రి గ్రామస్తులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సామాజిక బహుజన గేయ రచయిత మచ్చ దేవేందర్, కళాశాల డైరెక్టర్, ప్రిన్సిపాల్ గోగుల ప్రభాకర్‌రెడ్డి, మెజీషియన్ రాజు, సర్పంచ్ కోన్‌రెడ్డి అరుణ, ఎంపీటీసీ అంగోతు కాంతమ్మ, పంచాయతీ కార్యదర్శి నర్సయ్య, ఉపసర్పంచ్ ఇస్లావతు రజిత, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ అశోక్, రవికుమార్, ఎన్ఎస్ఎస్ వలంటీర్లు పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీకళాశాలల లెక్చరర్ల కార్యవర్గం ఎన్నిక

నర్సంపేట, నమస్తేతెలంగాణ: నర్సంపేటలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల లెక్చరర్ల సంఘం జిల్లా కార్యవర్గాన్ని శనివారం ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారులుగా కనకయ్య, విజయపాల్‌రెడ్డి వ్యవహరించారు. జిల్లా అధ్యక్షుడిగా డాక్టర్ కే శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా టీ భీంరావు, మహిళా కార్యదర్శిగా డాక్టర్ వీ శ్రీదేవి, కోశాధికారిగా కొమురయ్యను ఎన్నుకున్నారు. కొత్తగా ఎన్నికైన కార్యవర్గానికి ప్రిన్సిపల్ డాక్టర్ చంద్రమౌళి శుభాకాంక్షలు తెలిపారు.

ఆరుగురి పై కేసు నమోదు

చెన్నారావుపేట: భూమి విషయంలో గొడవపడి తిట్టినందుకు ఆరుగురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై జగదీశ్ తెలిపారు. లింగగిరి గ్రామానికి చెందిన కడగండ్ల యాకయ్యకు మూడు గుంటల భూమి ఉంది. దాని పక్కనే గౌడ కులస్తుల కంఠమహేశ్వరస్వామి ఆలయం ఉంది. ఎవరు లోనికి ప్రవేశించకుండా యాకయ్య భూమి చుట్టూ కంపను నాటుకున్నాడు. ఇటీవల గౌడ కులస్తులు వనభోజనాలకు వెళ్లి కంపను తొలగించారు. నాభూమిలోకి ఎందుకొచ్చారని యాకయ్య గౌడకులస్తులను అడుగగా దుర్భాషలాడారు. యాకయ్య ఫిర్యాదు మేరకు చిన్నసోమయ్య, పెద్దవెంకన్న, బుచ్చయ్య, సారయ్య, సారంగం, బాలరాజు, ఎల్లగౌడ్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై జగదీశ్ తెలిపారు.

రైతులకు వరం 'మిషన్ కాకతీయ'

- నాణ్యతా ప్రమాణాలు పాటించాలి
- సకాలంలో పూర్తి చేయాలి
- ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

ఆత్మకూరు, జనవరి 06 : ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న మిషన్ కాకతీయ పథకం రైతులకు వరమని దీంతో పల్లెల్లో పాడి పంటలు అభివృద్ధి చెందుతాయని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. మూడో విడుత మిషన్ కాకతీయ కింద మండలంలోని ఆత్మకూరు పెద్ద చెరువుకు రూ.2 కోట్ల 46 లక్షలు, పెద్దాపురం ఊర చెరువుకు రూ. కోటీ17లక్షల వ్యయం తో చెరువుల పునరుద్ధరణ, మరమ్మతుల పనులకు నిధులు మంజూరయ్యాయి. శనివారం ఎమ్మెల్యే ఈ చెరువుల పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పాలకుల పాలనలో చె రువులు అభివృద్ధికి నోచుకోకపోవడంతోపంట పొలా లు బీడులుగా మారాయన్నారు. తెలంగాణ సాధించుకున్న తర్వాత తాగు, సాగునీటి ప్రాజెక్టులపై ప్రభుత్వం దృష్టి సారించిందన్నారు. గ్రామాల్లో మిషన్ కాకతీ య పనులు ఒక యజ్ఞంలా కొనసాగుతోందని, చెరువు కట్టలు, కాలువలు, తూములు, మరమ్మతులతో పాటు పూడిక మట్టిని పొల్లాలోకి తరిలిస్తే, భూసారం పెరుగుతోందన్నారు. చెరువులు అభివృద్ధితోనే బంగారు తెలంగాణ సాధ్యమవుతుందన్నారు. అంతేగాకుండా రైతుల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారన్నారు. ప్రాజెక్టులు, చెరువుల ద్వారానే రాష్ట్రం సుభిక్షం గా ఉంటుందన్నారు. దీంతో ప్రతి ఒక్కరికీ ఉపాధి కలుగుతోందన్నారు. మిషన్ కాకతీయ పనుల్లో నాణ్యత పాటించకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు.

కార్యక్రమంలో గ్రెయిన్ మార్కెట్ చైర్మన్ కొంపెల్లి ధర్మరాజు, ఎంపీపీ మల్లికార్జున్, గూడెప్పాడ్ మార్కెట్ చైర్మన్ బండి రజనీ కుమార్, మండల రైతు సమన్వయ కోఆర్డినేటర్ రవీందర్, టీఆర్ఎస్ మండల అధ్యక్షు డు సంపత్‌కుమార్, మండల ప్రధాన కార్యదర్శి కేశవరెడ్డి, సాంబయ్య, రాజు, రవియాదవ్, కుమారస్వా మి, టీఆర్ఎస్ మండల బీసీసెల్ అధ్యక్షుడు రవీందర్, సర్పంచులు సామెల్, కుమారస్వామి, సంపత్, మండల అధికార ప్రతినిధి సతీశ్, ఎంపీటీసీ తేజాకుమారి, సాగర్, రఘుపతి, రాజు, అంకూస్, గోవర్ధన్, వేణు తదితరులు పాల్గొన్నారు.



చెరువు పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

త్రీఆర్స్ అమలును పరిశీలించిన రాష్ట్ర అధికారుల బృందం



చెన్నారావుపేట: రికార్డులను పరిశీలిస్తున్న రాష్ట్ర అధికారులు

నర్సంపేట రూరల్/చెన్నారావుపేట/దుగ్గొండి/దామెర : నర్సంపేట, దుగ్గొండి, చెన్నారావుపేట, దామెర మండలాల్లో పలు ప్రభుత్వ పాఠశాలల్లో త్రీఆర్స్ అమలు తీరును శనివారం రాష్ట్ర పరిశీలకులు పరిశీలించారు. నర్సంపేట మండలంలోని కమ్మపల్లి ప్రాథమిక, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఎంపీపీఎస్ సర్వాపురం పాఠశాలలను స్టేట్ మానిటరింగ్ బృందం సభ్యులు రవీందర్, సోమయ్య పరిశీలించారు. దామెర మండలంలోని ఊరుగొండ ప్రభుత్వ హైస్కూల్‌ను మానిటరింగ్ కమిటీ స భ్యులు సందర్శించి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా తెలుగు, ఆంగ్లం, గణితానికి సంబంధించిన విషయాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో హెచ్ ఎం పరమేశ్వర్, ఆర్‌పీలు పాల్గొన్నారు. చెన్నారావుపేట మండలంలో పాఠశాలలను త్రీఆర్స్ రాష్ట్ర పరిశీలకులు వివేకానంద, సభ్యులు ఐలయ్య, కుమారస్వామి అమీనాబాద్ పరిశీలించారు. మోడల్ స్కూల్, జల్లి గ్రామంలోని జిల్లాపరిషత్, ప్రాథమిక పాఠశాలలు, కస్తూర్బా గాంధీ పాఠశాలల్లో రికార్డులను తనిఖీ చేశారు. నివేదికలను స్కూల్ ఎడ్యూకేషన్ ఆఫ్ డైరెక్టర్‌కు అందజేయనున్నట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో హెచ్ ఎం సరళ, నర్సింహారెడ్డి, మోడల్‌స్కూల్ ప్రిన్సిపాల్ ప్రసన్నలక్ష్మి, కస్తూర్బా ఎస్వో రజనీ, బాపూనగర్ ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అంగోత్ భద్రయ్య, సీఆర్‌పీలు పాల్గొన్నారు. దుగ్గొండి మండలంలోని తొగర్రాయి ప్రాథమిక పాఠశాల, జిల్లా పరిషత్ పాఠశాలను రాష్ట్ర పరిశీలకులు శ్రీనివాస్, నాగార్జున పరిశీలించారు. ఈ సందర్భంగా వా రు పాఠశాల రికార్డులను తనిఖీ చేశా రు. కార్యక్రమంలో వివిధ పాఠశాలల హెచ్‌ఎంలు పాల్గొన్నారు.

వ్యవసాయ మార్కెట్ కమిటీ ఎన్నిక

బాధ్యతలు స్వీకరించిన చైర్మన్, డైరెక్టర్లు



సమావేశంలో మాట్లాడుతున్న చైర్మన్ రవీందర్‌రెడ్డి, డైరెక్టర్లు

పరకాల, నమస్తే తెలంగాణ: పరకాల వ్యవసాయ మార్కెట్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. రాజకీయ సమీకరణల నేపథ్యంలో పాత పాలక వర్గాన్ని రద్దు చేసి నూతన పాలకవర్గాన్ని 1353 జీవోనెంబర్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. చైర్మన్‌గా చిట్యాల మండలానికి చెం దిన కుంభం రవీందర్‌రెడ్డి, వైస్ చైర్మన్‌గా పావుశెట్టి వెంకటేశ్వర్లు, డైరెక్టర్లుగా మడికొండ ప్రేమలత, వాలునాయక్, పసులు అన్నస్వామి, నిమ్మల మహేందర్, గౌరు రమణారెడ్డి, ఎండీ బియాబాని, ప్రతాప్‌రెడ్డితో పాటుగా పెరుమాం డ్ల చక్రపాణిని డైరెక్టర్లుగా ప్రకటించారు. దీంతో వీరు శనివారం స్థానిక మార్కెట్ కార్యాలయంలో మార్కెట్ కమిటీ కార్యదర్శి రెడ్డి ఆధ్వర్యంలో బాధ్యతలు స్వీకరించారు.



జాతీయస్థాయి వాలీబాల్ పోటీలకు ఉప్పరపల్లి విద్యార్థిని



అనుకావ్యాంజలిని అభినందిస్తున్న ఉపాధ్యాయులు

వర్ధన్నపేట, నమస్తే తెలంగాణ : కర్ణాటకట రాష్ట్రంలోని విజయపూర్ పట్టణంలో ఈ నెల 9 నుంచి 13 వరకు జరగనున్న జాతీయ స్థాయి వాలీబాల్ పోటీలకు మండలంలోని ఉప్పరపల్లి ప్రభుత్వ పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతు న్న విద్యార్థిని అనుకావ్యాంజలి ఎంపికైంది. ఈ సందర్భంగా హెచ్‌ఎం రమా కుమారి, పీఈటీ జలగం రఘువీర్ విలేకరులతో మాట్లాడుతూ నవంబర్ 18 నుంచి 20 వరకు భ ద్రాచలంలో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో అనుకావ్యాంజలి ఉత్తమ ప్రతిభ చూపడంతో జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. జాతీయ పోటీల్లో భాగంగా రాష్ట్ర వాలీబాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న శిక్ష ణా శిబిరంలో అనుకావ్యాంజలి పాల్గొంటున్నదని వివరించారు. కాగా ఇటీవల జరిగిన టెన్నీస్-వాలీబాల్ పోటీల్లో అనుకావ్యాంజలి రాష్ట్ర జట్టుకు నాయకత్వం వహించి బంగారు పథకాన్ని సాధించినట్లు తెలిపారు.

‘సంస్కృతీ, సంప్రదాయాలను కాపాడుకోవాలి’



ట్రెడిషనల్ ఫెస్ట్‌ను ప్రారంభిస్తున్న ప్రిన్సిపాల్ సాగర్

నర్సంపేట,నమస్తేతెలంగాణ : యువత ప్రాశ్చాత్య పోకడలకు పోకుండా మన సంస్కృతీ సంప్రదాయాలను కాపాడుకోవాలని ఆచార్య డిగ్రీ, పీజీ కళాశాల ప్రిన్సిపల్ జీజుల సాగర్ అన్నారు. శనివారం నర్సంపేటలోని కళాశాలలోట్రెడిషనల్ ఫెస్ట్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సంప్రదాయ దుస్తుల్లో పాల్గొని ఆకట్టుకున్నారు. అనంత రం జరిగిన సమావేశంలో సాగర్ మాట్లాడుతూ విద్యార్థులు సేవా గుణాన్ని పొంపెందించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా సంప్రదాయ దుస్తులు కట్టుకున్న ఉత్తమ విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కాగా, కళాశాలకు చెందిన విద్యార్థులు రాకేశ్, అనిల్, రంజిత్, శివ,అరుణ్, అజయ్, అఖిల్, శ్రీకాంత్ కలిసి ‘మిత్రమా జాగ్రత్త’ షార్ట్ ఫిలీంను రూపొందించగా వారిని కళాశాల యాజమాన్యం అభినందించి, నగదు బహుమతి కూడా అందజేసింది. కార్యక్రమంలో కళాశాల చైర్మన్ నంద్యాల కృష్ణారెడ్డి, సలహాదారు శ్రీరాం ఈశ్వరయ్య, డైరెక్టర్లు రాచకట్ల రవి, పిట్టల సురేందర్, ఠాకూర్ రవీందర్‌సింగ్, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



స్టడీ ప్రాజెక్టులను ఆవిష్కరిస్తున్న ప్రిన్సిపాల్,అధ్యాపకులు

‘విద్యార్థుల్లోని సృజనాత్మకత వెలికితీయాలి’

నర్సంపేట, నమస్తేతెలంగాణ : విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీయాలని నర్సంపేట ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బీ చంద్రమౌళి అన్నారు. శనివారం కళాశాలలో జిజ్ఞాస కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొని మాట్లాడారు. విద్యార్థులతో పరిశోధనలు చేయిస్తూ ఆలోచన శక్తిని పెంపొందిస్తున్నట్లు చెప్పారు. ఈ మేరకు 16 అంశాలపై ప్రాజెక్టులను రూపొందించామని తెలిపారు. వాటిని విద్యార్థులు ప్రదర్శించారు. ఈ ప్రాజెక్టులకు రాష్ట్ర స్థాయిలో ప్రథమ బహుమతి, రూ.25 వేలు, ద్వితీయ బహుమతి రూ.18 వేలు అందిస్తారని తెలిపారు. కార్యక్రమంలో జిజ్ఞాస కోఆర్డినేటర్ డాక్టర్ సత్యనారాయణ, వైఎస్ ప్రిన్సిపాల్ జీ వెంకటేశ్వర్లు, అధ్యాపకులు నవీన్, గజానన్, కే సత్యనారాయణ, పార్వతి, ఉమారాణి, సుజాత, డాక్టర్ అరుణకుమారి, నరేందర్, శ్రీనివాస్, సూర్యారావు, రమేశ్, భీంరావు, కొమురయ్య పాల్గొన్నారు.

‘ఇటుకాలపల్లి గ్రామాభివృద్ధికి నిధుల కేటాయింపుపై హర్షం

నర్సంపేట రూరల్, జనవరి06: మండలంలోని ఇటుకాలపల్లి గ్రామాభివృద్ధికి డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి, సివిల్ సప్లయ్ కార్పొరేషన్ చైర్మన్ పెద్ది సుదర్శన్‌రెడ్డి ప్రత్యేక నిధులు కేటాయించడంపై సర్పంచ్ సున్నం కొమ్మాలు, ఎంపీటీసీ కట్ల సుధాకర్‌గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. శనివారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో వారు విలేకరులతో మాట్లాడారు. మండలంలోని ఇప్పల్‌తండాలో ఫ్లోరైడ్ సమస్య నిర్మూలన కోసం డిప్యూటీ సీఎం రూ.8లక్షలు కేటాయించారని చెప్పారు. అలాగే, ఇటుకాలపల్లిలో మహిళా కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రూ.20లక్షలు, స్థానిక ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లో అదనపు గదులు, ప్రహరీ నిర్మాణానికి కూడా నిధులు అందించారని చెప్పారు. అలాగే, గ్రామాభివృద్ధికి పెద్ది సుదర్శన్‌రెడ్డి రూ.40లక్షలు కేటాయించారని పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు జమాండ్ల చంద్రమౌళి, కన్నెబోయిన రాజయ్యయాదవ్, దొంగల కుమారస్వామి, రాజమౌళి, పిట్టల శ్రీను, స్వామి, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

‘తడి, పొడి చెత్తను వేర్వేరుగా అందజేయాలి’

నగర పంచాయతీ చైర్మన్ నాగెల్లి వెంకటనారాయణ



చెత్త బుట్టలను పంపిణీ చేస్తున్న చైర్మన్ వెంకటనారాయణ

నర్సంపేట,నమస్తేతెలంగాణ : పట్టణ ప్రజలు తడి, పొడి చెత్తను వేర్వేరుగా అందజేయాలని నర్సంపేట నగర పంచాయతీ చైర్మన్ నాగెల్లి వెంకటనారాయణగౌడ్ కోరారు. శనివారం నర్సంపేటలోని పలువార్డులు, ప్రాంతాలను చైర్మన్, వార్డు సభ్యులు సందర్శించారు. ఈ సందర్భంగా తడి, పొడి చెత్తడబ్బాలను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్వచ్ఛ సర్వేక్షన్‌కు అందరూ సహకరించాలని కోరారు. పట్టణంలోని మొత్తం గృహాలకు రెండు చెత్తబుట్టలను పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. రోజూ నగర పంచాయతీకి చెందిన చెత్త ట్రాక్టర్లు, సిబ్బంది ఇంటి దగ్గరకు వచ్చిన సమయంలో ఆ డబ్బాల్లో చెత్తను అందించాలని తెలిపారు. తడి,పొడి చెత్తను ఇంటిదగ్గరనే వేరు చేసి ఇవ్వాలని సూచించారు. ప్రతీ ఒక్కరూ ఇంటింటికి మరుగుదొడ్డిని నిర్మించుకోవాలన్నారు. చెత్త సేకరణకు అవసరమైన సిబ్బందిని నియమించామని చెప్పారు. నర్సంపేటను క్లీన్‌సిటీగా మార్చడానికి ప్రజలందరూ సహకరించాలని పిలుపునిచ్చారు. అలాగే, పాకాల వాగులో నీటి లభ్యతను పరిశీలించారు. ఫిల్టర్ బెడ్ పరిస్థితిపై ఆరా తీశారు. వేసవిలో నీటి సమస్యను అధిగమించేందుకు కృషి చేస్తానని చెప్పారు. కార్యక్రమంలో కమిషన్ మల్లికార్జున స్వామి, కౌన్సిలర్లు నాయిని నర్సయ్య, మండల శ్రీనివాస్, బండి ప్రవీణ్, నాయకులు కొంకీస కుమార్, పుల్లూరి స్వామిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.



మందులను పంపిణీ చేస్తున్న ప్రభాకర్‌రెడ్డి, గాదె స్వామి

లింగగిరిలో ఉచిత మెగా వైద్య శిబిరం

చెన్నారావుపేట, జనవరి06 : సిద్ధార్థ డిగ్రీ, పీజీ కళాశాల ఎన్ఎస్ఎస్ క్యాంపులో భాగంగా నర్సంపేటలోని కల్యాణి మల్టిస్పెషాలిటీ వైద్యశాల వారి సౌజన్యంతో మండలంలోని లింగగిరి గ్రామంలో శనివారం మెగా వైద్య శిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో వైద్యులు హరీశ్ కుమార్ పాల్గొని గ్రామస్తులకు వైద్య పరీక్షలు చేసి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ బొమ్మనపెల్లి గణేశ్, ఉపసర్పంచ్ మల్లం సాగర్, కళాశాల డైరెక్టర్, ప్రిన్సిపాల్ గోగుల ప్రభాకర్‌రెడ్డి, కల్యాణి దవాఖాన చైర్మన్ గాదె స్వామి, ఏటీవీ చైర్మన్ కామిశెట్టి రాజు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ పెండెం రాజేశ్, అధ్యాపకులు మహ్మద్ నిజామొద్దీన్, కాసుల రామ్మోహన్‌చారి, కొంకాల గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

కురుమ సంఘం మండల కమిటీ ఎన్నిక



మీసం రవీందర్
అధ్యక్షుడు

ఖానాపురం, జనవరి 06 : కురుమ సంఘం మండల కమిటీని శనివారం మండల కేంద్రంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సంఘం రాష్ట్ర బాధ్యులు గుండా రవి, జిల్లా బాధ్యులు కోరె సుధాకర్ తెలిపారు. ఈ సందర్భంగా అధ్యక్షుడిగా మీసం రవీందర్, ఉపాధ్యక్షుడిగా పోతరాజు కట్టయ్య, కార్యదర్శిగా పోతరాజు చిన లింగయ్య, కోశాధికారిగా కడారి కట్టయ్య, సభ్యులుగా రవి, బీరయ్య, కోరె రాములు, రాంబాబు, దేవేందర్, మండల కోటి, కడారి నర్సయ్య, పోతరాజు అశోక్ ఎన్నికైనట్లు వివరించారు.

10 నుంచి క్రీడోత్సవాలు

నర్సంపేట,నమస్తేతెలంగాణ: నర్సంపేటలోని మినీ స్టేడియంలో ఈ నెల 10, 11,12 తేదీల్లో క్రీడలు, సంక్రాంతి ముగ్గుల పోటీలను నిర్వహించనున్నట్లు ఐద్వా జిల్లా కార్యదర్శి వంగాల రాగసుధ, డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఆకుల రుద్రప్రసాద్ తెలిపారు. క్రికెట్, వాలీబాల్, చెస్, షటిల్, వాకింగ్, ముగ్గుల పోటీలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. విజేతలకు నగదు బహుమతి అందజేయనున్నట్లు వివరించారు. సమావేశంలో రాజేశ్, తాజోద్దీన్, రతన్, పవన్, జమున, భవాని పాల్గొన్నారు.

విద్యార్థులు పట్టుదలతో ముందుకు సాగాలి



ప్రతాప్‌ను అభినందిస్తున్న బిట్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ హరిహరన్

నర్సంపేట రూరల్, జనవరి06: విద్యార్థులు కృషి, పట్టుదలతో ముందుకు సాగాలని బాలాజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ అండృ రాజేంద్రప్రసాద్‌రెడ్డి, బిట్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ వీఎస్ హరిహరన్ సూచించారు. శనివారం మండలంలోని లక్నెపల్లి శివారు బాలాజీ ఇంజినీరింగ్ కళాశాలలో సమాజం, టెక్నాలజీ, మార్పులు, ఉన్నత విద్య, ఉద్యోగ వివరాలు అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు ప్రణాళిక ప్రకారం చదవాలని, క్రమ శిక్షణతో కూడిన విద్యనభ్యసించాలన్నారు. పూర్వ విద్యార్థుల సలహాలు, సూచనలు తీసుకొని ముందుకు సాగాలని సూచించారు. అనంతరం నిట్‌లో పీహెచ్‌డీ చేస్తున్న పూర్వ విద్యార్థి సోమ ప్రతాప్‌ను కళాశాల యాజమాన్యం, అధ్యాపక బృందం ఘనంగా సన్మానించింది. కార్యక్రమంలో అల్యూమిని ఇన్‌చార్జ్ ఫణీంద్ర, ఆసియాసుల్తానా, రాధాకృష్ణ, మానస, ఏవో సలేంద్ర సురేశ్, మేనేజర్ పెండ్యాల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



వాటర్ ట్యాంకును పరిశీలిస్తున్న విద్యార్థులు

క్షేత్ర పర్యటనలో లక్నెపల్లి స్కూల్ విద్యార్థులు

నర్సంపేట రూరల్, జనవరి06: మండలంలోని లక్నెపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు శనివారం క్షేత్ర పర్యటన చేపట్టారు. 7వ తరగతి విద్యార్థులు పాఠ్యాంశ బోధనలో భాగంగా మిషన్ భగీరథ వాటర్‌ప్లాంట్లను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా వాటర్‌ప్లాంట్ కెపాసిటీ, వాటర్ పంపింగ్ ప్లానింగ్ తదితర విషయాలను విద్యార్థులకు గైడ్ టీచర్లు వివరించారు. కార్యక్రమంలో పీజీ హెచ్‌ఎం వెంగళ మురళి, ఉపాధ్యాయులు కిరణ్, ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

లబ్ధిదారులకు పింఛన్ల పంపిణీ

‘నమస్తే తెలంగాణ’ కథనానికి స్పందన

నర్సంపేట రూరల్, జనవరి06: మండలంలోని ముత్తోజిపేట సబ్‌పోస్టాఫీస్‌లో శనివారం లబ్ధిదారులకు పింఛన్లు అందించారు. ఈ నెల 4న ‘నమస్తేతెలంగాణ’ దినపత్రికలో ముత్తోజిపేట సబ్‌పోస్టాఫీస్ ఎదుట పింఛన్‌దారుల ఆందోళన శీర్షికతో వార్తా కథనం ప్రచురితమైన విషయం తెలిసిందే. దీనికి అధికారులు స్పందించారు. పంచాయతీ పాలకులు, అధికారులు పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని తీసుకున్నారు. శనివారం మండలంలోని ముత్తోజిపేట, కమలాపురం, రాజుపేట గ్రామాలతో పాటు చుట్టు పక్కల తండాలకు చెందిన పింఛన్‌దారులు, ఉపాధి హామీ కూలీల డబ్బులను అందజేశారు. లబ్ధిదారులకు పంచాయతీ కార్యదర్శి అనిత ఆధ్వర్యంలో పోస్ట్‌మెన్ ఫింఛన్లు అందజేశారు.

గుండెపోటుతో టీఆర్ఎస్ నాయకుడి మృతి

చెన్నారావుపేట, జనవరి06 : బోజేర్వు టీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు పిండి భిక్షపతి తండ్రి, టీఆర్ఎస్ సీనియర్ నాయకుడు పిండి యాదయ్య(72) శనివారం ఉదయం గుండెపోటుతో మృతిచెందారు. మృతుడికి భార్య నాగమ్మ, కుమారుడు భిక్షపతి, కూతురు రాజమ్మ ఉన్నారు. బాధిత కుటుంబాన్ని చెన్నారావుపేట సొసైటీ వైస్‌చైర్మన్ తొగరు చెన్నారెడ్డి, టీఆర్ఎస్ మండల నాయకులు బాల్నె వెంకన్న, మాజీ జెడ్పీటీసీ బుర్రి తిరుపతి, టీఆర్ఎస్వీ జిల్లా కోఆర్డినేటర్ పిల్లల నాగరాజు, సర్పంచ్ బండి కొంరయ్య, ఎంపీటీసీ పెద్దబోయిన నాగలక్ష్మి, చేరాలు, ధరంసోతు ధస్రూ నాయక్ పరామర్శించారు. యాదయ్య మృతదేహంపై పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.



వివేకానంద చిత్రపటానికి పూలమాల వేస్తున్న ప్రజాప్రతినిధులు

విద్యార్థులు సేవా భావాన్ని పెంపొందించుకోవాలి

నర్సంపేట రూరల్, జనవరి06 : విద్యార్థులు సామాజిక సేవా భావాన్ని పెంపొందించుకోవాలని నర్సంపేట కాకతీయ గ్రాడ్యుయేట్స్ జూనియర్ కళాశాల డైరెక్టర్ గోగుల ప్రభాకర్‌రెడ్డి, సర్పంచ్ మండ మహేందర్ సూచించారు. మండలంలోని ముత్తోజిపేటలో కళాశాల విద్యార్థులు ఏర్పాటు చేసిన ఎన్ఎస్ఎస్ క్యాంప్‌ను వారు శనివారం ప్రారంభించారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ వీరమల్ల మాధవరెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ విద్యార్థులు సమాజంలోని మూఢ నమ్మకాలు, బాల్యవివాహాల్ని రూపుమాపాలన్నారు. ప్రజల్లో అవగాహన పెంచి సమాజాభివృద్ధిలో భాగస్వాములను చేయాలన్నారు. అనంతరం స్వామీ వివేకానంద చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ తాళ్లపెల్లి లావణ్య, కళాశాల ఏవో వీరమల్ల మాధవరెడ్డి, తాళ్లపెల్లి రాంప్రసాద్, ప్రోగ్రాం ఆఫీసర్ ధారావత్ మోహన్‌నాయక్, అధ్యాపకులు కుమారస్వామి, కిషన్, వలంటీర్లు తదితరులున్నారు.

పరకాల

ntnews.com ntwglrl.com



మార్కెట్‌లో పత్తి కొనుగోళ్లను ప్రారంభిస్తున్న రజనీకుమార్

రైతు సంక్షేమానికి ప్రభుత్వం కృషి

గూడెప్పాడ్ మార్కెట్ కమిటీ చైర్మన్ రజనీకుమార్

ఆత్మకూరు : రైతు సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తోందని గూడెప్పాడ్ మార్కెట్ కమిటీ చైర్మన్ బండి రజనీకుమార్ అన్నారు. శనివారం మండలంలోని గూడెప్పాడ్ మార్కెట్ ఆవరణలో సీసీఐ కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా రజనీకుమార్ మాట్లాడుతూ రైతులు వ్యవసాయ రంగాన్ని పండుగ చేసుకోనే విధంగా సీఎం కేసీఆర్ ముందుకుపోతున్నారన్నారు. మార్కెట్‌లో అన్ని సౌకర్యాలు కల్పించేందుకు నిధులు మంజూరు విడుదల చేస్తున్నారన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన సీసీఐ కేంద్రాల్లో పంటలను అమ్మాలన్నారు. ఈకార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ గండు రామకృష్ణ, పాలక వర్గ సభ్యులు దామెరుప్పుల శంకర్, అంకూస్, గోవర్ధన్, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు జాకీర్ అలీ, మాజీ ఎంపీపీ మల్లయ్య, సీసీఐ కేంద్రం ఇన్‌చార్జి శర్మ, టీఆర్ఎస్ నాయకులు కౌటం మోహన్ పాల్గొన్నారు.

'భూసార పరీక్షలు చేయించుకోవాలి'

రాయపర్తి : మండలంలోని రైతులు యాసంగి సీజన్‌లో పంటలు సాగు చేసే ముందు భూసార పరీక్షలు చేయించుకోవాలని ఏవో అడప కవిత కోరారు. శనివారం మండల కేంద్రంలోని శాఖ కార్యాలయంలో ఆమె విలేకరులతో మాట్లాడారు. పరీక్షలకు అనుగుణంగా విత్తనాలు, పురుగు మందులు, ఎరువులు వాడాలని ఆమె సూచించారు. రైతుల సౌకర్యార్థం మండల కేంద్రంలోని ఏవో కార్యాలయంలో భూ సార పరీక్షా కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ విస్తరణాధికారులు మాలోతు హన్మంత్‌నాయక్, ఉడుత సాయి, శిరీష, హిమబిందు తదితరులు పాల్గొన్నారు.

'ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి'

రాయపర్తి : రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత పార్టీ కార్యకర్తలపైనే ఉంటుందని టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అనిమిరెడ్డి అన్నారు. శనివారం మండలంలోని కాట్రపల్లి, పోతిరెడ్డిపల్లి, మొరిపిరాల తదితర గ్రామాల్లో పార్టీ కార్యకర్తలతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాలలో పార్టీ బలోపేతం కోసం కార్యకర్తలు కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో మండల నాయకులు నర్సింహ్మానాయక్, కుమార్, సుదర్శన్, నర్సింహ్మాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు చేపట్టాలి

పరకాల, నమస్తే తెలంగాణ : పట్టణంలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా నగర పంచాయతీ ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని పలువురు కౌన్సిలర్లు కోరారు. శనివారం పట్టణానికి నీరందించే చలివాగు ప్రాంతంలోని పంపుహౌస్ చెక్‌డ్యాంను వారు సందర్శించారు. అనంతరం మాట్లాడుతూ పట్టణ ప్రజలకు దాహార్తిని తీర్చే ఏకైక ఆధారం చెక్‌డ్యామేనని, ఈ డ్యాంలో నీటి నిలువ అడుగంటిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో వేసవికి ముందే పట్టణంలో నీటి ఎద్దడి తలెత్తే ప్రమాదం ఉందన్నారు. కావున చలివాగు పరివాహక ప్రాంతానికి ఇరు పక్కల మోటార్లు లేకుండా తొలగించి యాసంగిలో అక్రమసాగును కట్టడి చేయాలన్నారు. ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డితో మాట్లాడి నీటిని పరకాల పెద్ద చెరువు నుంచి ఎస్సారెస్పీ కాలువల ద్వారా చెక్‌డ్యాంకు మళ్లించాలన్నారు.. చెక్‌డ్యాంను సందర్శించిన వారిలో టీఆర్ఎస్ కౌన్సిలర్లు మడికొండ సంపత్‌కుమార్, దశరథం, సమ్మారావు, బీజేపీ ఫ్లోర్‌లీడర్ జయంతిలాల్, కాంగ్రెస్ కౌన్సిలర్ సంతోశ్ ఉన్నారు.

'కాంట్రాక్ట్ ఉద్యోగులను ఆదుకోవాలి'

దామెర : జే చొక్కారావు దేవాదుల ఎత్తిపోతల పథకంలో పని చేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగులను క్రమబద్ధీకరించి ఆదుకోవాలని జేసీఆర్ అసోసియేషన్ పులుకుర్తి అధ్యక్షుడు గన్ను సతీశ్ అన్నారు. శనివారం రెడ్‌క్రాస్ చైర్మన్ డాక్టర్ పెసరు విజయచందర్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదేళ్లుగా చాలీచాలని జీతంతో పని చేస్తున్న ఉద్యోగులను కాంట్రాక్టర్ తొలగిస్తున్నారన్నారు. ప్రభుత్వం తమను ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో కార్మిక నాయకులు పెంచాల రాజు, జగన్, భాస్కర్ పాల్గొన్నారు

భూ రికార్డుల ప్రక్షాళనను వినియోగించుకోవాలి

భూ రికార్డుల ప్రక్షాళన
జిల్లా కోఆర్డినేటర్ నళిని

వర్ధన్నపేట, నమస్తే తెలంగాణ, జనవరి 6 : రైతుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న రెవెన్యూ రికార్డుల ప్రక్షాళన సర్వేను రైతులు సద్వినియోగం చేసుకోవాలని భూ రికార్డుల ప్రక్షాలన జిల్లా కో-ఆర్డినేటర్ నళిని సూచించారు. మండలంలోని ఇల్లంద, కొత్తపల్లి గ్రామాల్లో జరుగుతున్న భూరికార్డుల ప్రక్షాళన కార్యక్రమాన్ని ఆమె శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఇల్లంద గ్రామ శివారులోని వ్యవసాయ బావుల వద్దకు వెళ్లి రికార్డుల ప్రక్షాళనలో చేపడుతున్న విషయాలపై చర్చించారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ రికార్డుల ప్రక్షాళనతో ఏళ్ల తరబడి ఉన్న భూ సమస్య పరిష్కారమైందని ఆనందం వ్యక్తం చేశారు. ప్రధానంగా పూర్వీకులు భూములు కొనుగోలు చేయడంతో తాము సుమారు 40 ఏళ్లుగా భూములను సాగు చేసుకుంటున్నామన్నారు. కానీ ఆ భూములపై ఎలాంటి హక్కులు లేకపోవడంతో పంట రుణాలు కూడా తీసుకోలేకపోయామని వాపోయారు. కానీ ప్రస్తుత టీఆర్ఎస్ ప్రభుత్వం రికార్డులను సరిచేయడంతో పాటుగా సాదా బైనామాలతో పట్టా పాస్‌పుస్తకాలు ఇచ్చేందుకు ముందుకు రావడంతో సంతోషంగా ఉందన్నారు. అంతేకాక అధికారులు నిబద్ధతతో పనిచేసి భూములపై సంపూర్ణ హక్కులు కల్పించారని చెప్పారు. ఇందుకు ప్రభుత్వానికి, రెవెన్యూ అధికారులకు ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే పలువురు రైతులకు తహసీల్దార్ కనకయ్య వ్యవసాయ భూముల వద్దనే వారి భూములకు సంబంధించిన వన్-బీలను అందించడంతో రైతులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డీటీ రంజిత్‌కుమార్, ఆర్ఐ శ్రీనివాసరావు, వీఆర్వో ఇల్లంద, కొత్తపల్లి గ్రామాల రైతులు పాల్గొన్నారు.



ఇల్లంద శివారులో రైతులతో మాట్లాడుతున్న కో-ఆర్డినేటర్ నళిని

రైతులకు అందుబాటులో ఉండాలి

ఎంపీపీ మార్నేని రవీందర్‌రావు



ఎంపీపీకి పుష్పగుచ్ఛం ఇస్తున్న ఏడీ యాకూబ్‌రెడ్డి

వర్ధన్నపేట, నమస్తే తెలంగాణ, జనవరి 6 : పశుసంవర్ధక, వ్యవసాయశాఖ, రెవెన్యూ అధికారులు రైతులకు నిత్యం అందుబాటులో ఉండాలని వర్ధన్నపేట ఎంపీపీ, టీఆర్ఎస్ రైతు జిల్లా అధ్యక్షుడు మార్నేని రవీందర్‌రావు అన్నారు. వర్ధన్నపేట పశుసంవర్ధకశాఖ ఏడీగా బాధ్యతలు తీసుకున్న యాకూబ్‌రెడ్డితో పాటుగా పలువురు ఇతర విభాగాల అధికారులు శనివారం ఎంపీపీ మార్నేని రవీందర్‌రావును ఆయన స్వగృహంలో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన అధికారులతో మండల సమస్యలపై చర్చించారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని శాఖలలో ఉన్న లోటుపాట్లను పరిశీలించి గత రెండేళ్లుగా నిబద్ధతతో సరిచేస్తుందన్నారు. రైతులకు పశుసంవర్ధకశాఖను మరింత చేరువ చేసి రైతుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తోందన్నారు. ఎంపీని కలిసిన వారిలో తహసీల్దార్ కనకయ్య, డీటీ రంజిత్‌కుమార్, ఆర్ఐ శ్రీనివాసరావు, ఆత్మ జిల్లా సభ్యుడు మార్గం భిక్షపతి, మండల అధ్యక్షుడు యాకూబ్‌రెడ్డి, జనార్ధన్‌రావు, సోమేశ్వర్, నవీన్ పాల్గొన్నారు.



బాధిత కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న ఎమ్మెల్సీ కొండా

బాధిత కుటుంబానికి పరామర్శ

సంగెం : బాధిత కుటుంబ సభ్యులను ఎమ్మెల్సీ కొండా మురళీధర్‌రావు శనివారం పరామర్శించారు. మండలంలోని చింతలపల్లి గ్రామానికి చెందిన పోశాల వెంకటలక్ష్మి(80) శుక్రవారం అనారోగ్యంతో మృతిచెందింది. విషయం తెలుసకున్న ఆయన శనివారం గ్రామంలో తీగల రవీందర్‌గౌడ్‌ను వారి కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం వ్యక్తం చేశారు. ఆయన వెంట ఎల్గూర్‌రంగంపేట మాజీ సర్పంచ్ రమేశ్, జగన్నాథచారి, దేవేందర్, ఎలుగోయ లింగయ్య, వేల్పుల కుమారస్వామి, బయ్య బుచ్చిబాబు, నర్సింహనాయక్, ఇండ్ల రవి, సదానందం, రౌతు రమేశ్, పెరుగు రాజు, బానోతు వీరన్న, లక్కు నాయక్, కక్కెర్ల సంతోష్‌కుమార్ పాల్గొన్నారు.

ఓడీఎఫ్ మండలానికి సహకరించాలి

మండల సభలో ఎంపీడీవోశ్రీనివాసరావు
ఆసరా పింఛన్ల కోతపై గందరగోళం

పరకాల, నమస్తే తెలంగాణ : అధికారులు, ప్రజాప్రతినిధులు సహకరిస్తే ఈ నెల 25 తేదీలోపు మండలాన్ని ఓడీఎఫ్‌గా ప్రకటిస్తామని ఎంపీడీవో శ్రీనివాసరావు అన్నారు. శనివారం పరకాల మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపీపీ నేతాని సులోచన అధ్యతక్షన జరిగింది. తొలుత నాగారం, పైడిపల్లి గ్రామాల్లో ఆసరా పింఛన్లలో సిబ్బంది చేతివాటం పై సభలో గందరగోళం నెలకొంది. అధికారులు హామీ ఇచ్చాక ఆందోళన సద్దుమణిగింది. అనంతరం రాయపర్తి పీహెచ్‌సీ వైద్యాధికారి వెంకటరత్నం మాట్లాడుతూ..శాఖపరంగా పీహెచ్‌సీ పరిధిలో కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహిస్తున్నామన్నారు. ఎక్సైజ్ అధికారులు మాట్లాడుతూ ఇప్పటికే కేసుల్లో ఉన్న వారిని మళ్లీ గుడుంబా తయారీ, అమ్మకాల వైపు మళ్లకుండా ఉపాధిహామీ పథకాలను సమర్థవంతంగా అమలుచేస్తున్నట్లు వివరించారు. తహసీల్దార్ హరికృష్ణ మాట్లాడుతూ మండలంలో 80 శాతం భూరికార్డుల ప్రక్షాళన పూర్తయిందన్నారు. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను కూడా త్వరలో పరిష్కరిస్తామన్నారు. గ్రామాల్లో రేషన్‌బియ్యం సక్రమంగా అందడంలేదని, వృద్ధులకు వేలిముద్రల సందర్భంలో సమస్యలు తలెత్తుతున్నాయని సర్పంచ్‌లు, ఎంపీటీసీలు సభ దృష్టికి తెచ్చారు. దీనిపై స్పందించిన తహసీల్దార్ తక్షణమే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి పెద్దపీట ఎంఈవో సారయ్య చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లల్ని చేర్పించేలా ప్రజాప్రతినిధులు సహకరించాలన్నారు. అనంతరం ఎంపీపీ సులోచన మాట్లాడుతూ అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలన్నారు. ఈ సభలో సర్పంచులు, ఎంపీటీసీలు, పీఏసీఎస్ చైర్మన్లు 23 శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఘనంగా టీఆర్ఎస్వీ ఆత్మీయ సమ్మేళనం

టీఆర్ఎస్వీ,చల్లా , జాగృతి కమిటీల ఎన్నిక


పరకాల, నమస్తే తెలంగాణ : టీఆర్ఎస్వీ ఆత్మీయ సమ్మేళనం మండలంలోని చర్లపల్లి గ్రామంలో జిల్లా కో-ఆర్డినేటర్ పోచంపల్లి రఘు ఆధ్వర్యంలోశనివారం జరిగింది. మండల పార్టీ అధ్యక్షుడు భీముడి నాగిరెడ్డి ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలుచేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ఈ వివరించారు. అనంతరం గ్రామ టీఆర్ఎస్వీ కమిటీని ఎన్నుకున్నారు. గ్రామ కమిటీ అధ్యక్షుడిగా రాజ్‌కుమార్, ప్రధాన కార్యదర్శిగా మధు, శ్రీకాంత్‌ను ఎన్నుకున్నారు. అదేవిధంగా చల్లా యూత్ అధ్యక్ష, కార్యదర్శిగా నందికొండ కృష్ణారెడ్డి, శీలం రాజ్‌కుమార్, జాగృతి అధ్యక్ష, కార్యదర్శులుగా గూడూరు కార్తీక్, ప్రసాద్‌ను ఎన్నుకున్నారు. రాయపర్తి గ్రామ టీఆర్ఎస్వీ అధ్యక్షుడిగా పోశాల నవీన్, కార్యదర్శులుగా అల్లం నవీన్‌ను, చల్లా యువసైన్యం అధ్యక్ష, కార్యదర్శులుగా ప్రశాంత్‌రెడ్డి, ప్రతాప్‌ను ఎన్నుకున్నట్లు జిల్లా కో-ఆర్డినేటర్ రఘు , జాగృతి అధ్యక్ష, కార్యదర్శులుగా రాకేశ్, నాగరాజును ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలోటీఆర్ఎస్ నాయకులు జయపాల్‌రెడ్డి, అశోక్, ప్రభాకర్‌రెడ్డి, రాము, శీను, సుమన్, పవన్ పాల్గొన్నారు.

మరుగుదొడ్డి ఉంటేనే ప్రభుత్వ సంక్షేమ ఫలాలు : ఎంపీడీవో

రాయపర్తి : మండలంలోని అన్ని గ్రామాలకు చెందిన ప్రజలు మరుగుదొడ్లు నిర్మించుకుంటేనే వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసినట్లు స్థానిక ఎంపీడీవో మోజేస్ తెలిపారు. శనివారం మండలంలోని మైలారం గ్రామంలో పంచాయతీ కార్యదర్శి సురేశ్ ఆధ్వర్యంలో వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అధికారులు సామ్యేల్, సుధాకర్ పాల్గొన్నారు.

సావిత్రీబాయి పూలేను ఆదర్శంగా తీసుకోవాలి

సంగెం జనవరి 6 : సావిత్రీబాయి పూలేను ఉపాధ్యాయులు ఆదర్శంగా తీసుకోవాలని ఎంపీడీవో భద్రునాయక్ అన్నారు. పూలే జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాలలో శనివారం వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయురాళ్లను ఎంపీడీవో సత్కరించారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సోమశేఖర్, కార్యదర్శి భాస్కర్‌రావు, మండల అధ్యక్షుడు తిరుపతి, ప్రధానకార్యదర్శి నర్సింహరావు పాల్గొన్నారు.



సన్మానించిన ఉపాధ్యాయురాళ్లతో ఎంపీడీవో

టీఆర్ఎస్ అనుబంధ కమిటీల ఎన్నిక

గీసుగొండ : మండలంలోని ఎలుకుర్తి గ్రామంలో గురువారం టీఆర్ఎస్ అనుబంధ కమిటీల అధ్యక్ష, కార్యదర్శులను ఎన్నుకున్నట్లు జాగృతి జిల్లా అధ్యక్షుడు బాలకృష్ణ తెలిపారు. జాగృతి గ్రామశాఖ అధ్యక్షుడు దారం శివ, ఉపాధ్యక్షుడిగా రాయపురి సాయి, టీఆర్ఎస్వీ అధ్యక్షుడిగా చంద్రగిరి రాజేశ్, కార్యదర్శిగా చందు, చల్లా యువసేన అధ్యక్షుడిగా చంటి, కార్యదర్శిగా వినయ్‌కుమార్‌లు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ భాస్కర్, మండలకార్యదర్శి జైపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

NAMASTHE TELANGANA CLASSIFIEDS

- WANTED
- REAL ESTATE
- FOR SALE
- TO-LET
- EDUCATION
- AUTO MOBILES
- HEALTH CARE
- BUISNESS OFFER
- MARRIAGE BUREAU
- FINANCE

SERVICES

సెప్టిక్ ట్యాంక్ క్లినర్

SepTeK

★సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-187266

WATER LEAKAGE

★అంజని వాటర్ ప్రూఫింగ్. బాత్‌రూమ్స్, సైడ్‌వాల్స్, వాటర్ ట్యాంక్స్, రూఫ్స్, స్లాబ్స్,ఎలాంటి బిల్డింగ్ లీకేజైనా కెమికల్స్‌తో 10 సం|| గ్యారెంటీతో చేయబడును. Ph: 8074400114
NT-192193

సిరి అసోసియేట్స్



★పర్సనల్, బిజినెస్, మార్టిగేజ్, పరిచేస్, హోం లోన్స్, పాన్ కార్డ్‌పై IT రిటర్న్స్ చేయించబడును. 1లక్ష నుండి 30 లక్షల వరకు కమిట్‌మెంట్ చిట్స్ ఇప్పించబడును. గ్రామల వారిగా ఏజెంట్స్ కావలెను. సెల్: 9666142226, 8886730301
NTW-182945

సాయి సేవాట్రస్టు

★వడ్డేపల్లిలోని సాయి సేవాట్రస్టు నందు వృద్ధాప్యములో స్వయముగా తమ పనులు తాము చేసుకోలేక మంచముకే పరిమితమైన వారికి నూతనంగా అన్ని వసతులలో అనుభవజ్ఞులైన నర్సుల పర్యవేక్షణలో గదులు కలవు. సెల్: 9705163663, 9959178832.
NTW-187136

పేపర్ ప్లేట్ మిషన్స్ అమ్మబడును

★ప్రముఖ కంపెనీ చేయించబడిన పేపర్ ప్లేట్స్ మిషన్స్ బఫేట్ మరియు సిట్టింగ్ ప్లేట్స్ తయారు చేసే మిషన్స్ అమ్మబడును మరియు సర్వీస్, 1 year Warranty కలదు. Cont: 9985188057, 0870-2972555
NTW-000

SERVICES

★తక్కువ పెట్టుబడితో ట్యూబ్‌లైట్ చౌక్ తయారుచేస్తూ అధిక ఆదాయం పొందండి. రా మెటీరియల్ మేమే ఇస్తాము, తయారీ సరుకు మేము కొంటాము. Ph: 8978517836/ 40021822
NT-189822

అర్జెంటుగా కావలెను

★మీ జిల్లాలలో మాకు ఉన్న కంపెనీలలో పని చేయుటకు సూ||వైజర్స్, హెల్పర్స్, ప్యాకింగ్ బాయ్స్, టీం లీడర్స్, Q: 5th నుండి 10th, ITI, ఇంటర్, డిగ్రీ, డిప్లొమా, స్త్రీ/పు, జీ: 18K to 24K, రూం+భో|| ఫ్రీ. అనుభవం అవసరం లేదు. Ph : 9502428163/ 7793973822.
NT-189831

DISTRIBUTORS WANTED

★Distributors Wanted for Patanjali Products, Respond with Valid Drug License to chak.gadde@otify.in or Call : 9703601111/ 9294005679.
NT-51336

WANTED

jobs Apply Now!

★To Teach English, E.V.S. UKG, I & II and Maths I - V Classes. VIGNAN MODEL SCHOOL. E/M. Dharmaram. Cell:8341599333.
NTW-87705

★Hema Hyundai Authorised Dealers for Hyundai Motors. Sales Executives: Any Graduate (2 Wheeler is must), with good Communication Skills. Receptionist: Good Looking Female Graduates with good communication skills. Walk in with resume on: 08-01-2018 between 11 am to 1pm. to Hema Motors (P) Ltd., Opp: Govt. ITI Mulugu Road, Warangal. Cell: 8008204442
NTW-418

★ఫైనాన్స్ కంపెనీలలో సీనియర్/జూనియర్ అకౌంటెంట్స్, కంప్యూటర్ ఆపరేటర్స్, సూపర్‌వైజర్స్, డేటా ఎంట్రీ, కలక్షన్ బాయ్స్ కావలెను. జీతం: 17,500/- to 24000/- రూం+భోజనం ఫ్రీ, Q:10th to Degree, బైక్ సౌకర్యం, M/F కావలెను. ఫోన్:7901537201, 7901537128.
NLG_10622

★KCR Jana Chitfund Pvt. Limited, Hyderabad మా కొత్త బ్రాంచ్‌లు మెయింటెన్ చేయడానికి బ్రాంచ్ మేనేజర్లు, చిట్, రియల్ ఎస్టేట్ ఏజెంట్లు కావాలి. Ph: 9000919675.
NT-195426

★సొంత కంప్యూటర్ గల వారికి గొప్ప అవకాశం. ఇంటి దగ్గరే వుంటూ Vehicle Insu., form filling (Part/Full time) Work చేస్తూ నె|| 9000 నుండి 19000/- వరకు సంపాదన. Cont: Prime Tech. 9502174920.
NT-195244

★To work in pan India e-Govt and private projects. Please join hands with us to fill your dreams in right, way. For future details Contact Naresh. Ph: 830-912-9133.
NT-195601

వెంటనే కావలెను

★స్టార్ట్ అప్ కంపెనీ కోసం సేల్స్ అండ్ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. జీతంతోపాటు ఫుడ్ మరియు కంపెనీ నుండి ఎక్స్‌పీరియన్స్ సర్టిఫికెట్ కూడా ఇవ్వబడును. సెల్: 7032564292, 9321070411
NTW-187455

కేర్ టేకర్ కావలెను


★అమెరికాలోని కొలంబస్ పట్టణంలో 2 సం||ల బాబును పరిరక్షించడానికి 45 సం||లలోపు వయసు, వీసా పాస్‌పోర్ట్ కల్గియున్న మహిళ కావలెను. సెల్: 9704246209, 9700385527.
NTW-187514

కావలెను

★2 లేదా 3 సంవత్సరాల అనుభవం, LMVD లైసెన్స్ కలిగిన కార్ (CAR) డ్రైవర్స్ కావలెను. తేది: 8-1-2018 నాడు నేరుగా సంప్రదించగలరు. ఉ|| 11 గం||ల నుండి 1.00 వరకు. హేమా మోటార్స్, Opp: Govt. ITI, ములుగు రోడ్, వరంగల్. సెల్: 8008204442.
NTW-418/A

★HNK హర్షిక్‌సాయి సిరామిక్స్ టైల్స్ & సానిటరీ బాత్రూమ్ ఫిట్టింగ్స్ షాపునందు పనిచేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ & రిసెప్షనిస్ట్ కం కంప్యూటర్ ఆపరేటింగ్ అనుభవం గల వారికి ప్రాధాన్యత. సెల్: 9848509677
NTW-000

REAL ESTATE



PLOT FOR SALE

★North Facing Open Plot 437-44 Sq. yards 6000/- Rate, Janperlu, Adarsh Nagar, Mandal Geesugonda, Wgl. Railway Station to 5 kms. Cell: 9949674619.
NTW-182934

★గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటి పరిధి KUDA అప్రూవ్డ్ లే అవుట్ మడికొండ NH168 రింగ్‌రోడ్డును అనుకోని DPS, HPS, IT పార్కుకు అతిసమీపంలో అన్ని హంగులతో అభివృద్ధి చెందిన రెసిడెన్షియల్ ప్లాట్లు అమ్మకం. బ్యాంక్ లోన్. పాక రవి. 9390792416.
NTW-187515

★గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటి పరిధి KUDA అప్రూవ్డ్ లే అవుట్ మడికొండ NH168 రింగ్‌రోడ్డును అనుకోని DPS, HPS, IT పార్కుకు అతిసమీపంలో అన్ని హంగులతో అభివృద్ధి చెందిన రెసిడెన్షియల్ ప్లాట్లు అమ్మకం. బ్యాంక్ లోన్. కుమారస్వామి. 9849607768.
NTW-187512

★గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటి పరిధి KUDA అప్రూవ్డ్ లే అవుట్ ప్లాట్లు కలవు. మడికొండ రింగ్‌రోడ్ ఆనుకొని అన్ని అభివృద్ధిలలో రెసిడెన్షియల్ ప్లాట్ & బ్యాంక్ సౌకర్యం కలదు. సంప్ర: సబిత: 9866240507
NTW-187703

★వరంగల్ హైవే ఫేసింగ్ LP No.96/2016 గేటెడ్ లేఅవుట్‌లో బ్యాంక్‌లోన్ సదుపాయంతో ఇండ్ల స్థలాలు. సంప్ర: 7702113618
NT-197009

★"ప్రత్యేక ఆఫర్" క్రిస్టమస్, న్యూ ఇయర్, సంక్రాంతి సందర్భంగా కేవలం రూ|| 1 లక్షా 50 వేలకే యాదాద్రి టెంపుల్‌కు అతి చేరువులో ప్లాట్లు కలవు. ఆ ఆఫర్ నెల రోజులు మాత్రమే. స్పాట్ రిజిస్ట్రేషన్. 9390189907.
NT-195427

★వరంగల్ సాక్షి ప్రెస్‌కు Oppలో 250గ|| వెస్ట్‌ఫేస్ ఓపెన్ ప్లాట్ 33' రోడ్ ఆనుకొని హైవేకు 2nd బిట్టు అమ్మబడును. డైరెక్ట్ సంప్ర|| నో బ్రోకర్స్. Ph: 9985333398
NT-195310

ప్లాట్లు కొనబడును

★జనచైతన్య, పెద్దంబరుపేట, కొహెడ, AK నగర్, అబ్దుల్లాపూర్‌మెట్, బాటసింగారం, పసుమాముల, తారామతిపేట, హైదరాబాద్ చుట్టు పక్కల ప్లాట్లు కొనబడును. Ph : 9247446108(BN RAO).
NT-195406

FLAT FOR SALE

★Excise Colony Adj Bhavani Nagar 2&3 B/R Deluxe Flats for sales peacefull Locality Vitrified Tiles Smooth Finished Walls Teak Wood Doors UPVC Windows Intercom Facility No Common Walls GWMC Approved projects 100% Vaasthu Work in Progress Loans Can be Arranged. Cell: 9848045527
NTW-717

ఇండస్ట్రియల్ ప్లాట్లు అమ్మబడును

★జనగామ జిల్లాలో Hyd-Wgl హైవే ప్రక్కన అంబేద్కర్ నగర్ ఇండస్ట్రియల్ TSIIC ప్లాట్స్ 600, 1000, 1300, 10,000 చ.గజాల ప్లాట్లు అమ్మకానికి కలవు. సంప్ర: 9701544470
NTW-187328

భూమి అమ్మబడును

★తూర్పు ముఖం గల భూమి 500-800 గజాల భూమి ఖమ్మం హైవేను ఆనుకొని చింతకుంట 'X' రోడ్ పంథని ఐనవోలు మండల్ వద్ద అమ్మబడును. క్లియర్ టైటిల్, హాస్పిటల్స్, అపార్ట్‌మెంట్స్, పెట్రోల్ పంపునకు అనుకూలం. సెల్: 8886049594.
NTW-187459

BUILDING FOR SALE

★375 Sq. yards G+2 (2058X3 Sft.) Kothur Transformer to KUC Road 40 "x15" Roads N/Facing for Sale. Cont: 9885053560
NTW-187299

OLD NEWS PAPER FOR SALE

★ప్రభుత్వ డిగ్రీ కళాశాల ములుగు, జయశంకర్ భూపాలపల్లి నందు గత 4 సం||ల పాత దినపత్రికలు అమ్మడానికి కలవు. ఔత్సాహికులు కళాశాల కార్యాలయంలో తేది: 09-01-2018 రోజున సంప్రదించి కొనుగోలు నందు పాల్గొనగలరు. సెల్: 9866192306
NTW-000

నూతన నటీనటులు కావలెను

★ ఫిబ్రవరి 14th ప్రారంభం కానున్న సినిమాలో నటించుటకు నూతన నటీనటులు కావలెను. స్త్రీ/పురుషులు వయస్సుతో అవసరం లేదు. సంప్ర: హంసలేఖ ఆర్ట్ క్రియేషన్స్. సెల్: 9391587672
NTW-187704

EDUCATION



DIRECT FINAL YEAR

★ఒక సంవత్సరంలో 10th, Inter, BA, B.Com., B.Sc., M.A., M.Com., MBA, MCA, BLISc, MLISc, Diploma, B.Tech. పూర్తి అగును. UGC, Approved University. MAHARSHI OPEN COLLEGE, Hnk, Wgl. Cell: 8374627898, 8977627898
NTW-3720

★Exams In Next Month, 10th, ఇంటర్, డిగ్రీ, పి.జి. డిప్లొమా, B.Tech, M.Tech, MBA, MCA, M.Phil, Ph.D. పూర్తి, Cont: DSR DISTANCE COLLEGE. Cell: 9346634381
NTW-187150

DISTANCE EDUCATION

★Acharya Nagarjuna University Center for Distance Education B.A, B.Com, B.Sc, M.A, M.Com, M.Sc, MCA, MBA, JMC, IT, BLISc, M.LISc, M.S.W. 9030577221, 9392919190.
KMM-17-18/15

★Direct 10th, Inter, Degree (All), P.G (All), MBA, MCA, B.Ed, D.Ed, B.Tech ITI, LLB, Ph.D for Discontinue March Exams. Ph: 9160081597/ 7093266087.
NT-51583

EDUCATION TRAINING

★కేంద్ర ప్రభుత్వ అనుబంధ సంస్థ HIHM ఆధ్వర్యంలో హోటల్ మేనేజ్‌మెంట్ కోర్స్ 2/3/6 నెలలలో నేర్చుకుంటూ ఉద్యోగం. 10th/ ఇంటర్/డిగ్రీ(పాస్/ఫెయిల్). Ph: 8179389986.
NT-197203

GRAND OPENING

On 7-1-2018

DTCP APPROVED LAYOUT

@ YADADRI

భూమి పూజ ఆఫర్

Per Sqyd 3999/-

Yadadri-Wangapally Main Road

9948087333
9948087444

WANTED

యాదాద్రి భువనగిరి జిల్లా రాయగిరికి అతి చేరువలో Z.P రోడ్డు కు ఆనుకోని ఉన్న D.T.C.P వెంచర్‌ను మార్కెటింగ్ చేయుటకు అనుభవం కలిగిన (Mrkg) Agencices కావలెను. సంప్ర|| 94915 52727, 99499 00928

ఉచిత హోమియో కన్సల్టేషన్

★కీళ్ళ నొప్పులు, థైరాయిడ్, బి.పి., షుగర్, స్త్రీల సమస్యలు, అస్థమా, సైనసైటీస్, కిడ్నీలలో రాళ్ళు, చర్మవ్యాధులు, దీర్ఘకాలిక సమస్యలకు సంప్ర: డా|| సునిత (15 సం||) Hnk, Wgl. Cont: 9502560802, 9908431655.
NTW-3719

బట్టతలపై హేర్స్

★బట్టతలపై రీగ్రోత్ ఆయుర్వేదిక్ హేర్ ఆయిల్ కలదు. పీరియడ్ 3 నుంచి 6 నె|| 40 సం||లలోపు వారికి నమ్మకం లేకపోతె మీరు వాడినాక గ్రోత్ ప్రారంభం అయ్యాక మనీ ఇవ్వోచ్చు. సెల్: 9640066108, 7386086693
NTW-000

కావలెను

మా సంస్థలో ఉద్యోగాలకై కనీస విద్యార్హత: డిగ్రీ / MBA కల్గి ఇంగ్లీష్‌లో ప్రావీణ్యం ఉన్న యువతీ, యువకులైన, అభ్యర్థు లను ఆహ్వానిస్తుంది. రూ|| 20,000/-ల వరకు జీతం. తేది: 07-01-2018 ఆదివారం ఉదయం 11 గంటలకు RLK కాంప్లెక్స్, హంటర్ రోడ్, వరంగల్ నందు ఇంటర్వ్యూలకై హాజరు కాగలరు.

సంప్రదించవలసిన సెల్

9490335383
9440405119
9704699900

WANTED BUILDING FOR SALE

A Building Consists of 10 to15 Rooms (6,000 Sq. Ft to 12,000 Sq. Ft area) for running a Primary School (Nursery to V) Area: Hanamkonda.

Contact: 9949553180

BEST OPPORTUNITY

★Part/Full Time work Opportunity camp conducting on 9th Jan 2018 at Weelness Office, Hanamkonda, 18 yrs. above, limited persons only. Book your Appointment. Cell: 9553839845.
NTW-000

SEX SPECIALIST

★ఆపరేషన్ లేకుండా వరి బీజం, ఆర్ష మొలలు, అంగస్తంభన, శ్రీఘ్ర స్కలనం అన్ని రకాలైన సెక్స్ వ్యాధులకు చికిత్స చేయబడును. అనుపమ క్లినిక్. డా. S.K. సర్కార్ D.N.Y.S. MIMS కొత్త బస్టాండ్, HNK. Cell: 9346366031.
NTW-187278

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 150/- మాత్రమే

4 లైన్ల కలర్ ప్రకటన కేవలం 190/- మాత్రమే

ప్రకటనల విభాగం: 9182777551

హన్మకొండ.. బి. చిట్టిబాబు : 9182777198

వరంగల్.. వి. రాజేష్ : 9182777212

హన్మకొండ.. సిహెచ్. కుమారస్వామి : 9182777213

49. ప్రపంచ మానవాభివృద్ధి సూచీలో చివరి స్థానంలో ఉన్న దేశం?
1) సియెర్రాలియోన్ 2) లిబియా
3) ఇథియోపియా 4) సూడాన్

50. స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో ఎన్నో అంతర్జాతీయ సమావేశం నిర్వహించనున్నారు?
1) 40 2) 42 3) 43 4) 48

51. వరల్డ్ బుక్‌ఫెయిర్ జనవరి 6 నుంచి 14 వరకు ఏ నగరంలో జరుగుతున్నది?
1) హైదరాబాద్ 2) కోల్‌కతా 3) న్యూఢిల్లీ 4) పాట్నా

52. దేశంలో పౌష్టికాహారలోపాన్ని నియంత్రించేందుకు జాతీయ పౌష్టికాహార మిషన్ (ఎన్‌ఎన్‌ఎం)ను ఏర్పాటుచేయాలని కేంద్రప్రభుత్వం నిర్ణయించి మూడేండ్లకు రూ. 9046.17 కోట్లు కేటాయించింది. అయితే ఎన్‌ఎన్‌ఎం ఏర్పాటు నిర్ణయాన్ని కేంద్రం ఎప్పుడు తీసుకుంది?
1) 2017, డిసెంబర్ 1 2) 2017, నవంబర్ 1
3) 2017, సెప్టెంబర్ 1 4) 2017, అక్టోబర్ 1

53. 2022లో 39వ జాతీయ క్రీడలకు ఆతిథ్యం ఇవ్వనున్న రాష్ట్రం?
1) పశ్చిమబెంగాల్ 2) కేరళ 3) బీహార్ 4) మేఘాలయ

54. నేషనల్ రిజిస్టర్ ఆఫ్ సిటిజన్స్ ముసాయిదాను విడుదల చేసిన రాష్ట్రం?
1) అరుణాచల్‌ప్రదేశ్ 2) అస్సాం
3) హిమాచల్‌ప్రదేశ్ 4) బీహార్

For Feedback...
vijetha.nt@gmail.com

విజేత

రామాయణాన్ని ఉర్దూలోకి అనువదించినవారు?

కరెంట్ అఫైర్స్ & జీకే

వేముల సైదులు
జీకే & కరెంట్ అఫైర్స్ నిపుణులు
ఆర్‌సీ రెడ్డి స్టడీ సర్కిల్
హైదరాబాద్



1. రాష్ట్ర ఆర్థిక సంఘం తొలి చైర్మన్?
1) నిరంజన్‌రెడ్డి 2) రాజేశంగౌడ్
3) ఎం చెన్నయ్య 4) శ్రీనివాస్

2. 84వ రంజీ ట్రోఫీ విజేత విదర్భ, రన్నరప్ ఢిల్లీ. అయితే ఢిల్లీ జట్టు ఎన్నిసార్లు రంజీ ట్రోఫీ విజేతగా నిలిచింది?
1) ఆరు 2) 7 3) 8 4) 9

3. కింది వాటిలో 1934-35 మధ్య ఏ టోర్నీ ప్రారంభమైంది?
1) సంతోష్ 2) రంజీ
3) విజయ్‌హజారే 4) దులీప్

4. సౌదీ అరేబియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లో 2018, జనవరి 1 నుంచి వ్యాట్ అమలులోకి వచ్చింది. మన దేశంలోని హర్యానా రాష్ట్రంలో వ్యాట్ ఎప్పటి నుంచి అమల్లోకి వచ్చింది?
1) 2003 2) 2004 3) 2005 4) 2006

5. స్వచ్ఛ భారత్ మిషన్ బహిరంగ మల విసర్జన రహిత నగరంగా హైదరాబాద్‌ను ప్రకటించింది. గతంలో ఈ హోదా ఏయే నగరాలకు దక్కింది?
1) విశాఖపట్నం, ముంబై 2) ముంబై, చెన్నై
3) చెన్నై, కోల్‌కతా 4) ఢిల్లీ, కోల్‌కతా

6. ప్రముఖ గాయని రాధా విశ్వనాథన్ 2018, జనవరి 3న ఏ నగరంలో మృతిచెందారు?
1) బెంగళూరు 2) చెన్నై
3) హైదరాబాద్ 4) కోల్‌కతా

7. 35 ఏండ్ల తర్వాత సౌదీ అరేబియాలో ఏ సినిమా విడుదల కానున్నది?
1) రోబో 2.0 2) రోబో
3) పద్మావతీ 4) న్యూటన్



8. ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్‌గా ఎర్రోళ్ల శ్రీనివాస్ నియమితులయ్యారు. ఈ కమిషన్‌లో సభ్యులు కాని వారు?
1) బీ విద్యాసాగర్ 2) కే నీలాదేవి
3) రాంపాల్‌నాయక్ 4) పైడి నర్సింహ

9. భారత విదేశాంగ శాఖ కార్యదర్శిగా విజయ్ కేశవ్ గోఖలే ఎంపికయ్యారు. గతంలో ఆయన ఏ దేశంలో భారత రాయబారిగా పనిచేశారు?
1) హాంకాంగ్ 2) చైనా
3) జర్మనీ 4) జపాన్

10. భారత్, చైనాల మధ్య 'డోక్లామ్' వివాదం ఎన్ని రోజుల పాటు కొనసాగింది?
1) 55 2) 56 3) 57 4) 58

11. కింది వాటిలో 2018, ఫిబ్రవరి 14 నుంచి 19 వరకు ఏ సదస్సు జరుగనున్నది?
1) ఐటీ కాంగ్రెస్ 2) బయో ఏషియన్
3) ఖనిజ సంపద 4) పర్యావరణం

12. వ్యవసాయానికి 24 గంటల విద్యుత్‌ను రాష్ట్ర ప్రభుత్వం ఏ రోజు నుంచి సరఫరా చేస్తున్నది?
1) 2018, జనవరి 1 2) 2018, జనవరి 2
3) 2018, జనవరి 3 4) 2018, జనవరి 4



13. కింది వాటిలో భీమా కోరెగావ్ అల్లర్లతో సంబంధం ఉన్న రాష్ట్రం?
1) మహారాష్ట్ర 2) ఉత్తరప్రదేశ్
3) మధ్యప్రదేశ్ 4) రాజస్థాన్

14. భరిపా బహుజన్ మహాసంఘ్ ర్యాలీ కారణంగా కింది వాటిలో ఏ రాష్ట్రంలో అల్లర్లు జరిగాయి?
1) మహారాష్ట్ర 2) కర్ణాటక
3) ఉత్తరప్రదేశ్ 4) తమిళనాడు

15. కింది వాటిలో దేశంలో అత్యంత వేగంగా (గంటకు 160 కి.మీ.) నడిచే రైలు ఏది?
1) గతిమాన్ ఎక్స్‌ప్రెస్ 2) తేజస్ ఎక్స్‌ప్రెస్
3) శతాబ్ది ఎక్స్‌ప్రెస్ 4) బంధన్ ఎక్స్‌ప్రెస్

16. కింది వాటిలో కోల్‌కతా- ఢాకా మధ్య నడిచే రైలు ఏది?
1) శతాబ్ది ఎక్స్‌ప్రెస్ 2) బంధన్ ఎక్స్‌ప్రెస్
3) మాతృభూమి 4) కర్మభూమి

17. పీఎస్‌ఎల్వీ సీ-40 రాకెట్ ద్వారా ఎన్ని ఉపగ్రహాలను అంతరిక్షంలోకి పంపించనున్నారు?
1) 21 2) 31 3) 41 4) 28

18. 105వ ఇండియన్ సైన్స్ కాంగ్రెస్ ఏ రాష్ట్రంలో నిర్వహించనున్నారు?
1) కర్ణాటక 2) తమిళనాడు
3) తెలంగాణ 4) మణిపూర్

19. అమెరికా బయట గూగుల్ ఎక్స్‌ప్రెస్ తొలి కేంద్రం ఎక్కడ ప్రారంభించనున్నారు?
1) హైదరాబాద్ 2) విశాఖపట్నం
3) బెంగళూరు 4) మైసూరు

20. సర్కారు దవాఖానల్లో జన్మించే ఆడపిల్లల సంరక్షణ కోసం 'అదృష్టలక్ష్మి' కార్యక్రమాన్ని ఏ రాష్ట్ర ప్రభుత్వం జనవరి 1న ప్రారంభించింది?
1) తెలంగాణ 2) ఆంధ్రప్రదేశ్
3) కర్ణాటక 4) తమిళనాడు

21. బొగ్గు కుంభకోణం కేసులో తాత్కాలిక బెయిల్ పొందిన మధుకోడా ఏ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా పనిచేశారు?
1) తమిళనాడు 2) ఉత్తరప్రదేశ్
3) జార్ఖండ్ 4) ఛత్తీస్‌గఢ్

22. కింది వారిలో రాష్ట్ర ఆర్థిక సంఘం కార్యదర్శి?
1) సురేష్ చందా 2) అరవింద్‌కుమార్
3) ఒమర్ జలీల్ 4) దానకిశోర్

23. యునిసెఫ్ ప్రకారం ప్రపంచ వ్యాప్తంగా జనవరి 1న ఎంత మంది శిశువులు జన్మించారు?
1) 3.86 లక్షలు 2) 2.86 లక్షలు
3) 2.70 లక్షలు 4) 2.45 లక్షలు

24. కింది వాటిలో ఏ సంస్థ రాయబారి అడ్రయ్ అజావులా?
1) యునిసెఫ్ 2) యునెస్కో
3) యూఎన్‌డీపీ 4) డబ్ల్యూహెచ్‌వో

25. కింది ఏ సంస్థకు 1965లో నోబెల్ బహుమతి లభించింది?
1) యునిసెఫ్ 2) యునెస్కో
3) యూఎన్‌డీపీ 4) డబ్ల్యూహెచ్‌వో

26. ప్రపంచంలోనే అత్యంత రద్దీ గల ఎయిర్‌పోర్టు?
1) జాన్ ఎఫ్ కెన్నడీ ఎయిర్‌పోర్టు
2) ఇందిరాగాంధీ ఎయిర్‌పోర్టు
3) రాజీవ్‌గాంధీ ఎయిర్‌పోర్టు
4) షార్జా ఎయిర్‌పోర్టు

27. క్రికెట్ మ్యాచ్‌ను ఒకేసారి 50 వేల మంది ప్రేక్షకులు వీక్షించే సామర్థ్యం ఉన్న స్టేడియం ఏది?
1) వడోదర 2) దుబాయ్
3) షార్జా 4) వాంఖడే

28. రాష్ట్ర ప్రభుత్వం ఏ జాతరను జాతీయ జాతరగా గుర్తించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరింది?
1) నాగోబా 2) మేడారం
3) గొల్లగట్టు 4) ఏడుపాయలు

29. చంద్రుడి ఉపరితలంపైకి ఏ దేశం రోవర్‌ను పంపనున్నది?
1) అమెరికా 2) జపాన్
3) జర్మనీ 4) చైనా

30. కేంద్ర ప్రెస్ అకాడమీ చైర్మన్?
1) ఆర్కే మాథుర్ 2) చంద్రకుమార్ మురళీప్రసాద్
3) విశ్వాస్‌కుమార్ 4) అరవింద్‌కుమార్

31. కింది వాటిలో ఏ రెండు దేశాలు 70 ఏండ్ల స్వాతంత్ర్య వేడుకలు జరుపుకోనున్నాయి?
1) దక్షిణకొరియా, ఉత్తరకొరియా
2) ఉత్తర వియత్నాం, దక్షిణ వియత్నాం
3) నమీబియా, అంగోలా
4) జపాన్, దక్షిణకొరియా


32. 2018లో 23వ వింటర్ ఒలింపిక్స్‌ను ప్యాంగ్‌చాంగ్ పట్టణంలో నిర్వహించనున్నారు. ఇందులో మొత్తం క్రీడాంశాలు ఎన్ని?
1) ఆరు 2) ఏడు 3) ఎనిమిది 4) తొమ్మిది

33. కింది వాటిలో కోకాపేటలో ఏ సామాజికవర్గానికి ప్రత్యేక భవన నిర్మాణం కోసం సీఎం కేసీఆర్ శంకుస్థాపన చేశారు?
1) గొల్లకురుమ 2) గౌడ
3) బ్రాహ్మణ 4) పద్మశాలి

34. బేటీ బచావో బేటీ పడావో రాష్ట్ర ప్రచారకర్తగా ఎవరు నియమితులయ్యారు?
1) సమంత 2) రకుల్‌ప్రీత్‌సింగ్
3) సానియామీర్జా 4) మిథాలీరాజ్

35. నిజామాబాద్ జిల్లా జక్రాన్‌పల్లిలో ఏ సంస్థ నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది?
1) రైల్వేజోన్ 2) సైనిక్ స్కూల్
3) ఎయిర్‌పోర్టు 4) సాంస్కృతిక పరిషత్

36. రామాయణాన్ని ఉర్దూలోకి అనువదించిన అన్వర్ జలాల్‌పూర్ ఏ రాష్ట్రానికి చెందినవారు?
1) మధ్యప్రదేశ్ 2) తమిళనాడు
3) ఉత్తరప్రదేశ్ 4) రాజస్థాన్



37. కింది వాటిలో సాహిత్యరంగంతో సంబంధం లేని బహుమతి?
1) వ్యాస్ సమ్మాన్ 2) కబీర్ సమ్మాన్
3) కాళిదాసు సమ్మాన్ 4) సుధాకర్ సమ్మాన్

38. కింది వారిలో 2017కు వైద్యరంగంలో నోబెల్ బహుమతి గ్రహీతలతో సంబంధం లేనివారు?
1) జఫ్రిన్ సి ఆల్
2) మైఖేల్ డబ్ల్యూ యంగ్
3) మైఖేల్ రోష్ బాస్ 4) మైఖేల్ బరోస్

39. 2018 ఏప్రిల్ 5 - మే 4 వరకు ఆస్ట్రేలియాలో 21వ కామన్‌వెల్త్ క్రీడలు జరుగనున్నాయి. ఈ టోర్నీలో మొత్తం క్రీడాంశాలు?
1) 19 2) 18 3) 20 4) 21

40. కింది వాటిలో ఏ రాష్ట్ర శాసనసభలో సభ్యుల సంఖ్య 60 కాదు?
1) అరుణాచల్‌ప్రదేశ్ 2) త్రిపుర
3) నాగాలాండ్ 4) గోవా

41. సమాచార హక్కు చట్టం రాష్ట్ర ప్రధాన కమిషనర్ డాక్టర్ రాజా సదారాం ఏ జిల్లాకు చెందినవారు?
1) మహబూబ్‌నగర్ 2) జనగామ
3) వరంగల్ 4) భువనగిరి

42. మిస్ వరల్డ్ కిరీటం ఎన్నేండ్ల తర్వాత 2017లో భారత్‌ను వరించింది?
1) 16 2) 17 3) 18 4) 19

43. మానేరు డ్యాం ప్రాజెక్టు ఏ జిల్లాలో ఉన్నది?
1) పెద్దపల్లి 2) కరీంనగర్
3) జగిత్యాల 4) సిరిసిల్ల

44. ప్రపంచంలో తొలిసారి గూడ్స్ సర్వీస్ ట్యాక్స్ (జీఎస్టీ)ని అమలు చేసిన దేశం?
1) జపాన్ 2) జర్మనీ
3) ఫ్రాన్స్ 4) అమెరికా

45. ఏ దేశ అంతరిక్ష పరిశోధన సంస్థ ఏర్పడి 60 ఏండ్లు పూర్తికావస్తున్నాయి?
1) అమెరికా 2) జపాన్
3) ఫ్రాన్స్ 4) యురోపియన్ యూనియన్

46. ట్రిపుల్ తలాక్ బిల్లుకు లోక్‌సభ ఏ తేదీన ఆమోదం తెలిపింది?
1) డిసెంబర్ 28 2) డిసెంబర్ 30
3) డిసెంబర్ 29 4) డిసెంబర్ 27

47. కింది వాటిలో జర్మనీతో సంబంధం లేని సంస్థ?
1) వోక్స్ వ్యాగన్ 2) ఫోర్డ్
3) హీరో 4) టయోటా

48. కేంద్ర ప్రభుత్వంలో క్యాబినెట్ మంత్రుల సంఖ్య?
1) 76 2) 86 3) 73 4) 78

సమాధానాలు

1-2,	2-2,	3-2,	4-1,	5-1,	6-1,
7-2,	8-4,	9-4,	10-4,	11-3,	12-1,
13-1,	14-1,	15-1,	16-2,	17-2,	18-4,
19-2,	20-3,	21-3,	22-1,	23-1,	24-2,
25-3,	26-4,	27-2,	28-2,	29-4,	30-2,
31-1,	32-2,	33-1,	34-2,	35-3,	36-3,
37-4,	38-4,	39-2,	40-4,	41-3,	42-2,
43-2,	44-3,	45-1,	46-1,	47-4,	48-1,
49-1,	50-4.	51-3	52-1	53-4	54-2

అధికారులు అంకిత భావంతో పనిచేయాలి



సీఎం కేసీఆర్ రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలనే లక్ష్యంతో అనేక సంక్షేమ, అభివృద్ధి పథకాలు అమలులోకి తీసుకువచ్చారు. రైతు కష్టాలు తెలిసిన రైతుగా సీఎం కేసీఆర్ రైతులకు అండగా నిలిచారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను క్షేత్రస్థాయిలో అర్హులైన లబ్ధిదారులకు అందేలా అధికారులు అంకిత భావంతో పనిచేయాలి. ఈ విద్యా సంవత్సరంలో 10వ తరగతిలో వంద శాతం ఫలితాలు రావడానికి ఉమ్మడి వరంగల్ జిల్లా విద్యాశాఖాధికారులు, ఉపాధ్యాయులు కృషి చేయాలి. ప్రభుత్వ ఆస్పత్రుల్లో పనిచేసే వైద్యులు, సిబ్బంది రోగులకు అందుబాటులో ఉండి మెరుగైన సేవ లందించాలి. ఏమైనా సమస్యలు ఉంటే కలెక్టర్లకు, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకురావాలి.

- జెడ్పీ చైర్‌పర్సన్ గద్దల పద్మ

కరంట్ అడిగితే కాల్చిచంపారు..



ఉమ్మడి రాష్ట్రంలో రైతులు పంటలకు కరెంట్ ఇవ్వాలని అడిగితే అప్పటి ప్రభు త్వం రైతులను కాల్చి చంపింది. తెలంగాణ రాష్ట్రంలో రైతులు సుభిక్షంగా ఉండాలనే ఉద్దేశంతో సీఎం కేసీఆర్ వారిగా అండగా నిలుస్తున్నారు. దీన్‌దయాళ్‌నగర్ స్కీం ద్వారా ఎస్సీ, ఎస్టీల కాలనీలోని ఇళ్లకు రూ.125కే మీటర్ ఇవ్వడానికి సీఎం కేసీఆర్ రూ.70 కోట్లు మంజూరు చేశారు. అధికారులు వెంటనే ప్రతి ఇంటికి మీటర్ ఇవ్వాలి. పార్టీల అతీతంగా ప్రభుత్వం డ్రా పద్ధతిన గొల్లకురుమలకు గొర్రెలను అందజేస్తుంది. అక్కడక్కడ జరిగే కొన్ని అవాంతరాలను ఆధారంగా చేసుకొని ప్రతిపక్షాలు విమర్శించడం తగదు.

- సీతారాంనాయక్, మహబూబాబాద్ ఎంపీ

మన పథకాలపై ఢిల్లీలో చర్చ జరుగుతోంది



దేశంలో 29వ రాష్ట్రంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ మూడున్న రేళ్ల పాలనలో అనేక సంక్షేమ పథకాలు అమలులోకి తీసుకువచ్చారు. మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, 24 గంటల ఉచిత కరెంట్ వంటి అనేక పథకాలపై ఢిల్లీ లో చర్చ జరుగుతోంది. దేశంలోని అనేక రాష్ట్రాలు అభివృద్ధిపై మనవైపు చూస్తు న్నాయి. నీళ్లు, నిధులు లక్ష్యంతో 2001లో సీఎం కేసీఆర్ ప్రారంభించిన టీఆర్‌ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చిన కొద్దికాలంలోనే దేశంలోనే అగ్రగామిగా నిలుస్తోంది.

- పసునూరి దయాకర్, వరంగల్ ఎంపీ

మే 15లోగా రైతులకు పెట్టుబడి



రాష్ట్ర ప్రభుత్వం మే 15లోగా ఒక్క సీజన్ పంటకు ఎకరానికి రూ.4 వేల చొప్పున నేరుగా రైతులకు అందించనుంది. రైతుల కష్టాలు తెలిసిన సీఎం కేసీఆర్ వ్యవసాయ రంగాన్ని లాభసాటిగా తీర్చిదిద్దడానికి అనేక సంస్కరణలు చేపట్టారు. [illegible] ఈ క్రమంలోనే 24 గంటల ఉచిత కరెంట్ [illegible] సీఎం కేసీఆర్ అసాధ్యాన్ని సుసాధ్యం చేశారు.

- బోడకుంటి వెంకటేశ్వర్లు, ఎమ్మెల్సీ

సీఎం కేసీఆర్ ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారు



ఎన్నికల మేనిఫెస్టోలో 24 గంటల విద్యుత్ ఇస్తామని సీఎం కేసీఆర్ చెప్పిన మాట నిలబెట్టుకున్నారు. తాను పదేళ్లలో ప్రభుత్వంలో ఉన్నాను. రైతులు కరెంట్ సమస్యలతో అనేక ఇబ్బందులు పడేవారు. పంట పొలాలకు కనీసం 6 గంటలు కూడా వచ్చేది కాదు. ఇటువంటి పరిస్థితుల నుంచి సీఎం కేసీఆర్ రైతులకు ఏకంగా 24 గంటల కరెంట్ ఇవ్వడమనేది గొప్ప విషయం. కరెంట్ విషయంలో కాకుండా సాగు నీరు రంగంలో కూడా సీఎం కేసీఆర్ అత్యంత సాహసోపేత నిర్ణయం తీసుకుంటున్నారు. దేవాదుల, ఎస్సారెస్పీ, కొత్తగా కాళేశ్వరం ప్రాజెక్టుతో ఉమ్మడి వరంగల్‌లో 360 రోజులపాటు నీరందనుంది. సీఎం కేసీఆర్ తీసుకున్న కరంట్, సాగు నీరు వంటిరంగాల నిర్ణయాలపై పార్టీలకతీతంగా హర్షించాలి. ప్రభుత్వమే రైతులకు మద్దతు ధర కల్పిస్తూ పంట ఉత్పత్తులను కొనుగోలు చేయడం సంతోషం.

- ఎర్రబెల్లి దయాకర్‌రావు, పాలకుర్తి ఎమ్మెల్యే

ఆటోమెటిక్ స్టార్టర్లను తొలగించాలి



సీఎం కేసీఆర్ వ్యవసాయాన్ని లాభసాటిగా తీర్చిదిద్దారు. 12 గంటలు ఇచ్చే కరంట్‌ను 24 గంటలకు తీసుకువచ్చారు. రైతులు ఆటోమెటిక్ స్టార్టర్లను తొలగించుకోవాలి. వాటిపై అధికారులు శ్రద్ధ చూపాలి. మహబూబాబాద్ నియోజకవర్గంలో ఇళ్లకు ఆనుకుని ఉన్న కరెంట్ తీగల వల్ల చాలా మంది చనిపోతున్నారు. విద్యుత్ అధికారులు వాటిని వెంటనే తొలగించాలి. పేద ఇళ్లకు రూ.125 కరెంట్ మీటర్లు బిగించాలి.

- శంకర్‌నాయక్, మహబూబాబాద్ ఎమ్మెల్యే

రైతులు కష్టాలు తీరాయి



దేశంలో ఎక్కడా లేనివిధంగా సీఎం కేసీఆర్ కరంట్ ఇస్తున్నారు. ఆనాటి ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్‌రెడ్డి తెలంగాణ ఇస్తే అంధకారమన్నారు. గత ప్రభుత్వ పాలనలో రైతులు రోడ్లెక్కి ధర్నాలు, రాస్తారో కోలు చేశారు. ఇప్పుడు సీఎం కేసీఆర్ 24 గంటల ఉచిత కరెంట్ ఇస్తున్నారు. రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

- ఎంపీపీ మార్నేని రవీందర్‌రావు

ఉచిత విద్యుత్ భేష్



జెడ్పీ సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి

- 24గంటల కరంట్ ఇచ్చి సీఎం కేసీఆర్ చరిత్రను సృష్టించారు
- జెడ్పీ సర్వసభ్య సమావేశంలో
- సీఎంకు ఏకగ్రీవ ధన్యవాదాలు
- అభివృద్ధిలో తెలంగాణ రాష్ట్రం అగ్రగామి
- అర్హులకే సంక్షేమ, అభివృద్ధి పథకాలు చెందాలి
- డిప్యూటీ సీఎం కడియం

కూలి పనిచేసిన..!

తనకు వ్యవసాయం లేనప్పటికీ కూలీగా వ్యవసాయం చేసిన అనుభవం ఉందని డిప్యూటీ సీఎం పేర్కొన్నారు. ఖానాపూర్ ఎంపీపీ రైతు సమన్వయ సమితిలను ఉద్దేశిస్తూ ఈ కమిటీలో కొంత మందికి డీఏపీ, యూరియా అంటే తెలియదని అన డంతో వెంటనే స్పందించిన డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి రైతు సమన్వయ సమితిలో అందరూ రైతులే ఉన్నారు. తనకు వ్యవసాయం లేకున్నా కూలి పనిచేసిన అనుభవం ఉందని బదులివ్వడంలో నవ్వులు విరిశాయి. వ్యవసాయ పనిముట్లు, ట్రాక్టర్లు అర్హులైనవారికే అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలి. సంక్షేమ, అభివృద్ధి పథకాలు అసలైన లబ్ధిదారులు చెందాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని, ఆ దిశగా అధికారులు పనిచేయాలని డిప్యూటీ సీఎం సూచించారు.

సీఎం కేసీఆర్ చరిత్ర సృష్టించారు

- డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి

ఉమ్మడి రాష్ట్రంలో కరెంట్ కోసం ధర్నాలు, రాస్తారోకోలు చేసి ఇదే జడ్పీ, అసెంబ్లీ వద్ద ఎండిపోయిన పంటలతో నిరసన వ్యక్తం చేసిన ఆనాటి రోజులను డిప్యూటీ సీఎం గుర్తుచేశారు. సీఎం కేసీఆర్ నూతన సంవత్సరం నుంచి రాష్ట్రంలో ఉన్న 23 వేల పంపుసెట్లకు 24 గంటలు నాణ్యమైన ఉచిత విద్యుత్‌ను అందించి దేశంలోనే చరిత్రను సృష్టించారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడి నుంచి ఎక్కడికి ప్రయాణం చేశారనడానికి నిదర్శనం విద్యుత్ రంగమేనని, ఇది సీఎం కేసీఆర్ పాలనకు గీటురాయన్నారు. వ్యవసాయ రంగాన్ని లాభసాటిగా తీసుకునేందుకు సీఎం కేసీఆర్ విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చారని పేర్కొన్నారు. రాష్ట్రంలోని 35 లక్షల రైతులకు నాలుగు విడతలుగా రూ. 16 వేల కోట్ల రుణ మాఫీ చేశారని అన్నారు. అంతేకాకుండా రైతులు అప్పుల బారిన పడకుండా పంట పెట్టుబడి కోసం ఈ ఏ డాది నుంచి ఎకరానికి రూ.8 వేలు ఇవ్వడానికి ప్రణాళికలు రూపొందిస్తున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం మద్దతు ధర ప్రకటించినా పంట ఉత్పత్తులను ప్రభుత్వ మే కొనుగోలు చేసేవిధంగా సీఎం కేసీఆర్ దేశంలోనే మొదటిసారిగా నిర్ణయం తీసు కున్నారన్నారు. వ్యవసాయ రంగంతోపాటు అనేక సంక్షేమ, అభివృద్ధి రంగంలో దేశమొత్తం రాష్ట్రం వైపే చూస్తోందని డిప్యూటీ సీఎం చెప్పారు. ఆటోమెటిక్ స్టార్టర్ల వల్ల భూగర్భ జలాలు అడుగంటిపోవడంతోపాటు విద్యుత్ వినియోగం కూడా వృథా అవుతోందని అన్నారు. ఈ విషయంలో రైతులు సమదృష్టితో ఆలోచించి వా టిని తొలగించాలని డిప్యూటీ సీఎం రైతులకు సూచించారు. ఉమ్మడి వరంగల్ జిల్లా లోని ఇళ్లను ఆనుకుని ఉన్న విద్యుత్ తీగలను వెంటనే అధికారులు సరిచేయాలని, అవసరమున్న చోటు మిడిల్‌పోల్స్‌ను వేయాలని ఆదేశించారు.

సుబేదారి/రెడ్డికాలనీ, జనవరి06: సీఎం కేసీఆర్ సాహసోపేతంగా నూతన సంవ త్సరం నుంచి రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ అందించడంపై రాజకీయ పార్టీ లకతీతంగా జిల్లా పరిషత్ పాలకమండలి సభ్యులు హర్షధ్వానాలతో సీఎం కేసీఆర్‌కు ఏకగ్రీవంగా కృతజ్ఞతలు తెలిపారు. జెడ్పీ చైర్‌పర్సన్ గద్దల పద్మ అధ్యక్షతన శనివారం జిల్లా పరిషత్ సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి హాజరయ్యారు. ఈ సమావేశంలో విద్యుత్, పశుసంవర్ధక, వ్యవసాయం, వైద్యఆరోగ్యం, విద్య, ఆర్‌అండ్‌బీ, డీఆర్‌డీవో, తదితర శాఖలపై చర్చించారు. ఈ సమావేశానికి వరంగల్ అర్బన్, రూరల్ జిల్లాల కలెక్టర్ ఆమ్రపాలి, మహబూబాబాద్, వరంగల్ ఎంపీలు అజ్మీరా సీతరాంనాయక్, పసునూరి దయాక ర్, పాలకుర్తి, పరకాల, మహబూబాబాద్ ఎమ్మెల్యేలు ఎర్రబెల్లి దయాకర్‌రావు, చల్లా ధర్మారెడ్డి, శంకర్‌నాయక్, ఉమ్మడి వరంగల్ జిల్లా జెడ్పీటీసీలు, ఎంపీపీలు పాల్గొన్నారు. ముందుగా 24గంటల కరంట్ సరఫరాపై జెడ్పీ చైర్‌పర్సన్ పద్మ సీఎం కేసీఆర్ అభినందనలు చెప్పడానికి తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా సభ్యులు విద్యుత్‌పై సుదీర్ఘంగా చర్చించారు. ఉమ్మడి రాష్ట్రంలో నాణ్యమైన విద్యుత్ లేక పంటలు ఎండిపోయి రైతులు అప్పుల పాలయ్యారని, సబ్‌స్టేషన్ల ఎదుట ధర్నా లు, రాస్తారోకో చేసిన సంఘటనలు గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రం ఇస్తే కరంట్ లేక తెలంగాణ అంధకారంగా మారుతుందని ఆనాటి ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను సభ్యులు గుర్తుచేస్తూ, తెలంగాణ రాష్ట్రంలో మూడున్నరేళ్ల పాలనలోనే విద్యుత్ సమస్యలు లేకుండా రైతులకు 24 గంటల నాణ్యమైన ఉచిత కరెంటు ఇచ్చిన ఘనత దేశంలోనే సీఎం కేసీఆర్‌కు దక్కిందని ఆనందాన్ని వ్యక్తం చేశారు. సీఎం కేసీఆర్‌కు ధన్యవాదాలు తెలియజేస్తూ డిప్యూటీ సీఎం కడియం శ్రీహ రి సభ్యుల ఏకగ్రీవ తీర్మానాన్ని ఆమోదించారు.

గొర్రెలను రీసైక్లింగ్ చేస్తే కఠిన చర్యలు

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా గొల్లకురుమలకు ఉపాధి కల్పించడానికి గొర్రె ల పంపిణీ యూనిట్‌కు రూ.1.25 లక్షలు అందజేస్తోందని డిప్యూటీ సీఎం అన్నారు. అక్కడకక్కడా రీసైక్లింగ్ చేస్తున్న ఘటనలు చోటు చేసుకున్నాయని, ఈ విషయం పశుసంవర్ధక శాఖాధికారులు బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కలెక్టర్లు రెగ్యులర్‌గా మానిటరింగ్ చేసి రీసైక్లింగ్ జరకుండా చర్యలు చేపట్టాలని సూ చించారు. ఆరోగ్యంగా ఉన్న గొర్రెలను కొనుగోలు చేసేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని, వాటికి సంబంధించి జబ్బుల నివారణకు శ్రద్ధ తీసుకోవాలని డిప్యూ టీ సీఎం కడియం శ్రీహరి అధికారులను ఆదేశించారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో 2,602 చెరువులు, కుంటల్లో పదిన్నర కోట్ల చేపపిల్లలు పోశామని, వీటి ద్వారా మత్స్యకారులకు మార్చి, ఏప్రిల్‌నాటికి రూ. వెయ్యి కోట్లకుపైగా ఆదాయం రా నుందని పేర్కొన్నారు. ఈ విధంగా రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలు ఆర్థికంగా ఎదగడానికి చర్యలు తీసుకుందని డిప్యూటీసీఎం శ్రీహరి తెలిపారు.

విద్యుత్ ఉద్యోగులకు ప్రత్యేక అభినందనలు

24 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్‌ను అందిస్తున్న సీఎం కేసీఆర్‌కు, ప్రత్యే కంగా విద్యుత్ అధికారులకు డిప్యూటీ సీఎం కడియం శ్రీహరితోపాటు సభ్యులు అభినందనలు తెలిపారు. ప్రభుత్వ ప్రోత్సాహంతోపాటు ఉద్యోగుల కృషి మరిచి పోలేనిదన్నారు. ఈ సందర్భంగా విద్యుత్ అధికారులకు మూడు అంశాలపై ఆదేశా లు జారీ చేశారు. గ్రామాల్లో మిడిల్‌పోల్స్ లేకుండా ప్రమాదకరంగా ఉన్నాయని, ఇంటిపైనే తీగలు ఉండడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. అలాగే పెరిగిన విద్యుత్ వినియోగానికి అనుగుణంగా సిబ్బందిని కూడా పెంచుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఇందులో అనుభవం ఉన్నవారిని తీసుకోవాలని ఆదేశించారు. ఇప్పటికే జేఎల్‌ఎం నోటిఫికేషన్ ఇచ్చినట్లు చెప్పారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ లేతాకుల సంజీవరెడ్డి మాట్లాడుతూ ఆత్మకూరు మండలంలోని పెంచికలపేట, కేశవా పూర్, నీరుకుళ్ల గ్రామాలకు కలిపి ఉన్న ఈ స్కూల్‌ను వచ్చే విద్యాసంవత్సరం నుంచి ఇంగ్లిష్ మీడియంగా మార్చాలన్నారు. లింగాలఘన్‌పూర్ జెడ్పీటీసీ రంజిత్ రెడ్డి మాట్లాడుతూ మండలంలోని పెంబర్తి, నెల్లుట్ల గ్రామాల్లో మాజీ మంత్రి పొన్నాల లక్ష్య య్య కోడలు వైశాలి, అనుచరులు ప్రభుత్వ భూములను కబ్జా చేస్తున్నారని అన్నారు. వెంటనే వాటిపై సర్వే చేసి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఏటూరునాగారం జెడ్పీటీసీ వలియాబీ మాట్లాడుతూ మండలంలోని ప్రభుత్వ ఆస్పత్రుల్లో వైద్యులు అందుబాటులో ఉండి సేవలందించేందుకు ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.



పాల్గొన్న జెడ్పీటీసీలు, ఎంపీటీసీలు, వివిధ శాఖలకు చెందిన అధికారులు

18 కోట్ల ఈజీఎస్ నిధులకు ఆమోదం

జాతీయ ఉపాధి హామి పథకం ద్వారా మండల, జిల్లాపరిషత్ కోటా ద్వారా చేప ట్టనున్న రూ.18 కోట్ల సీసీ రోడ్డు పనులకు సమావేశంలో ఏకగ్రీవంగా ఆమోదించా రు. అలాగే ఉమ్మడి వరంగల్ జిల్లాలోని పంచాయతీరాజ్ శాఖకు చెందిన రోడ్లను ఆర్‌అండ్ బీ శాఖలో విలీనం చేస్తూ తీర్మానించారు. ఈ సమావేశంలో జెడ్పీ సీఈవో విజయగోపాల్, జనగాం జాయింట్ కలెక్టర్, టీఆర్‌ఎస్ ఫ్లోర్ లీడర్ సకినాల శోభన్, వైస్‌చైర్మన్ చెట్టుపల్లి మురళీధర్, విద్యుత్, వ్యవసాయ, పశుసంవర్ధకశాఖ, మత్స్య శాఖ, వైద్యారోగ్యం, విద్య, ఆర్‌అండ్‌బీ, డీఆర్డీవో శాఖలకు చెందిన ఉమ్మడి వరంగల్ జిల్లా ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

పారదర్శకంగా గొర్రెల పంపిణీ



రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గొర్రెల పంపిణీ కార్యక్రమం పారదర్శకంగా సాగుతోంది. ఎక్కడైనా జీవాలు అనారోగ్యం బారిన పడి చనిపోతే వెంటనే లబ్ధిదారులు ఫొటోలు తీసి ఇన్సూరెన్స్ పొందాలి. గొర్రెలు రోగాల బారిన పడకుండా పశుసంవర్ధకశాఖ వైద్యులు అందుబాటులో ఉండాలి.

- కలెక్టర్ ఆమ్రపాలి

సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు



సీఎం కేసీఆర్ రైతులకు 24 గంటల ఉచిత కరెంట్ ఇవ్వడం చాలా సంతోషంగా ఉంది. గతంలో కరంట్ సరిగ్గా రాక పంటలు ఎండిపోయి రైతులు అప్పుల పాల య్యేవారు. ఈ పరిస్థితులను అధిగమించడానికి ఎంతో సాహసోపేతంగా 24 గంట ల ఉచిత కరంట్ ఇస్తున్న సీఎం కేసీఆర్‌కు కాంగ్రెస్ పక్షాన కృతజ్ఞతలు.

- కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ ఎం వెంకన్న

- గూడెం నుంచి పార్లమెంటుకు చేరిన నినాదం
- రెండు దశాబ్దాల క్రితమే రాష్ట్ర పండుగగా గుర్తింపు
- జాతరపై సర్వ అధికారం ఆదివాసీలదే
- దేశంలో పదికోట్ల మంది గిరిజన జనాభా
- 705 తెగల ఆత్మగౌరవం ప్రతీకలు కానున్న సమ్మక్క సారలమ్మ



మేడారం జాతర

ములుగు, నమస్తే తెలంగాణ, జనవరి 06 : ఒకప్పుడు వన దేవతలుగా జనారణ్యాలకు దూరంగా అరణ్యంలో కొలువబడి ఆదివాసీల ఆత్మగౌరవ ప్రతీకలుగా పేరొందిన సమ్మక్క-సారలమ్మ దేవతలు ఇప్పుడు విశ్వవ్యాప్తంగా వెలుగొందుతున్నారు. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం దేశంలోని ఆదివాసీల ఆత్మగౌరవ ప్రతీకలుగా అమ్మవారి జాతరను ప్రకటించాల్సిన తరుణం ఆసన్నమైంది. ఒకప్పుడు గూడెం డిమాండ్‌గా ఉన్న మేడారం జాతరకు జాతీయ ఫెస్టివెల్ హోదా అనే అంశం ఇప్పుడు పార్లమెంట్‌కు చేరింది. ఇటీవల మహబూబాబాద్ ఎంపీ అజ్మీరా సీతారాంనాయక్ పార్లమెంట్‌లో మేడారం జాతరకు జాతీయ హోదా కల్పించాలని కోరారు. దీంతోపాటు రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపించింది. ఇటీవల రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయశాఖమంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రతినిధి బృందం కేంద్రం గిరిజన వ్యవహారాల మంత్రి ఓరంతోపాటు ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడును కలిసి జాతరకు ఆహ్వానిస్తూనే జాతీయ హోదా కల్పించాలని అందుకు కృషి చేయాలని కోరారు. దీంతో ఈ అంశం ఇప్పుడు కేంద్రం కోర్టులోకి చేరింది. రాష్ట్ర ప్రభుత్వం గట్టి పట్టుదలతో మేడారం జాతరకు జాతీయ హోదా కల్పించాలని ప్రయత్నిస్తోంది. దీనికి తోడు మేడారం జాతరకు యూనిస్కో గుర్తింపు కోసం కూడా కేంద్రానికి నిజామాబాద్ ఎంపీ కల్వకుంట్ల కవిత కోరారు. ఈ నేపథ్యంలో జాతీయ హోదా అంశం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. దక్షిణ భారత కుంభమేళగా భావిస్తున్న మేడారం సమ్మక్క సారలమ్మ జాతర ఎళ్లలు దాటి ఇప్పుడు ప్రపంచం దృష్టిని ఆకర్శిస్తోంది. ఇప్పటికే ఆరు రాష్ట్రాల నుంచి సుమారు కోటి మంది భక్తులు ఈ జాతరకు వచ్చి తల్లుల దర్శనం చేసుకుంటున్నారు. భక్తుల రాకను దృష్టిలో పెట్టుకుని రాష్ట్ర ప్రభుత్వం గత జాతర(2016) రూ.160కోట్లు ఈసారి జాతర ఏర్పాట్ల కోసం రూ.80కోట్లు కేటాయించి సౌకర్యాలు కల్పిస్తోంది. మన రాష్ట్రంతోపాటు ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, ఒరిస్సా, మహారాష్ట్ర , మధ్యప్రదేశ్, జార్ఖాండ్, కర్నాటక తదితర రాష్ట్రాల నుంచి లక్షలాదిగా భక్తులు మేడారానికి తరలివస్తారు. ఈ నేపథ్యంలోనే జాతీయ హోదా అనే అంశం దాదాపు దశాబ్ద క్రితమే తెరపైకి వచ్చింది. తెలంగాణ ఉద్యమ కాలంలో ఈ డిమాండ్ మరింత ఉధృతంగా సాగింది. 2014లో సమ్మక్క తల్లి వనం నుంచి జనంలోకి వచ్చిన రోజునే తెలంగాణ బిల్లు పార్లమెంట్ గడప తట్టింది. ఈ నేపథ్యంలో తెలంగాణ ఉద్యమానికి సమ్మక్క తల్లి జాతరకు విడదీయరాని అనుబంధం ఉంది.

రెండు దశాబ్దాల క్రితమే రాష్ట్ర పండుగగా గుర్తింపు

ఒకప్పుడు ఆదివాసీ గిరిజన తెగల్లో ముఖ్య భాగమైన కోయ ప్రజలు తమ ఆరాధ్య దైవాలుగా సమ్మక్క సారలమ్మలను భావించి వారి సంస్కృతీసాంప్రదాయాల ప్రకారం ప్రతి యేటా జాతరను నిర్వహించేవారు. గిరిజన సంస్కృతీసాంప్రదాయల ప్రకారం మాఘశుద్ధ పౌర్ణమి రోజు సమ్మక్క పండుగ జరుపుతారు. చందావారి వంశానికిచెందిన ఆడబిడ్డగా సమ్మక్క తల్లిని కొలుస్తారు. తొలుత సమ్మక్క జాతర తాడ్వాయి మండలంలోని బయ్యక్కపేట గ్రామంలో జరిగేదని, అయితే తరాలు మారిన కొద్దీ చందా వంశస్థుల్లో భేదాభిప్రాయాలు రావడంతో సమ్మక్క జాతరను, సారలమ్మ జాతరను కలిపి మేడారంలో సిద్ధబోయిన వంశస్థులు పూజారులుగా జాతర జరిపేవారు. కోయ గిరిజన జాతిలో దేశవ్యాప్తంగా ఏడుగొట్లు(గోత్రాలు) ఉంటా యి. ఈ గొట్ల ప్రాతిపదికనే బంధుత్వ, బాంధవ్యాలు ఆదివాసులల్లో ఉంటాయి. 1 నుంచి 7వరకు గల గొట్లల్లో 3వ గొట్టుకు చెందిన సిద్ధబోయిన వంశస్థులు జాతరను నిర్వహిస్తున్నారు. మిగతా దేవుళ్లు అయిన సారలమ్మ, గోవిందరాజు, పగిడిద్ద రాజులకు వేర్వేరు గొట్లలకు చెందిన కోయ వంశస్థులు తమ దైవాలుగా కొలుస్తారు. సమ్మక్క భర్త అయిన పగిడిద్దరాజుది 5వ గొట్టుకు చెందిన పెనక వంశస్థులు తమ ఆరాధ్యదైవంగా భావిస్తారు. ఇట్లా వివిధ కోయ వంశస్థుల ఆరాధ్య దైవాలుగా లేదా తెగ దైవాలుగా భావిస్తూ వారు మాత్రమే జరుపుకునే మేడారం సమ్మక్క-సారలమ్మ జాతర కాలక్రమేణా పెద్ద ఎత్తున జరుగుతూ వచ్చింది. భక్తుల సంఖ్య పెరుగడం, జాతర ఆదాయం కూడా పెరుగడం, అవసరాలు కూడా పెరుగడంతో 1996లో అప్పటి ఎన్‌టీఆర్ ప్రభుత్వం మేడారం సమ్మక్క సారలమ్మ జాతరను రాష్ట్ర పండుగా ప్రకటించింది. రెండు దశాబ్దాల తరువాత ఈ జాతరను జాతీయ పండుగగా చేయాలనే ప్రతిపాదనను రాష్ట్ర ప్రభుత్వం ముందుకు తీసుకెళ్లడంపై ఆదివాసీలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

జాతీయ పండుగ అయితే ఏమొస్తుంది..?

మేడారం జాతరను జాతీయ పండుగగా చేస్తే ఏమొస్తుందనే ప్రశ్న సహజంగానే ఉత్పన్నమవుతుంది. దేశంలోనే ఉత్తర, దక్షిణ భారతదేశాలలో దాదాపు 10కోట్ల మంది గిరిజన తెగల జనాభా ఉన్నట్లు లెక్కలు చెబుతున్నాయి. అంతేకాకుండా దేశవ్యాప్తంగా 705గిరిజన తెగలు ఆయా ప్రాంతాల్లో జీవనం సాగిస్తున్నట్లు చెబుతున్నారు. ఆదిమ తెగలైన గిరిజన తెగల సంస్కృతీసాంప్రదాయాలు కాపాడాల్సిన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఉంటుందని రాజ్యాంగం స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో జాతీయ పండుగగా సమ్మక్క ,సారలమ్మలను గుర్తించాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందని నిపుణులు చెబుతున్నారు. ఉత్తరాదిలో జరిగే కుంభమేళకు మాత్రమే జాతీయ హోదా కల్పించి దక్షణాది రాష్ట్రాలలో జరిగే అతిపెద్ద మహాజాతరగా పెరుగాంచిన మేడారానికి జాతీయ హోదా ఇవ్వకపోవడం వివక్ష కిందికే వస్తుందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. బీజేపీ రాష్ట్ర నాయకత్వం సైతం జాతీయ హోదా కోసం కేంద్రంపై ఒత్తిడి చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

సమ్మక్క తల్లి గురించి పార్లమెంట్‌లో ప్రస్తావించడం నా అదృష్టం



సమ్మక్క సారలమ్మల జాతరకు జాతీయ హోదా కల్పించాలని పార్లమెంట్‌లో ప్రస్తావించే అవకాశం రావడం నా పూర్వజన్మ సుకృతం. ఒకప్పుడు కాకతీయ యూనివర్సిటీ ప్రొఫెసర్‌గా, ఎన్‌ఎస్‌ఎస్ కోఆర్డినేటర్‌గా సమ్మక్క తల్లి గద్దెల వద్ద వలంటరీగా సేవలు చేసే అదృష్టం దక్కింది. ఇప్పుడు పార్లమెంట్‌లో మాట్లాడే అవకాశం కల్పించడానికి సమ్మక్క దయతోపాటు కేసీఆర్, ప్రజలకే ఆ క్రెడిట్ దక్కుతుంది. మేడారానికి జాతీయ హోదా అంశంలో కేంద్రం సానుకూలంగానే స్పందిస్తుందని భావిస్తున్నాను. రాష్ట్రం తరపున అన్ని రకాల ఒత్తిళ్లు చేస్తున్నాం. ఇప్పటికే అసెంబ్లీ సైతం ఏకగ్రీవంగా తీర్మానం చేసింది. కేంద్ర మంత్రులను సైతం కలిసాం. గిరిజన వ్యవహారాల మంత్రి ఓరంతోపాటు సాంస్కృతికశాఖమంత్రి మహేశ్‌వర్మను కూడా కలుస్తు న్నాం. సీఎం కేసీఆర్ కూడా ఈ విషయంపై మహేశ్‌వర్మతో చర్చించనున్నారు. కేంద్రం స్పందించే తీరును బ ట్టి తదుపరి కార్యాచరణ ఉంటుంది.

- ఎంపీ సీతారాంనాయక్

మెరుగైన రవాణా సేవలందించి సంస్థకు పేరుతేవాలి

తాడ్వాయి, జనవరి 06 : మేడారం సమ్మక్క-సారలమ్మల మహా జాతర సందర్భంగా అమ్మవార్ల దర్శనానికి వచ్చే భక్తులకు మెరుగైన రవాణా సౌకర్యం అందించి తెలంగాణా రోడ్డు రవాణా సంస్థకు మంచి పేరు తీసుకురావాలని ఆర్టీసీ ఈడీ సత్యనారాయణ సూచించారు. శనివారం మేడారంలోని ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో తెలంగాణలోని ఆర్‌ఎంలు, బస్ డిపోల మేనేజర్లతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతరలో విధులు నిర్వహించే డ్రైవర్లను అనుభవం ఉన్నవారినే విధుల్లోకి తీసుకోవాలని అన్నారు. బస్సులు మధ్యలో ఆగకుండా ఉండేందుకు చర్యలు చేపట్టడంతోపాటు కండీషన్‌లో లేని బస్సులను జాతరలో వినియోగించవద్దని, ఒకవేళ ఏదైనా కారణంతో బస్సు రోడ్డుపై నిలిస్తే వెంటనే అడవిలోకి బస్సును తరలించి ట్రాఫిక్ సమస్యలు రాకుండా చేపట్టాలని అన్నారు. గతంలో ఏ జిల్లా బస్సు ఆ జిల్లాకు మాత్రమే వెళ్లేదని, ఈసారి జాతరలో భక్తుల రద్దీని బట్టి ఏ జిల్లా బస్సైనా మరో జిల్లాకు వెళ్లేలా చర్యలు చేపట్టామని తెలిపారు. భక్తులు తిరుగు ప్రయాణంలో ఇబ్బందులు పడకుండా ప్రతి జిల్లాకు ఒక బూత్‌ను ఏర్పాటు చేశామని, భక్తులు ఎక్కువ శ్రమ లేకుండానే వారి గమ్యస్థానాలకు చేరుకునేలా ఏర్పాట్లు చేశామని అన్నారు. మొత్తం క్యూలైన్లలో బూత్‌లు ఏర్పాటు చేశామని, ట్రాఫిక్ రద్దీని బట్టి బస్సులు నడుపుతామని తెలిపారు. జాతరకు వచ్చే భక్తులను గమ్యస్థానాలకు చేరవేసేందుకు సరిపడా క్యూలైన్లను ఏర్పాటు చేశామని, ఒక పాయింట్ వద్ద బస్సులు లేకుంటే పక్కనే ఖాళీగా ఉన్న మరో డిపోకు చెందిన బస్సులో ప్రయాణికులను ఎక్కించి పంపాలని సూచించారు. జాతర సమయంలో కమ్యూనికేషన్ ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు వైర్‌లెస్ సెట్లు అందుబాటులో ఉంటాయని, అదనంగా వైఫై సేవలు అందుబాటులోకి తెస్తామని తెలిపారు. అన్ని డిపోల సిబ్బంది సహకారం అందించుకుంటూ జాతర భక్తులకు ఇబ్బందులు కలుగకుండా చూడాలని అన్నారు. కార్యక్రమంలో ఆర్‌ఎం సూర్యకిరణ్‌తోపాటు పలు జిల్లాల డీఎంలు ఉన్నారు.



మాట్లాడుతున్న ఈడి సత్యనారాయణ

ఉచిత విద్యుత్ భేష్



అధికారులు అంకిత భావంతో పనిచేయాలి

సీఎం కేసీఆర్ రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలనే లక్ష్యంతో అనేక సంక్షేమ, అభివృద్ధి పథకాలు అమలులోకి తీసుకువచ్చారు. రైతు కష్టాలు తెలిసిన రైతుగా సీఎం కేసీఆర్ రైతులకు అండగా నిలిచారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను క్షేత్రస్థాయిలో అర్హులైన లబ్ధిదారులకు అందేలా అధికారులు అంకిత భావంతో పనిచేయాలి. ఈ విద్యా సంవత్సరంలో 10వ తరగతిలో వంద శాతం ఫలితాలు రావడానికి ఉమ్మడి వరంగల్ జిల్లా విద్యాశాఖాధికారులు, ఉపాధ్యాయులు కృషి చేయాలి. ప్రభుత్వ ఆస్పత్రుల్లో పనిచేసే వైద్యులు, సిబ్బంది రోగులకు అందుబాటులో ఉండి మెరుగైన సేవ లందించాలి. ఏమైనా సమస్యలు ఉంటే కలెక్టర్లకు, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకురావాలి.

-జెడ్పీ చైర్‌పర్సన్ గద్దల పద్మ



కరంట్ అడిగితే కాల్చిచంపారు..

ఉమ్మడి రాష్ట్రంలో రైతులు పంటలకు కరెంట్ ఇవ్వాలని అడిగితే అప్పటి ప్రభుత్వం రైతులను కాల్చి చంపింది. తెలంగాణ రాష్ట్రంలో రైతులు సుభిక్షంగా ఉండాలనే ఉద్దేశంతో సీఎం కేసీఆర్ వారికి అండగా నిలుస్తున్నారు. దీనదయాళ్‌నగర్ స్కీం ద్వారా ఎస్సీ, ఎస్టీల కాలనీలోని ఇళ్లకు రూ.125కే మీటర్ ఇవ్వడానికి సీఎం కేసీఆర్ రూ.70 కోట్లు మంజూరు చేశారు. అధికారులు వెంటనే ప్రతి ఇంటికి మీటర్ ఇవ్వాలి. పార్లమెంట్ అతితాగా ప్రభుత్వం గ్రా ప్రభుత్వ గొత్తులను మార్కెట్ల గొర్రెల ఆదాయాలను ఆధారంగా చేసుకొని ప్రభుత్వం విమర్శించడం తగదు.

-సీతారాంనాయక్, మహబూబాబాద్ ఎంపీ



మన పథకాలపై ఢిల్లీలో చర్చ జరుగుతోంది

దేశంలో 29వ రాష్ట్రంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ మూడున్నరేళ్ల పాలనలో అనేక సంక్షేమ పథకాలు అమలులోకి తీసుకువచ్చారు. మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, 24 గంటల ఉచిత కరంట్ వంటి అనేక పథకాలపై ఢిల్లీ లో చర్చ జరుగుతోంది. దేశంలోని అనేక రాష్ట్రాలు అభివృద్ధిపై మనవైపు చూస్తున్నాయి. నీళ్లు, నిధులు లక్ష్యంతో 2001లో సీఎం కేసీఆర్ ప్రారంభించిన టీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చిన కొద్దికాలంలోనే దేశంలోనే అగ్రగామిగా నిలిచింది.

-పసునూరి దయాకర్, వరంగల్ ఎంపీ



మే 15లోగా రైతులకు పెట్టుబడి

రాష్ట్ర ప్రభుత్వం మే 15లోగా ఒక్క సీజన్ పంటకు ఎకరానికి రూ.4 వేల చొప్పున నేరుగా రైతులకు అందించనుంది. రైతుల కష్టాలు తెలిసిన సీఎం కేసీఆర్ వ్యవసాయ రంగాన్ని లాభసాటిగా తీర్చిదిద్దడానికి అనేక సంస్కరణలు చేపట్టారు. రైతుల కోసం సీఎం కేసీఆర్ అనేక కార్యక్రమాలు చేపట్టారు. ఎన్నికల మెనిఫెస్టోలో చైర్మన్ ఉన్న క్రమంలో 24 గంటల ఉచిత కరంట్ సాధించుకోవడమనేది చాలా గొప్ప విషయం. తెలంగాణ వస్తే కరంట్ సమస్య ఉంటుందని, అప్పటి ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్ వెకిలిగా మాట్లాడారు. సీఎం కేసీఆర్ అసాధ్యాన్ని సుసాధ్యం చేశారు.

-బోడకుంటి వెంకటేశ్వర్లు, ఎమ్మెల్సీ



సీఎం కేసీఆర్ ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారు

ఎన్నికల మెనిఫెస్టోలో 24 గంటల విద్యుత్ కరెంట్ ఇస్తామని సీఎం కేసీఆర్ చెప్పి న మాట నిలబెట్టుకున్నారు. తాను పదేళ్లలో ప్రతిపక్షంలో ఉన్నాను. రైతులు కరంట్ సమస్యతో అనేక ఇబ్బందులు పడేవారు. పంట పొలాలకు కనీసం 6 గంటలు కూడా వచ్చేది కాదు. ఇటువంటి పరిస్థితుల నుంచి సీఎం కేసీఆర్ రైతులకు ఏకంగా 24 గంటల కరెంట్ ఇవ్వడమనేది గొప్ప విషయం. కరంట్ విషయంలో కాకుండా సాగు నీరు రంగంలో కూడా సీఎం కేసీఆర్ అత్యంత సాహసోపేత నిర్ణయం తీసు కుంటున్నారు. దేవాదుల, ఎస్సారెస్పీ, కొత్తగా కాళేశ్వరం ప్రాజెక్టుతో ఉమ్మడి వరం గల్‌లో 360 రోజులపాటు నీరందనుంది. సీఎం కేసీఆర్ తీసుకున్న కరంట్, సాగు నీరు వంటిరంగాల నిర్ణయాలపై పార్టీలకతీతంగా హర్షించాలి. ప్రభుత్వమే రైతులకు మద్దతు ధర కల్పిస్తూ పంట ఉత్పత్తులను కొనుగోలు చేయడం సంతోషం.

-ఎర్రబెల్లి దయాకర్‌రావు, పాలకుర్తి ఎమ్మెల్యే



ఆటోమెటిక్ స్టార్టర్లను తొలగించాలి

సీఎం కేసీఆర్ వ్యవసాయాన్ని లాభసాటిగా తీర్చిదిద్దారు. 12 గంటలు ఉన్న కరంట్‌ను 24 గంటలకు తీసుకువచ్చారు. రైతులు ఆటోమెటిక్ స్టార్టర్లను తొల గించుకోవాలి. వాటిపై అధికారులు శ్రద్ధ చూపాలి. మహమూబాబాద్ నియోజకవ ర్గంలో ఇళ్లకు ఆనుకుని ఉన్న కరెంట్ తీగల వల్ల చాలా మంది చనిపోతున్నారు. విద్యుత్ అధికారులు వాటిని వెంటనే తొలగించాలి. పేద ఇళ్లకు రూ.125 కరెంట్ మీటర్లు బిగించాలి.

-శంకర్‌నాయక్, మహబూబాబాద్ ఎమ్మెల్యే



రైతులు కష్టాలు తీరాయి

దేశంలో ఎక్కడాలేనివిధంగా సీఎం కేసీఆర్ కరంట్ ఇస్తున్నారు. ఆనాటి ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్ తెలంగాణ ఇస్తే అంధకారమన్నారు. గత ప్రభుత్వాల పాలనలో రైతులు రోడ్డెక్కి ధర్నాలు, రాస్తారోకోలు చేశారు. ఇప్పుడు సీఎం కేసీఆర్ 24 గంటల ఉచిత కరెంట్ ఇస్తున్నారు. రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

-ఎంపీపీ మార్నేని రవీందర్‌రావు



జెడ్పీ సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి

- 24గంటల కరంట్ ఇచ్చి సీఎం కేసీఆర్ చరిత్రను సృష్టించారు
- జెడ్పీ సర్వసభ్య సమావేశంలో
- సీఎంకు ఏకగ్రీవ ధన్యవాదాలు
- అభివృద్ధిలో తెలంగాణ రాష్ట్రం అగ్రగామి
- అర్హులకే సంక్షేమ, అభివృద్ధి పథకాలు చెందాలి
- డిప్యూటీ సీఎం కడియం

కూలి పనిచేసిన..!

తనకు వ్యవసాయం లేనప్పటికీ కూలీగా వ్యవసాయం చేసిన అనుభవం ఉందని డిప్యూటీ సీఎం పేర్కొన్నారు. ఖానాపూర్ ఎంపీపీ రైతు సమన్వయ సమితిలను ఉద్దేశిస్తూ ఈ కమిటీలో కొంత మందికి డీఏపీ, యూరియా అంటే తెలియదని అన డంతో వెంటనే స్పందించిన డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి రైతు సమన్వయ సమితిలో అందరూ రైతులే ఉన్నారు. తనకు వ్యవసాయం లేకున్నా కూలి పనిచేసిన అనుభవం ఉందని బదులివ్వడంలో నవ్వులు విరిశాయి. వ్యవసాయ పనిముట్లు, ట్రాక్టర్లు అర్హులైనవారికే అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలి. సంక్షేమ, అభివృద్ధి పథకాలు అసలైన లబ్ధిదారులు చెందాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని, ఆ దిశగా అధికారులు పనిచేయాలని డిప్యూటీ సీఎం సూచించారు.

సుబేదారి/రెడ్డికాలనీ, జనవరి06: సీఎం కేసీఆర్ సాహసోపేతంగా నూతన సంవ త్సరం నుంచి రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ అందించడంపై రాజకీయ పార్టీ లకతీతంగా జిల్లా పరిషత్ పాలకమండలి సభ్యులు హర్షధ్వానాలతో సీఎం కేసీఆర్‌కు ఏకగ్రీవంగా కృతజ్ఞతలు తెలిపారు. జెడ్పీ చైర్‌పర్సన్ గద్దల పద్మ అధ్యక్షతన శనివారం జిల్లా పరిషత్ సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి హాజరయ్యారు. ఈ సమావేశంలో విద్యుత్, పశుసంవర్ధక, వ్యవసాయం, వైద్యఆరోగ్యం, విద్య, ఆర్‌అండ్‌బీ, డీఆర్‌డీవో, తదితర శాఖలపై చర్చించారు. ఈ సమావేశానికి వరంగల్ అర్బన్, రూరల్ జిల్లాల కలెక్టర్ ఆమ్రపాలి, మహబుబాబాద్, వరంగల్ ఎంపీలు అజ్మీరా సీతరాంనాయక్, పసునూరి దయాకర్, పాలకుర్తి, పరకాల, మహబూబాబాద్ ఎమ్మెల్యేలు ఎర్రబెల్లి దయాకర్‌రావు, చల్లా ధర్మారెడ్డి, శంకర్‌నాయక్, ఉమ్మడి వరంగల్ జిల్లా జెడ్పీటీసీలు, ఎంపీపీలు పాల్గొన్నారు. ముందుగా 24గంటల కరంట్ సరఫరాపై జెడ్పీ చైర్‌పర్సన్ పద్మ సీఎం కేసీఆర్ అభినందనలు చెప్పడానికి తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా సభ్యులు విద్యుత్‌పై సుదీర్ఘంగా చర్చించారు. ఉమ్మడి రాష్ట్రంలో నాణ్యమైన విద్యుత్ లేక పంటలు ఎండిపోయి రైతులు అప్పుల పాలయ్యారని, సబ్‌స్టేషన్ల ఎదుట ధర్నా లు, రాస్తారోకో చేసిన సంఘటనలు గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రం ఇస్తే కరంట్ లేక తెలంగాణ అంధకారంగా మారుతుందని ఆనాటి ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను సభ్యులు గుర్తుచేస్తూ, తెలంగాణ రాష్ట్రంలో మూడున్నరేళ్ల పాలనలోనే విద్యుత్ సమస్యలు లేకుండా రైతులకు 24 గంటల నాణ్యమైన ఉచిత కరెంటు ఇచ్చిన ఘనత దేశంలోనే సీఎం కేసీఆర్‌కు దక్కిందని ఆనందాన్ని వ్యక్తం చేశారు. సీఎం కేసీఆర్‌కు ధన్యవాదాలు తెలియజేస్తూ డిప్యూటీ సీఎం కడియం శ్రీహ రి సభ్యుల ఏకగ్రీవ తీర్మానాన్ని ఆమోదించారు.

గొర్రెలను రీసైక్లింగ్ చేస్తే కఠిన చర్యలు

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా గొల్లకురుమలకు ఉపాధి కల్పించడానికి గొర్రె ల పంపిణీ యూనిట్‌కు రూ.1.25 లక్షలు అందజేస్తోందని డిప్యూటీ సీఎం అన్నారు. అక్కడకక్కడా రీసైక్లింగ్ చేస్తున్న ఘటనలు చోటు చేసుకున్నాయని, ఈ విషయం పశుసంవర్ధక శాఖాధికారులు బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కలెక్టర్లు రెగ్యులర్‌గా మానిటరింగ్ చేసి రీసైక్లింగ్ జరకుండా చర్యలు చేపట్టాలని సూ చించారు. ఆరోగ్యంగా ఉన్న గొర్రెలను కొనుగోలు చేసేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని, వాటికి సంబంధించి జబ్బుల నివారణకు శ్రద్ధ తీసుకోవాలని డిప్యూ టీ సీఎం కడియం శ్రీహరి అధికారులను ఆదేశించారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో 2,602 చెరువులు, కుంటల్లో పదిన్నర కోట్ల చేపపిల్లలు పోశామని, వీటి ద్వారా మత్స్యకారులకు మార్చి, ఏప్రిల్‌నాటికి రూ. వెయ్యి కోట్లకుపైగా ఆదాయం రా నుందని పేర్కొన్నారు. ఈ విధంగా రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలు ఆర్థికంగా ఎదగడానికి చర్యలు తీసుకుందని డిప్యూటీసీఎం శ్రీహరి తెలిపారు.



పాల్గొన్న జెడ్పీటీసీలు, ఎంపీటీసీలు, వివిధ శాఖలకు చెందిన అధికారులు

విద్యుత్ ఉద్యోగులకు ప్రత్యేక అభినందనలు

24 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్‌ను అందిస్తున్న సీఎం కేసీఆర్‌కు, ప్రత్యే కంగా విద్యుత్ అధికారులకు డిప్యూటీ సీఎం కడియం శ్రీహరితోపాటు సభ్యులు అభినందనలు తెలిపారు. ప్రభుత్వ ప్రోత్సాహంతోపాటు ఉద్యోగుల కృషి మరిచి పోలేనిదన్నారు. ఈ సందర్భంగా విద్యుత్ అధికారులకు మూడు అంశాలపై ఆదేశా లు జారీ చేశారు. గ్రామాల్లో మిడిల్‌పోల్స్ లేకుండా ప్రమాదకరంగా ఉన్నాయని, ఇంటిపైనే తీగలు ఉండడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. అలాగే పెరిగిన విద్యుత్ వినియోగానికి అనుగుణంగా సిబ్బందిని కూడా పెంచుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఇందులో అనుభవం ఉన్నవారిని తీసుకోవాలని ఆదేశించారు. ఇప్పటికే జేఎల్‌ఎం నోటిఫికేషన్ ఇచ్చినట్లు చెప్పారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ లేతాకుల సంజీవరెడ్డి మాట్లాడుతూ ఆత్మకూరు మండలంలోని పెంచికలపేట, కేశవా పూర్, నీరుకుళ్ల గ్రామాలకు కలిపి ఉన్న ఈ స్కూల్‌ను వచ్చే విద్యాసంవత్సరం నుంచి ఇంగ్లిష్ మీడియంగా మార్చాలన్నారు. లింగాలఘన్‌పూర్ జెడ్పీటీసీ రంజిత్ రెడ్డి మాట్లాడుతూ మండలంలోని పెంబర్తి, నెల్లుట్ల గ్రామాల్లో మాజీ మంత్రి పొన్నాల లక్ష్య య్య కోడలు వైశాలి, అనుచరులు ప్రభుత్వ భూములను కబ్జా చేస్తున్నారని అన్నారు. వెంటనే వాటిపై సర్వే చేసి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఏటూరునాగారం జెడ్పీటీసీ వలియాబీ మాట్లాడుతూ మండలంలోని ప్రభుత్వ ఆస్పత్రుల్లో వైద్యులు అందుబాటులో ఉండి సేవలందించేందుకు ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.

సీఎం కేసీఆర్ చరిత్ర సృష్టించారు

- డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి

ఉమ్మడి రాష్ట్రంలో కరెంట్ కోసం ధర్నాలు, రాస్తారోకోలు చేసి ఇదే జడ్పీ, అసెంబ్లీ వద్ద ఎండిపోయిన పంటలతో నిరసన వ్యక్తం చేసిన ఆనాటి రోజులను డిప్యూటీ సీఎం గుర్తుచేశారు. సీఎం కేసీఆర్ నూతన సంవత్సరం నుంచి రాష్ట్రంలో ఉన్న 23 వేల పంపుసెట్లకు 24 గంటలు నాణ్యమైన ఉచిత విద్యుత్‌ను అందించి దేశంలోనే చరిత్రను సృష్టించారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడి నుంచి ఎక్కడికి ప్రయాణం చేశారనడానికి నిదర్శనం విద్యుత్ రంగమేనని, ఇది సీఎం కేసీఆర్ పాలనకు గీటురాయన్నారు. వ్యవసాయ రంగాన్ని లాభసాటిగా తీసుకునేందుకు సీఎం కేసీఆర్ విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చారని పేర్కొన్నారు. రాష్ట్రంలోని 35 లక్షల రైతులకు నాలుగు విడతలుగా రూ. 16 వేల కోట్ల రుణ మాఫీ చేశారని అన్నారు. అంతేకాకుండా రైతులు అప్పుల బారిన పడకుండా పంట పెట్టుబడి కోసం ఈ ఏ డాది నుంచి ఎకరానికి రూ.8 వేలు ఇవ్వడానికి ప్రణాళికలు రూపొందిస్తున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం మద్దుతు ధర ప్రకటించినా పంట ఉత్పత్తులను ప్రభుత్వ మే కొనుగోలు చేసేవిధంగా సీఎం కేసీఆర్ దేశంలోనే మొదటిసారిగా నిర్ణయం తీసు కున్నారన్నారు. వ్యవసాయ రంగంతోపాటు అనేక సంక్షేమ, అభివృద్ధి రంగంలో దేశమొత్తం రాష్ట్రం వైపే చూస్తోందని డిప్యూటీ సీఎం చెప్పారు. ఆటోమెటిక్ స్టార్టర్ల వల్ల భూగర్భ జలాలు అడుగంటిపోవడంతోపాటు విద్యుత్ వినియోగం కూడా వృథా అవుతోందని అన్నారు. ఈ విషయంలో రైతులు సమదృష్టితో ఆలోచించి వా టిని తొలగించాలని డిప్యూటీ సీఎం రైతులకు సూచించారు. ఉమ్మడి వరంగల్ జిల్లా లోని ఇళ్లను ఆనుకుని ఉన్న విద్యుత్ తీగలను వెంటనే అధికారులు సరిచేయాలని, అవసరమున్న చోటు మిడిల్‌పోల్స్‌ను వేయాలని ఆదేశించారు.

18 కోట్ల ఈజీఎస్ నిధులకు ఆమోదం

జాతీయ ఉపాధి హామి పథకం ద్వారా మండల, జిల్లాపరిషత్ కోటా ద్వారా చేప ట్టనున్న రూ.18 కోట్ల సీసీ రోడ్డు పనులకు సమావేశంలో ఏకగ్రీవంగా ఆమోదించా రు. అలాగే ఉమ్మడి వరంగల్ జిల్లాలోని పంచాయతీరాజ్ శాఖకు చెందిన రోడ్లను ఆర్‌అండ్ బీ శాఖలో విలీనం చేస్తూ తీర్మానించారు. ఈ సమావేశంలో జెడ్పీ సీఈవో విజయగోపాల్, జనగాం జాయింట్ కలెక్టర్, టీఆర్‌ఎస్ ఫ్లోర్ లీడర్ సకినాల శోభన్, వైస్‌చైర్మన్ చెట్టుపల్లి మురళీధర్, విద్యుత్, వ్యవసాయ, పశుసంవర్ధకశాఖ, మత్స్య శాఖ, వైద్యారోగ్యం, విద్య, ఆర్‌అండ్‌బీ, డీఆర్డీవో శాఖలకు చెందిన ఉమ్మడి వరంగల్ జిల్లా ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

పారదర్శకంగా గొర్రెల పంపిణీ

రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన గొర్రెల పంపిణీ కార్యక్రమం పారదర్శకంగా సాగుతోంది. ఎక్కడైనా జీవాలు అనారోగ్యం బారిన పడి చనిపోతే వెంటనే లబ్ధిదారులు ఫొటోలు తీసి ఇన్సూరెన్స్ పొందాలి. గొర్రెలు రోగాల బారిన పడకుండా పశుసంవర్ధకశాఖ వైద్యులు అందుబాటులో ఉండాలి.

- కలెక్టర్ ఆమ్రపాలి



సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు

సీఎం కేసీఆర్ రైతులకు 24 గంటల ఉచిత కరెంట్ ఇవ్వడం చాలా సంతోషంగా ఉంది. గతంలో కరంట్ సరిగ్గా రాక పంటలు ఎండిపోయి రైతులు అప్పుల పాల య్యేవారు. ఈ పరిస్థితులను అధిగమించడానికి ఎంతో సాహసోపేతంగా 24 గంట ల ఉచిత కరంట్ ఇస్తున్న సీఎం కేసీఆర్‌కు కాంగ్రెస్ పక్షాన కృతజ్ఞతలు.

- కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ ఎం వెంకన్న



- గూడెం నుంచి పార్లమెంట్‌కు చేరిన నినాదం
- రెండు దశాబ్దాల క్రితమే రాష్ట్ర పండుగగా గుర్తింపు
- జాతరపై సర్వ అధికారం ఆదివాసీలదే
- దేశంలో పదికోట్ల మంది గిరిజన జనాభా
- 705 తెగల ఆత్మగౌరవం ప్రతీకలు కానున్న సమ్మక్క సారలమ్మ



31 జనవరి-03 ఫిబ్రవరి 2018

జాతీయ పండుగగా మేడారం జాతర

ములుగు, నమస్తే తెలంగాణ, జనవరి 06 : ఒకప్పుడు వన దేవతలుగా జనారణ్యాలకు దూరంగా అరణ్యంలో కొలువబడి ఆదివాసీల ఆత్మగౌరవ ప్రతీకలుగా పేరొందిన సమ్మక్క-సారలమ్మ దేవతలు ఇప్పుడు విశ్వవ్యాప్తంగా వెలుగొందుతున్నారు. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం దేశంలోని ఆదివాసీల ఆత్మగౌరవ ప్రతీకలుగా అమ్మవారి జాతరను ప్రకటించాల్సిన తరుణం ఆసన్నమైంది. ఒకప్పుడు గూడెం డిమాండ్‌గా ఉన్న మేడారం జాతరకు జాతీయ ఫెస్టివెల్ హోదా అనే అంశం ఇప్పుడు పార్లమెంట్‌కు చేరింది. ఇటీవల మహబూబాబాద్ ఎంపీ అజ్మీరా సీతారాంనాయక్ పార్లమెంట్‌లో మేడారం జాతరకు జాతీయ హోదా కల్పించాలని కోరారు. దీంతోపాటు రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపించింది. ఇటీవల రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయశాఖమంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రతినిధి బృందం కేంద్రం గిరిజన వ్యవహారాల మంత్రి ఓరంతోపాటు ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడును కలిసి జాతరకు ఆహ్వానిస్తూనే జాతీయ హోదా కల్పించాలని అందుకు కృషి చేయాలని కోరారు. దీంతో ఈ అంశం ఇప్పుడు కేంద్రం కోర్టులోకి చేరింది. రాష్ట్ర ప్రభుత్వం గట్టి పట్టుదలతో మేడారం జాతరకు జాతీయ హోదా కల్పించాలని ప్రయత్నిస్తోంది. దీనికి తోడు మేడారం జాతరకు యూనిస్కో గుర్తింపు కోసం కూడా కేంద్రానికి నిజామాబాద్ ఎంపీ కల్వకుంట్ల కవిత కోరారు. ఈ నేపథ్యంలో జాతీయ హోదా అంశం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. దక్షిణ భారత కుంభమేళగా భావిస్తున్న మేడారం సమ్మక్క సారలమ్మ జాతర ఎళ్లలు దాటి ఇప్పుడు ప్రపంచం దృష్టిని ఆకర్శిస్తోంది. ఇప్పటికే ఆరు రాష్ట్రాల నుంచి సుమారు కోటి మంది భక్తులు ఈ జాతరకు వచ్చి తల్లుల దర్శనం చేసుకుంటున్నారు. భక్తుల రాకను దృష్టిలో పెట్టుకుని రాష్ట్ర ప్రభుత్వం గత జాతర(2016) రూ.160కోట్లు ఈసారి జాతర ఏర్పాట్ల కోసం రూ.80కోట్లు కేటాయించి సౌకర్యాలు కల్పిస్తోంది. మన రాష్ట్రంతోపాటు ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, ఒరిస్సా, మహారాష్ట్ర , మధ్యప్రదేశ్, జార్ఖాండ్, కర్నాటక తదితర రాష్ట్రాల నుంచి లక్షలాదిగా భక్తులు మేడారానికి తరలివస్తారు. ఈ నేపథ్యంలోనే జాతీయ హోదా అనే అంశం దాదాపు దశాబ్ద క్రితమే తెరపైకి వచ్చింది. తెలంగాణ ఉద్యమ కాలంలో ఈ డిమాండ్ మరింత ఉధృతంగా సాగింది. 2014లో సమ్మక్క తల్లి వనం నుంచి జనంలోకి వచ్చిన రోజునే తెలంగాణ బిల్లు పార్లమెంట్ గడప తట్టింది. ఈ నేపథ్యంలో తెలంగాణ ఉద్యమానికి సమ్మక్క తల్లి జాతరకు విడదీయరాని అనుబంధం ఉంది.

రెండు దశాబ్దాల క్రితమే రాష్ట్ర పండుగగా గుర్తింపు

ఒకప్పుడు ఆదివాసీ గిరిజన తెగల్లో ముఖ్య భాగమైన కోయ ప్రజలు తమ ఆరాధ్య దైవాలుగా సమ్మక్క సారలమ్మలను భావించి వారి సంస్కృతీసాంప్రదాయాల ప్రకారం ప్రతి యేటా జాతరను నిర్వహించేవారు. గిరిజన సంస్కృతీసాంప్రదాయల ప్రకారం మాఘశుద్ధ పౌర్ణమి రోజు సమ్మక్క పండుగ జరుపుతారు. చందావారి వంశానికిచెందిన ఆడబిడ్డగా సమ్మక్క తల్లిని కొలుస్తారు. తొలుత సమ్మక్క జాతర తాడ్వాయి మండలంలోని బయ్యక్కపేట గ్రామంలో జరిగేదని, అయితే తరాలు మారిన కొద్దీ చందా వంశస్థుల్లో భేదాభిప్రాయాలు రావడంతో సమ్మక్క జాతరను, సారలమ్మ జాతరను కలిపి మేడారంలో సిద్ధబోయిన వంశస్థులు పూజారులుగా జాతర జరిపేవారు. కోయ గిరిజన జాతిలో దేశవ్యాప్తంగా ఏడుగొట్లు(గోత్రాలు) ఉంటా యి. ఈ గొట్ల ప్రాతిపదికనే బంధుత్వ, బాంధవ్యాలు ఆదివాసులల్లో ఉంటాయి. 1 నుంచి 7వరకు గల గొట్లల్లో 3వ గొట్టుకు చెందిన సిద్ధబోయిన వంశస్థులు జాతరను నిర్వహిస్తున్నారు. మిగతా దేవుళ్లు అయిన సారలమ్మ, గోవిందరాజు, పగిడిద్ద రాజులకు వేర్వేరు గొట్లకు చెందిన కోయ వంశస్థులు తమ దైవాలుగా కొలుస్తారు. సమ్మక్క భర్త అయిన పగిడిద్దరాజుది 5వ గొట్టుకు చెందిన పెనక వంశస్థులు తమ ఆరాధ్యదైవంగా భావిస్తారు. ఇట్లా వివిధ కోయ వంశస్థుల ఆరాధ్య దైవాలుగా లేదా తెగ దైవాలుగా భావిస్తూ వారు మాత్రమే జరుపుకునే మేడారం సమ్మక్క-సారలమ్మ జాతర కాలక్రమేణా పెద్ద ఎత్తున జరుగుతూ వచ్చింది. భక్తుల సంఖ్య పెరుగడం, జాతర ఆదాయం కూడా పెరుగడం, అవసరాలు కూడా పెరుగడంతో 1996లో అప్పటి ఎన్‌టీఆర్ ప్రభుత్వం మేడారం సమ్మక్క సారలమ్మ జాతరను రాష్ట్ర పండుగగా ప్రకటించింది. రెండు దశాబ్దాల తరువాత ఈ జాతరను జాతీయ పండుగగా చేయాలనే ప్రతిపాదనను రాష్ట్ర ప్రభుత్వం ముందుకు తీసుకెళ్లడంపై ఆదివాసీలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

జాతీయ పండుగ అయితే ఏమొస్తుంది..?

మేడారం జాతరను జాతీయ పండుగగా చేస్తే ఏమొస్తుందనే ప్రశ్న సహజంగానే ఉత్పన్నమవుతుంది. దేశంలోనే ఉత్తర, దక్షిణ భారతదేశాలలో దాదాపు 10కోట్ల మంది గిరిజన తెగల జనాభా ఉన్నట్లు లెక్కలు చెబుతున్నాయి. అంతేకాకుండా దేశవ్యాప్తంగా 705గిరిజన తెగలు ఆయా ప్రాంతాల్లో జీవనం సాగిస్తున్నట్లు చెబుతున్నారు. ఆదిమ తెగలైన గిరిజన తెగల సంస్కృతీసాంప్రదాయాలు కాపాడాల్సిన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఉంటుందని రాజ్యాంగం స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో జాతీయ పండుగగా సమ్మక్క ,సారలమ్మలను గుర్తించాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందని నిపుణులు చెబుతున్నారు. ఉత్తరాదిలో జరిగే కుంభమేళకు మాత్రమే జాతీయ హోదా కల్పించి దక్షణాది రాష్ట్రాలలో జరిగే అతిపెద్ద మహాజాతరగా పెరుగాంచిన మేడారానికి జాతీయ హోదా ఇవ్వకపోవడం వివక్ష కిందికే వస్తుందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. బీజేపీ రాష్ట్ర నాయకత్వం సైతం జాతీయ హోదా కోసం కేంద్రంపై ఒత్తిడి చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.



సమ్మక్క తల్లి గురించి పార్లమెంట్‌లో ప్రస్తావించడం నా అదృష్టం

సమ్మక్క సారలమ్మల జాతరకు జాతీయ హోదా కల్పించాలని పార్లమెంట్‌లో ప్రస్తావించే అవకాశం రావడం నా పూర్వజన్మ సుకృతం. ఒకప్పుడు కాకతీయ యూనివర్సిటీ ప్రొఫెసర్‌గా, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్‌గా సమ్మక్క తల్లి గద్దెల వద్ద వలంటరీగా సేవలు చేసే అదృష్టం దక్కింది. ఇప్పుడు పార్లమెంట్‌లో మాట్లాడే అవకాశం కల్పించడానికి సమ్మక్క దయతోపాటు కేసీఆర్, ప్రజలకే ఆ క్రెడిట్ దక్కుతుంది. మేడారానికి జాతీయ హోదా అంశంలో కేంద్రం సానుకూలంగానే స్పందిస్తుందని భావిస్తున్నాను. రాష్ట్రం తరపున అన్ని రకాల ఒత్తిళ్లు చేస్తున్నాం. ఇప్పటికే అసెంబ్లీ సైతం ఏకగ్రీవంగా తీర్మానం చేసింది. కేంద్ర మంత్రులను సైతం కలిసాం. గిరిజన వ్యవహారాల మంత్రి ఓరంతోపాటు సాంస్కృతికశాఖమంత్రి మహేశ్‌వర్మను కూడా కలుస్తు న్నాం. సీఎం కేసీఆర్ కూడా ఈ విషయంపై మహేశ్వర్మతో చర్చించనున్నారు. కేంద్రం స్పందించే తీరును బ ట్టి తదుపరి కార్యాచరణ ఉంటుంది.

- ఎంపీ సీతారాంనాయక్

మెరుగైన రవాణా సేవలందించి సంస్థకు పేరుతేవాలి

తాడ్వాయి, జనవరి 06 : మేడారం సమ్మక్క-సారలమ్మల మహా జాతర సందర్భంగా అమ్మవార్ల దర్శనానికి వచ్చే భక్తులకు మెరుగైన రవాణా సౌకర్యం అందించి తెలంగాణా రోడ్డు రవాణా సంస్థకు మంచి పేరు తీసుకురావాలని ఆర్టీసీ ఈడీ సత్యనారాయణ సూచించారు. శనివారం మేడారంలోని ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో తెలంగాణలోని ఆర్ఎంలు, బస్ డిపోల మేనేజర్లతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతరలో విధులు నిర్వహించే డ్రైవర్లను అనుభవం ఉన్నవారినే విధుల్లోకి తీసుకోవాలని అన్నారు. బస్సులు మధ్యలో ఆగకుండా ఉండేందుకు చర్యలు చేపట్టడంతోపాటు కండీషన్‌లో లేని బస్సులను జాతరలో వినియోగించవద్దని, ఒకవేళ ఏదైనా కారణంతో బస్సు రోడ్డుపై నిలిస్తే వెంటనే అడవిలోకి బస్సును తరలించి ట్రాఫిక్ సమస్యలు రాకుండా చేపట్టాలని అన్నారు. గతంలో ఏ జిల్లా బస్సు ఆ జిల్లాకు మాత్రమే వెళ్లేదని, ఈసారి జాతరలో భక్తుల రద్దీని బట్టి ఏ జిల్లా బస్సైనా మరో జిల్లాకు వెళ్లేలా చర్యలు చేపట్టామని తెలిపారు. భక్తులు తిరుగు ప్రయాణంలో ఇబ్బందులు పడకుండా ప్రతి జిల్లాకు ఒక బూత్‌ను ఏర్పాటు చేశామని, భక్తులు ఎక్కువ శ్రమ లేకుండానే వారి గమ్యస్థానాలకు చేరుకునేలా ఏర్పాట్లు చేశామని అన్నారు. మొత్తం క్యూలైన్లలో బూత్‌లు ఏర్పాటు చేశామని, ట్రాఫిక్ రద్దీని బట్టి బస్సులు నడుపుతామని తెలిపారు. జాతరకు వచ్చే భక్తులను గమ్యస్థానాలకు చేరవేసేందుకు సరిపడా క్యూలైన్లను ఏర్పాటు చేశామని, ఒక పాయింట్ వద్ద బస్సులు లేకుంటే పక్కనే ఖాళీగా ఉన్న మరో డిపోకు చెందిన బస్సులో ప్రయాణికులను ఎక్కించి పంపాలని సూచించారు. జాతర సమయంలో కమ్యూనికేషన్ ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు వైర్‌లెస్ సెట్లు అందుబాటులో ఉంటాయని, అదనంగా వైఫై సేవలు అందుబాటులోకి తెస్తామని తెలిపారు. అన్ని డిపోల సిబ్బంది సహకారం అందించుకుంటూ జాతర భక్తులకు ఇబ్బందులు కలుగకుండా చూడాలని అన్నారు. కార్యక్రమంలో ఆర్ఎం సూర్యకిరణ్‌తోపాటు పలు జిల్లాల డీఎంలు ఉన్నారు.



మాట్లాడుతున్న ఈడి సత్యనారాయణ

Endowment policy

- It runs only for a limited period or up to a particular is the policy money becomes due at the end of the period ossified in the policy any case however the accused dies before the specified time the policy money is paid at the time of death the Premium have to be paid till the date of maturity the timer time when the policy becomes payable this type of life policy convince the advantages of investment for old age with that of protection for the accused family in the event of his premature death under pure endowment policy the policy money becomes payable only if I should services the endowment terms if he died before the endowment I'm nothing is payable.

For Feedback...
vijetha.nt@gmail.com

విజేత

What are the merits of road transport?



K. NARESH GOUD
COMMERCE
Sr. FACULTY
HYDERABAD
9542564256



INTER SPECIAL
Sr. COMMERCE

Powers and functions of IRDA

1. Protection of interest of policyholders in matters concerning assigning a policy nomination by policyholders insurable interest settlement of Insurance claim surrender value of policy and other terms and conditions of contract of insurance.
2. Specifying the request qualifications and practical training for insurance intermediate or agents.
3. Specifying the code of conduct for surveyors and loss assessors.
4. Promoting efficient in the conduct of insurance business.
5. Promoting and regulating professional organisations connected with the insurance free insurance business leveling fee and other charges for carrying out the purposes of IRDA Act.
6. Calling for information from undertaking inspection of conducting enquiries and litigations including audit of Insurers, insurance intermediates and other organisations connected with the insurance business.
7. Regulating investment of funds by insurance companies regulating maintenance of margin of solvency.
8. Adjudication of disputes between insurers and intermediaries or insurance intermediaries.
9. Supervising The functioning of the trash advisory committee.
10. Exercising search other powers as may be prescribed.

- **From the following recipes and payments accounts prepare income and expenditure account of a sports club Naziabad.**

RECEIPTS AND PAYMENTS A/C

RECEIPTS	AMT	PAYMENTS	AMT
To	15000	By Land	10000
Subscriptions	50000	By Building	40000
To Donations	10000	By Furniture	10000
To Legacies	5000	By Sports	5000
To Entrance	3000	material	6000
Fee	17000	By Sports	
To Life	5000	expenditure	4000
membership fee	500	By General	28000
To Sports		expenses and	
income		maintenance	
To Sundries		By Balance c/d	
To Sale of old			
newspapers	105000		105000

Additional information:
1. Capitalize 50% of the donations, legacies, entrance fee and life membership fee.
2. Subscriptions still outstanding amount to 5000.
3. Depreciate sports material by 10%.

Income and expenditure a/c

Expenditure	AMT	income	AMT
To General	1000	By Subscriptions	20000
expenses			
	6000	(15000+5000)	25000
To Sports			
expenditure	4000	By Donations	5000
		50%	
To Ground		To Legacies 50%	1500
expenses and	500		
maintenance			2500
		To Life	
To Sports	63500	membership	
material		fee50%	17000
depreciation			
		To Entrance fee	5000
5000X10/100		50%	
		By Sports	
To Surplus		income	500
		By Sundries	
	76500	By Sale of old	76500
		newspapers	

- **What are the merits and demerits of road transport?**
This is the ancient form of transport event today it remains the commonest form of transport

Merits

1. **Cheapness**
- All forms of animal driven and man and motor driven transport are cheaper compared to the other forms on account of less maintenance expenses of the way the lying and maintenance expenses roads are the responsibility of the state.
2. **Safety**
- Damage due to the handling of goods to lessen this form of transport.
3. **Flexibility**
- Disadvantages could be climate only by road transport it may go near to near place of loading and delivery the goods at the place of use that to do services is one of the most attractive feature of road transport.

Demerits

1. **Irregular operation**
- Most of the transporting System Operating on road or not coordinated therefore they play according to their convenience.
2. **Limited carrying capacity**
- Limited load carrying capacity is one of the drawbacks of road transport there is a limit beyond which they cannot carry.
3. **Slow speed**
- Speech is an Essential elements in marketing of goods and services especially in the present day comparative market the rule of first come first succeed applies.
4. **Rates**
- The rate structure is obtained oscillating in character hence it creates problems for companies that consider permanency of physical distribution cost a Prestige.

Mixed policy

- It is also known as time and voyage policy is Dev sheets to ensure the object matter on a particular voyage for a specific period of time is it may be insured for you voyage between Chennai to Tokyo for a period of 6 months under a mixed policy.

- **From the following recipes and payments accounts prepare income and expenditure account of a Sri kala nilayam medak as on 31/03/2015**

RECEIPTS AND PAYMENTS A/C

RECEIPTS	AMT	PAYMENTS	AMT
To	4000	By Salaries	3000
Subscriptions		By	
To	2080	Entertainment	1600
Entertainment	120	expenses	600
receipts		By General	2000
To Sale of old		expenses	1400
furniture		By Investments	600
(Book value :	3000	By Printing	600
200)		By Furniture	
To Donations		By Balance c/d	
	9800		9800

Additional information:
1. Outstanding salaries 500.
2. Subscriptions still outstanding amount to 500.
3. Depreciate Furniture by 10%.

Income and expenditure a/c

Expenditure	amt	income	amt
To Salaries	3500	By	5000
(3000+500)		Subscriptions	
To	1600	(4000+1000)	
Entertainment			2080
expenses		By	
		Entertainment	160
To General	600	receipts	
expenses		By Deficit	
To printing	1400		
To DEP on			
furniture	60		
(600X10/100)			
To loss of old	80		
furniture			
sold(200-120)			
	7240		7240

అపర భగీరథుడు.. ముఖ్యమంత్రి కేసీఆర్


సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న మిషన్ భగీరథ రాష్ట్ర వైస్ చైర్మన్ వేముల ప్రశాంత్‌రెడ్డి

- 'మిషన్ భగీరథ'తో ప్రతీ ఇంటికి శుద్ధి చేసిన జలాలు
- కొద్ది రోజుల్లోనే 24 వేల గ్రామాలకు తాగునీరు
- ప్రాజెక్ట్ కోసం రెండేళ్లలోనే రూ. 21 వేల కోట్ల కేటాయింపు
- రోడ్లు, భవనాల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు, మిషన్ భగీరథ వైస్ చైర్మన్ వీ ప్రశాంత్‌రెడ్డి

మరిపెడ, నమస్తేతెలంగాణ : ప్రజా ప్రయోజనాల కోసం ఏ పనినైనా ముఖ్యమంత్రి కేసీఆర్ పట్టువిడవని విక్రమార్కుడిలా చేసి చూపిస్తున్నారని, ఆయన అపర భగీరథుడని రోడ్లు, భవనాల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు, మిషన్ భగీరథ పథకం రాష్ట్ర వైస్ చైర్మన్ వేముల ప్రశాంత్‌రెడ్డి అన్నారు. మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలోని అబ్బాయిపాలెం ఎదెళ్లగుట్ట వద్ద నిర్మాణంలో ఉన్న పాలేరు వాటర్‌గ్రిడ్ హెడ్‌వర్క్ పనులను శనివారం వారు ఉమ్మడి వరంగల్ జిల్లాలోని పరిపాలన యంత్రాంగం, మిషన్ భగీరథ పర్యవేక్షక ఇంజినీర్లు, వర్క్ ఏజెన్సీలతో కలిసి పరిశీలించారు. అనంతరం సీఎం పీఎస్ స్మిత సబర్వాల్ అధ్యక్షతన ప్రత్యేక సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల, ప్రశాంత్‌రెడ్డి డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్‌తో కలిసి మాట్లాడారు. దేశంలోనే ఏ ముఖ్యమంత్రి చేయలేని విధంగా పల్లె, పట్టణ ప్రజలకు నదీజలాలను శుద్ధి చేసి అందించాలనే ఏకైక లక్ష్యంతో రెండేళ్ల క్రితం మిషన్ భగీరథ పథకాన్ని కేసీఆర్ ప్రారంభించారన్నారు. రూ. 40 వేల కోట్లతో 26 నియోజకవర్గాల్లోని 24 వేల ఆవాస ప్రాంతాలకు తాగునీరు అందించేలా పనులకు రూపకల్పన చేశారన్నారు. ఇప్పుడు ఆ పనులు చివరి దశకు చేరుకున్నాయని చెప్పారు. మరికొద్ది రోజుల్లోనే 24 వేల గ్రామాలకు తాగునీరు అందిస్తామన్నారు. పూర్తిగా వెనుకబడిన వాటర్ ట్రీట్‌మెంట్ హెడ్‌వర్క్‌లను పరిశీలించి అధికారులు, వర్క్ ఏజెన్సీలతో సమీక్షించినట్లు వివరించారు.

30లోగా ట్రయల్ రన్

ఈ నెల 30వ తేదీలోగా ట్రయల్ రన్ నిర్వహించి, ఫిబ్రవరి చివరి కల్లా ప్రజలకు శుద్ధి చేసిన నదీజలాలను అందిస్తామని తుమ్మల నాగేశ్వర్‌రావు, ప్రశాంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ఈ పథకానికి ప్రభుత్వం రెండేళ్లల్లోనే సుమారు రూ.21 వేల కోట్లు ఖర్చు చేసిందన్నారు. అధికారులు, కాంట్రాక్టర్లతో అహోరాత్రులు పని చేయిస్తున్నట్లు చెప్పారు. దీంతో పనులు చివరి అంకానికి చేరుకున్నాయన్నారు. ఎక్కడైతే అలసత్వం జరుగుతుందో అక్కడికి వెళ్లి అధికారులు, కాంట్రాక్టర్లతో మాట్లాడి, లోపాలను సరిదిద్దుతున్నట్లు చెప్పారు. సమీక్షలో ఎమ్మెల్యే మదన్‌లాల్, యాదాద్రి జిల్లా కలెక్టర్ అనితారాంచంద్రన్, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు జ్ఞానేశ్వర్, సీఈ విజయ్‌పాల్‌రెడ్డి, ఈఎన్‌సీ సురేంద్రారెడ్డి, ఖమ్మం జెడ్పీ చైర్‌పర్సన్ కవిత, మహబూబాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నవీన్, జేసీ దామోదర్‌రెడ్డి, తొర్రూరు ఆర్డీవో కే కృష్ణవేణి, టీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు రామసహాయం రంగారెడ్డి, జిల్లా రైస్ మిల్లర్స్ అధ్యక్షుడు తాళ్లపెల్లి శ్రీనివాస్, గుగులోత్ వెంకన్న, మానుకోట ఏఎంసీ మాజీ చైర్మన్ ఆర్ సత్యనారాయణరెడ్డి, మెగా కంపెనీ సీజీఎం రాజేశ్వర్‌రావు పాల్గొన్నారు.


మంత్రి తుమ్మల, వైస్‌చైర్మన్ ప్రశాంత్‌రెడ్డికి స్వాగతం పలుకుతున్న ఎమ్మెల్యే రెడ్యానాయక్

ప్రజాప్రతినిధులు, అధికారులకు స్వాగతం

ఐదు జిల్లాల వాటర్‌ట్రీట్‌మెంట్ పనులతోపాటు ఇంట్రా విలేజ్ పనుల ప్రగతి, పెండింగ్ పనుల సత్వర పూర్తి కోసం దిశానిర్దేశం చేసేందుకు మరిపెడ మండలం అబ్బాయిపాలెం ఎదెళ్లగుట్ట వద్దకు వచ్చిన మిషన్ భగీరథ వైస్ చైర్మన్ వేముల ప్రశాంత్‌రెడ్డి, సీఎం పీఎస్ స్మిత సబర్వాల్‌కు ఎమ్మెల్యే రెడ్యానాయక్ పుష్పగుచ్ఛం అందజేసి ఘన స్వాగతం పలికారు. స్థానిక ట్రైబల్ వెల్ఫేర్ బాలికల మినీ గురుకుల పాఠశాల వద్ద ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ వద్దకు హెలిక్యాప్టర్ ద్వారా చేరుకున్న వారికి ఎమ్మెల్యేతోపాటు వివిధ జిల్లాల ప్రజాప్రతినిధులు, అధికారులు స్వాగతం పలికారు. అలాగే, మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావుకు కూడా స్వాగతం పలికారు.

రెండు నెలల్లో నీటి సరఫరా జరగాలి

రెండు నెలల్లోనే పనులు పూర్తి చేసి, ట్రయల్ రన్ నిర్వహించి, ప్రజలకు నదీజలాలను అందించాలని పర్యవేక్షక ఇంజినీర్లు, వర్క్ ఏజెన్సీలను వేముల ప్రశాంత్‌రెడ్డి ఆదేశించారు. సమీక్షలో ఉమ్మడి వరంగల్ జిల్లాలోని పాలేరు, ఎల్‌ఎండీ పరకాల, మంథని భూపాలపల్లి, గోదావరి మంగపేట, జనగామ, యాదాద్రి సెగ్మెంట్ల వాటర్ ట్రీట్‌మెంట్, ఓహెచ్‌ఎస్‌ఆర్ మొదటి దశ పనుల వివరాలను అధికారులు, వర్క్ ఏజెన్సీలను అడిగి తెలుసుకున్నారు. పాలేరు సెగ్మెంట్ కింద వరంగల్ రూరల్ జిల్లాలోని రాయపర్తి, ఖమ్మం జిల్లాలోని తిరుమలాయపాలెం కలిపి మొత్తం 21(కొత్తగా ఏర్పడిన మండలాలను కలుపుకుని) మండలాల్లోని 1706 ఆవాస ప్రాంతాలు, రెండు పట్టణాలకు నీళ్లు ఇవ్వాల్సి ఉండగా, జనవరి 15వ తేదీలోగా 614 ఆవాస ప్రాంతాలు, 20వ తేదీ వరకు 396, 31లోగా 700 ఆవాస ప్రాంతాలకు తాగునీరు అందేలా ట్రయల్ రన్ పూర్తి చేయనున్నట్లు అధికారులు, వర్క్ ఏజెన్సీల బాధ్యులు వివరించారు. అలాగే, మొదటి విడత గ్రామాలకు ఇంట్రా విలేజ్ పైపులైన్ల పనులు పూర్తి చేశామని పర్యవేక్షక ఇంజినీర్లు చెప్పారు. రెండు, మూడో విడత పనులను ఎప్పుడు పూర్తి చేస్తారో చెప్పాలని ప్రశాంత్‌రెడ్డి కోరారు. పనుల ఆలస్యంపై అధికారులను మందలించారు. సంబంధిత ఎస్‌ఈ రాములు పనుల పురోగతిని వివరించారు. ఎల్‌ఎండీ పరకాల సెగ్మెంట్ పరిధిలోని హెడ్‌వర్క్ పనులు పూర్తయ్యాయని ఇంజినీర్లు వివరించారు. జీఎల్‌బీఆర్, ఓహెచ్‌బీఆర్ ట్యాంకుల నిర్మాణ పనులు పూర్తి దశకు చేరుకున్నట్లు తెలిపారు. ఎలక్ట్రికల్, మెకానికల్ పనులు పూర్తి కావొచ్చాయన్నారు. రా వాటర్ ట్రయల్ రన్ పూర్తి చేశామన్నారు. వర్ధన్నపేట, స్టేషన్‌ఘన్‌పూర్ మండలాల పనులు జరుగుతున్నాయని, 74 కిలోమీటర్ల మెయిన్ పైపులైన్ల పనులకు 56 కి.మీ. పూర్తి చేశామన్నారు.

చేతకాకపోతే తప్పుకోండి..

మిషన్ భగీరథ పనుల ఆలస్యం విషయంలో ఇంజినీర్లు, వర్క్ ఏజెన్సీలపై స్మిత సబర్వాల్, వేముల ప్రశాంత్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. తమను తప్పుదోవ పట్టించొద్దని, చేత కాకపోతే చెప్పండి.. ప్రత్యామ్నాయం చూసుకుంటామని హెచ్చరించారు. ఎప్పటి వరకు పూర్తి చేస్తారో వర్క్ ఏజెన్సీతో మాట్లాడి లిఖిత పూర్వకంగా హామీ తీసుకోవాలని పర్యవేక్షక ఇంజినీర్లను ఆదేశించారు. మంథని-భూపాలపల్లి, గోదావరి-మంగపేట, జనగామ, యాదాద్రి పనుల ప్రగతిపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రంలోనే ఉమ్మడి వరంగల్ జిల్లా పనులు ఆలస్యమవుతున్నాయని చురకలు వేశారు. అనంతరం ఈఎన్‌సీ సురేంద్రారెడ్డి మాట్లాడుతూ అధికారులు, వర్క్ ఏజెన్సీలను సమన్వయ పరుస్తూ ఫిబ్రవరిలోగా పనులను పూర్తిస్తామన్నారు.

పల్లెలను ప్రగతిబాట పట్టించడమే ధ్యేయం

- నియోజకవర్గ అభివృద్ధికి రూ.40 కోట్ల నిధులు
- సివిల్ సప్లయ్ కార్పొరేషన్ చైర్మన్ పెద్ది సుదర్శన్‌రెడ్డి
- నల్లబెల్లి మండలంలో మూడో విడత పల్లె ప్రగతి యాత్ర

నల్లబెల్లి(దుగ్గొండి), జనవరి 06 : పల్లెలను ప్రగతిబాట పట్టించడమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తోందని సివిల్ సప్లయ్ కార్పొరేషన్ చైర్మన్ పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. నర్సంపేట డివిజన్‌లో చేపట్టిన పల్లెప్రగతి యాత్ర మూడో విడతలో భాగంగా శుక్రవారం రాత్రి నల్లబెల్లి మండలానికి చేరుకున్న పెద్ది నారక్కపేట గ్రామంలో పల్లెనిద్ర చేశారు. శనివారం ఉదయం 6.30 గంటలకు గ్రామంలో యాత్ర కొనసాగించారు. గడప గడపకూ తిరుగుతూ ప్రతి ఒక్కరిని ఆత్మీయంగా పలకరించారు. వారి సమస్యలను తెలుసుకుంటూ ముందుకుసాగారు. పొద్దుపోయేవరకు మండలంలోని నారక్కపేట, గుండ్లపాడ్, నాగరాజుపల్లి, రుద్రగూడెం, మామీండ్లవీరయ్యపల్లి, ఒల్లెనర్సయ్యపల్లి, బజ్జుతండా, గాంధీనగర్, పంతులుపల్లి గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు మంగళహారతులు, బోనాలు, బతుకమ్మలతో పెద్దికి ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో రూ.80లక్షల అభివృద్ధి పనులకు పెద్ది శంకుస్థాపనలు చేశారు. ఆయా గ్రామాల కూడలిల్లో స్థానిక టీఆర్ఎస్ నాయకులతో కలిసి టీఆర్‌ఎస్ జెండాలను ఆవిష్కరించారు. గుండ్లపాడ్ గ్రామంలోని శివాలయం, రుద్రగూడెంలోని శ్రీఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అలాగే, పల్లెప్రగతి యాత్రలో భాగంగా వివిధ గ్రామాల నుంచి పార్టీలో చేరిన వారికి గులాబీ కండువాలను కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఆయా గ్రామాల్లో జరిగిన సమావేశాల్లో పెద్ది మాట్లాడుతూ ప్రజాసంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన అనేక ప్రజాసంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా కృషి చేస్తున్నట్లు చెప్పారు. పల్లెప్రగతి ద్వారా ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను పరిష్కరించిన తర్వాత మళ్లీ గ్రామానికి వస్తానని తెలిపారు. అలాగే, గ్రామాల్లో కుటీర పరిశ్రమలను ఏర్పాటు చేయబోతున్నట్లు పెద్ది తెలిపారు. ఈ మేరకు నియోజకవర్గంలో 140 యునిట్లను తీసుకొచ్చామన్నారు. ఇప్పటికే నర్సంపేటలో ఆరు కుటీర పరిశ్రమలను ప్రారంభించినట్లు తెలిపారు. నల్లబెల్లిలో మహిళల కోసం 35శాతం సబ్సిడీతో కుటీర పరిశ్రమ యూనిట్లు ఇచ్చేందుకు తాము సిద్ధంగా ఉన్నామన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ బానోతు సారంగపాణి, టీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు ఊడుగుల ప్రవీణ్, ఎన్నారై టీఆర్‌ఎస్ సెల్ అధికార ప్రతినిధి శానబోయిన రాజ్‌కుమార్, జేపాల్‌రెడ్డి, బుర్రి తిరుపతి, గోనె యువరాజ్, పిల్లల నాగరాజు, యాపశెట్టి రాజు, లక్ష్మారెడ్డి, సర్పంచ్‌లు రామారావు, ఓదేలు, మామీండ్ల మోహన్‌రెడ్డి, ఆవుల సదయ్య, సీతారాంరెడ్డి, రఘుపతిరెడ్డి, వీవో సంఘాల అధ్యక్షులు, నాయకులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న పెద్ది సుదర్శన్‌రెడ్డి


నారక్కపేటలో వృద్ధురాలిని పలకరిస్తున్న పెద్ది

తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్ జిల్లా కమిటీ ఎన్నిక

చెన్నారావుపేట, జనవరి 06: తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్(మహిళాభివృద్ధి, శిశుసంక్షేమ శాఖ) జిల్లా అధ్యక్షుడిగా టి.చిన్నపురెడ్డి ఎన్నికైనట్లు ఎన్నికల అధికారులు పున్నారెడ్డి, శ్రీదేవి, రమణ, విద్యాసాగర్ తెలిపారు. ఈ మేరకు శనివారం కమిటీ ఎన్నికలను ఆ శాఖా కార్యాలయం ఆవరణలో నిర్వహించారు. ఉపాధ్యక్షులుగా డీ వినోద, కార్యదర్శిగా టీ పద్మావతి, సహాయ కార్యదర్శిగా టీ కోమలత, కోశాధికారిగా వీ సుజాత, వ్యవహారాల కార్యదర్శిగా మహ్మద్ మజరుద్దీన్, ప్రచార కార్యదర్శిగా మహ్మద్ ఇమ్రాన్, ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా పూలమ్మ, శ్యామలను ఎన్నుకున్నట్లు పేర్కొన్నారు.


పండిట్ పరిషత్ క్యాలెండర్ ఆవిష్కరణ

నర్సంపేట,నమస్తేతెలంగాణ : రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిట్ పరిషత్ జిల్లా శాఖ క్యాలెండర్‌ను డీఈవో కే నారాయణరెడ్డి శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని హైస్కూళ్లలో పనిచేస్తున్న భాషా పండిట్‌లకు వెంటనే స్పెషల్ పే మంజూరుకు కృషిచేస్తానన్నారు. కార్యక్రమంలో సొల్లేటి లక్ష్మీనారాయణ, కుమారస్వామి, కృష్ణమూర్తి, వీ సదానందం, దామోదర్, ధర్మారావు, సుజాత, రాజేశ్వరీ, శ్రీదేవి పాల్గొన్నారు.


క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న డీఈవో నారాయణరెడ్డి

సంక్రాంతి శుభాకాంక్షలతో...

ఈ నెల 10న బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 70 MM A/C ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్

ఎన్.టి.ఆర్. గార్డెన్స్
ఐనాక్స్ - బంజారాహిల్స్
ఐనాక్స్ MP MALL - కాచిగూడ
పివిఆర్ - బంజారాహిల్స్
పివిఆర్ ఇన్ఆర్బిట్‌మాల్-మాదాపూర్
పివిఆర్ - పంజాగుట్ట
పివిఆర్ Forum Mall - కూకట్‌పల్లి
సినీపోలిస్-కూకట్‌పల్లి
సినీపోలిస్-మల్కాజ్‌గిరి
మంత్రామాల్ -అత్తాపూర్
బిగ్ సినిమాస్ - అమీర్‌పేట్
బిగ్ సినిమాస్ - శామీర్‌పేట్
సినీప్లానెట్ - కొంపల్లి
మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
జిపిఆర్-కూకట్‌పల్లి
సినీ స్క్వేర్ - ఉప్పల్
రాధిక - కాప్రా
M CUBE - అత్తాపూర్
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
లక్ష్మీకళ -మూసాపేట్
షా కాంప్లెక్స్ - హెచ్.ఎమ్.టి చింతల్
విజయలక్ష్మి కాంప్లెక్స్ - ఎల్.బి.నగర్
తాల్లూరి - ఇసిఐఎల్‌క్రాస్‌రోడ్స్
సినీటౌన్ - మియాపూర్
టివోళి - సికింద్రాబాద్

దేవి 70 MM A/C ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్

సంధ్య 35 MM A/C ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ (2 DAYS)

మహాలక్ష్మి 70 ఎంఎం - కొత్తపేట్
శాంతి 70 ఎంఎం - నారాయణగూడ
మహాలక్ష్మి 35 ఎంఎం - కొత్తపేట్

సంగీత - ఆర్.సి.పురం
ఈశ్వర్ - అత్తాపూర్

తారకరామ - కాచిగూడ
పద్మావతి - కాచిగూడ
రామకృష్ణ - అబిడ్స్
మంజు - సికింద్రాబాద్
అంజలి - సికింద్రాబాద్
భ్రమరాంబ - కూకట్‌పల్లి
మల్లిఖార్జున - కూకట్‌పల్లి
శివపార్వతి - కూకట్‌పల్లి
అర్జున్ - కూకట్‌పల్లి
విశ్వనాథ్ - కూకట్‌పల్లి
రాజధాని కాంప్లెక్స్ 70 ఎంఎం - దిల్‌సుఖ్‌నగర్
వెంకటాద్రి - దిల్‌సుఖ్‌నగర్
మెగా - దిల్‌సుఖ్‌నగర్
కోణార్క్ - దిల్‌సుఖ్‌నగర్
శ్రీరాములు 70 - మూసాపేట్
రాఘవేంద్ర 70 - మల్కాజ్‌గిరి
రాఘవేంద్ర 35 - మల్కాజ్‌గిరి
రాఘవేంద్ర డీలక్స్ - మల్కాజ్‌గిరి
శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి
శారద - కాప్రా
SVR'S శివశక్తి - కాప్రా
భుజంగ - జీడిమెట్ల
రంగ - జీడిమెట్ల

శ్రీసాయిరాజ - ముషీరాబాద్
గోకుల్ - ఎర్రగడ్డ
నాగేంద్ర - కర్మన్‌ఘాట్
శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్
ఇంద్ర - కర్మన్‌ఘాట్
జ్యోతి - ఆర్.సి.పురం
శ్రీలత - ఆర్.సి.పురం
శ్రీదేవి - ఆర్.సి.పురం
శ్రీకృష్ణ - ఉప్పల్
శ్రీనివాస - ఉప్పల్
రాజ్యలక్ష్మి - ఉప్పల్
లక్ష్మీకళామందిర్ - అల్వాల్
నర్తకి - అల్వాల్
సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్
సెన్సేషన్ ఇన్సోమ్నియా - ఖైరతాబాద్
శ్రీరమణ 35 - అంబర్‌పేట్
శ్రీరమణ 70 - అంబర్‌పేట్
సుష్మ - వనస్థలిపురం
సంపూర్ణ - వనస్థలిపురం
విష్ణు - వనస్థలిపురం


రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్
వైజయంతి - నాచారం
సాయిరంగ - మియాపూర్
అంబ - మెహదీపట్నం
అలంకార్ (ప్రతాప్) - లంగర్‌హౌజ్
విజేత - బోరబండ
సత్యం - అమీర్‌పేట్
BR హైటెక్ - మాదాపూర్
సూపర్ - బాలాపూర్
ఆరాధన - తార్నాక
విమల్ - బాలానగర్
కళ్యాణి మూవీమ్యాక్స్ - బోయిన్‌పల్లి
యాకుత్ మహల్ - యాకుత్‌పుర
విజయలక్ష్మి - మహేశ్వరం
SV సినీస్క్వేర్ - పటాన్‌చెరు
రుక్మిణి - పటాన్‌చెరు
వెంకట్రామ - కాచిగూడ
శ్రీరామ - బహదూర్‌పుర

గెలాక్సీ - టోలిచౌకి
యాదగిరి - సంతోష్‌నగర్
ప్రియా - మల్లేపల్లి
శ్రీదేవి - చిలకలగూడ
శ్రీప్రేమ - తుక్కుగూడ
కృష్ణ సినిమా - నాగారం
స్వప్న 70 - కాటేదాన్
స్వప్న 35 - కాటేదాన్
సంతోష్ - ఇబ్రహీంపట్నం
జగదాంబ - ఘట్‌కేసర్
జ్యోతి - ఐడిఎ బొల్లారం
కృష్ణ సినిమా - అలియాబాద్
సెలక్ట్ - మచ్చబొల్లారం
వెంకటసాయి - కీసర
లక్ష్మి - శంషాబాద్
గణేష్ - శంషాబాద్
వెంకటేశ్వర - మేడ్చల్

మరియు మీ అభిమాన థియేటర్లలో

సంక్రాంతి శుభాకాంక్షలతో...

ఈ నెల 12న బ్రహ్మాండమైన విడుదల



దేవి 70 MM A/C ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్

Enjoy 4k Digital projection & Dolby atmos sound System

భ్రమరాంబ 70 ఎంఎం - కూకట్‌పల్లి | కోణార్క్ 70 ఎంఎం - దిల్‌సుఖ్‌నగర్

ASIAN LAXMIKALA CINEPRIDE లక్ష్మీకళ సినీప్రైడ్ -మూసాపేట్ | ASIAN LAXMIKALA CINEPRIDE శశికళ సినీప్రైడ్ -మూసాపేట్

సత్యం 70 ఎంఎం - అమీర్‌పేట్ | ప్రశాంత్ 70 ఎంఎం - సికింద్రాబాద్ | స్వప్న కాంప్లెక్స్ - కాటేదాన్

ASIAN GPR MULTIPLEX జిపిఆర్-కూకట్‌పల్లి
ASIAN SHIVA GANGA శివగంగ-దిల్‌సుఖ్‌నగర్
Cine Planet Multiplex సినీప్లానెట్ - కొంపల్లి
PRASADS ఎన్.టి.ఆర్. గార్డెన్స్
PVR CINEMAS పివిఆర్ Forum Mall - కూకట్‌పల్లి
PVR CINEMAS పివిఆర్ - బంజారాహిల్స్

ASIAN CINE SQUARE సినీ స్క్వేర్ - ఉప్పల్
INOX BANJARA HILLS ఐనాక్స్ - బంజారాహిల్స్
INOX M.P.MALL - KACHIGUDA ఐనాక్స్ MP MALL - కాచిగూడ
PVR CINEMAS పివిఆర్ ఇనార్బిట్‌మాల్-మాదాపూర్
PVR CINEMAS పివిఆర్ -పంజాగుట్ట
MIRAJ CINEMAS మిరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్

ASIAN RADHIKA MOVIEPLEX రాధిక- కాప్రా
BIG CINEMAS బిగ్ సినిమాస్ - అమీర్‌పేట్
BIG CINEMAS బిగ్ సినిమాస్ - శామీర్‌పేట్
Cinepolis సినీపోలిస్-కూకట్‌పల్లి
Cinepolis సినీపోలిస్-మల్కాజ్‌గిరి
Cinepolis మంత్రామాల్ -అత్తాపూర్

ASIAN CINEMAS ATTAPUR M CUBE - అత్తాపూర్
MULTIPLEX BVK VIJAYA LAKSHMI విజయలక్ష్మి కాంప్లెక్స్ - ఎల్.బి.నగర్
Cinetown MIYAPUR సినీటౌన్ - మియాపూర్
T² Multiplex తాల్లూరి - ఇసిఐఎల్‌క్రాస్‌రోడ్స్
ASIAN SHAH SHAHENSHAH షా కాంప్లెక్స్ - హెచ్.ఎమ్.టి చింతల్
ASIAN CINEMAS శ్రీదేవి మాల్ - హన్మకొండ
GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్

రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి
రంగ - జీడిమెట్ల
విమల్ - బాలానగర్
విష్ణు - వనస్థలిపురం

శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్
శ్రీదేవి - ఆర్.సి.పురం
రాజ్యలక్ష్మి - ఉప్పల్
సంతోష్ 70- అబిడ్స్
శివరంజని - ఇస్నాపూర్

అంబ - మెహదీపట్నం
ఆరాధన - తార్నాక
నాగేంద్ర - కర్మన్‌ఘాట్
మెట్రో - బహదూర్‌పుర
శ్రీ సాయిపూజ - సూరారం

సెన్సేషన్ ఇన్సోమ్నియా - ఖైరతాబాద్
SVC మహాలక్ష్మి - కొత్తపేట్
కుమార్ 70- కాచిగూడ
రుక్మిణి - పటాన్‌చెరు
లక్ష్మి 70- శంషాబాద్

మరియు మీ అభిమాన థియేటర్లలో... GLOBAL CINEMAS GLOBAL CINEMAS LLP

పూర్వ విద్యార్థుల ఔదార్యం!

కరస్పాండెంట్ కుటుంబానికి రూ.50వేలు సాయం

శాయంపేట : మండలంలోని మైలారం గ్రామంలోని శ్రీరాం విద్యానికేతన్‌లో చదువుకున్న పూర్వ విద్యార్థులు తమ ఔదార్యాన్ని చాటుకున్నారు. ఇటీవల ఆ పాఠశాల కరస్పాండెంట్ నాలికె చంద్రమౌళి గుండెపోటుతో మృతి చెందారు. ఈ క్రమంలో పూర్వ విద్యార్థులంతా ఆయన కుటుంబానికి అండగా నిలిచారు. శనివారం గ్రామంలో చంద్రమౌళి సంతాప సభను ఏర్పాటు చేశారు. పూర్వ విద్యార్థులంతా రూ.50వేలు పోగు చేసి చంద్రమౌళి కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో భూపాలపల్లి జిల్లా వ్యవసాయాధికారి అనురాధ, పూర్వ విద్యార్థులు రంగు శ్రీధర్, జయపాల్, పిలిప్, సుమన్, తిరుపతి పాల్గొన్నారు.

ఒగ్లాపూర్ వద్ద ప్రమాదం

దామెర: మండలంలోని ఒగ్లాపూర్ పవర్‌గ్రిడ్ వద్ద అదుపు తప్పి బైక్ పడిపోయిన ఘటనలో ఆత్మకూరు మండలం కటాక్షపూర్‌కు చెందిన ఇద్దరు వ్యక్తుల హన్మకొండకు వెళ్తుండగా ప్రమాదం జరిగినట్లుగా స్థానికులు తెలిపారు.

పెద్దకోడెపాకలో చోరీ

శాయంపేట : మండలంలోని పెద్దకోడెపాక గ్రామంలో పట్టపగలే చోరీ జరిగిన ఘటనపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై నరేశ్ కుమార్ శనివారం తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం పెద్దకోడెపాక గ్రామానికి చెందిన వావిళ్ల సమ్మక్క తన మనవడితో కలిసి అదే గ్రామంలో ఒక అద్దె ఇంట్లో నివసిస్తోంది. ఈ నెల 4న ఇంటికి తాళం వేసి సమ్మక్క కూలికి వెళ్లింది. మనుమడు సాయంత్రం కాలేజి నుంచి ఇంటికి వచ్చేసరికి ఇంటి వెనక తలుపులు తెరిచి ఉన్నట్లు గుర్తించాడు. వెంటనే సమ్మక్కకు ఫోన్ చేసి విషయం తెలిపాడు. నమ్మక్క వచ్చి చూసేసరికి బీరువా, సంచి లో దాచిన రూ. 1500 నగదుతో పాటు 18 తులాల వెండి, బీరువాలో ఉన్న అర్ధతులం బంగారం, మ రో ఐదు తులాల పట్టగొలుసులు చోరీ జరిగినట్లు చెప్పా రు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై చెప్పారు.

అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్నా..

- నర్సింహులపల్లిని పంచాయతీగా మారుస్తా
- గత ఎమ్మెల్యేలు వెళ్లని గ్రామాలకు వెళ్తున్నా
- గ్రామంలోసీసీ రోడ్లు, వాటర్ ప్లాంట్ ప్రారంభం
- స్పీకర్ సిరికొండ మధుసూదనాచారి
- రాజుపల్లి-మల్లంపల్లి రోడ్డుకు రూ.2.05 కోట్లు మంజూరు



సమావేశంలో మాట్లాడుతున్న స్పీకర్ మధుసూదనాచారి

శాయంపేట, జనవరి 06 : మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే ధ్యేయంగా పనిచేస్తున్నానని స్పీకర్ సిరికొండ మధుసూదనాచారి అన్నారు. మండలంలోని నర్సింహులపల్లిలో ఎస్‌డీఎఫ్ నిధులు రూ.10లక్షలతో చేపట్టిన సీసీ రోడ్లు, రూ.3లక్షలతో ఏర్పాటు చేసిన వాటర్‌ప్లాంట్‌ను స్పీకర్ శనివారం ప్రారంభించారు. అనంతరం జరిగిన సమావేశంలో స్పీకర్ సిరికొండ మాట్లాడుతూ గత ఎమ్మెల్యేలు అభివృద్ధిని విస్మరించారన్నారు. ఎన్నడూ వెళ్లని గ్రామాలకు స్పీకర్ హోదాలో ఉన్నప్పటికీ వెళ్తూ అభివృద్ధి పనులు చేస్తున్నానన్నారు. గత ఎమ్మెల్యేలతో పోల్చితే తాను ఒక్కో గ్రామానికి పది సార్లు వెళ్లిన సందర్భాలున్నాయని పేర్కొన్నారు. వారు చేయని అభివృద్ధిని మూడేళ్ల తాను చేశానని స్పష్టం చేశారు. ఎన్ని పనులు చేసినా గ్రామీణ ప్రాంతం కాబట్టి ఇంకా అనేక పనులు చేయాల్సిన అవసరముందన్నారు. గట్లకానిపర్తి, నర్సింహులపల్లి ప్రజలకు పులుకుర్తి గ్రామానికి రోడ్డు కావాలన్న ఆకాంక్ష ఉందని దానిని నెరవేర్చేందుకు ప్రయత్నం చేస్తానన్నారు. గట్లకానిపర్తి రైతులు పోచారం, సర్వాపురం ఏరియాకు కూడా వెళ్తారని దానిని గుర్తించి రవాణా సౌకర్యం కల్పించేందుకు సహకరిస్తానన్నారు. పులుకుర్తి రోడ్డుకు వచ్చే బడ్జెట్‌లో నిధులు మంజూరయ్యేలా కృషి చేస్తానన్నారు.రాజుపల్లి–మల్లంపల్లి వయా మంచినీళ్లపల్లికి రూ.2.05కోట్లు మంజూరయ్యాయని దీంతో నాలుగు కిలోమీటర్లు బీటీ రోడ్డు వేస్తారన్నారు. మండలంలో మారుమూల పల్లెలైన రాజుపల్లి, సాధన్‌పల్లి, కాట్రపల్లి ప్రజలు నిరంతరం నిత్యజీవిత అవసరాల కోసం ములుగు నియోజకవర్గంలోని మల్లంపల్లికి వెళ్లడం అలవాటన్నారు. కానీ అరవై ఏళ్లుగా రోడ్డు కోసం వారు విజ్ఞప్తి చేస్తున్నా ఏ ప్రభుత్వం స్పందించిన దాఖలాలు లేవన్నారు. తాను ప్రత్యేక శ్రద్ధ పెట్టి బీటీ రోడ్డుకు నిధులు మంజూరు చేయించి వారి చిరకాల కోరికను నెరవేర్చానన్నారు. నర్సింహులపల్లి అనేక సంవత్సరాలుగా నిర్లక్ష్యానికి గురైందని ఈ గ్రామాన్ని పంచాయతీగా చేసేందుకు ప్రయత్నం చేస్తున్నట్లు చెప్పారు. గట్లకానిపర్తికి 15వ సార్లు వచ్చానని, ప్రజలు కోరిన అనేక సమస్యలు పరిష్కరించామన్నారు. రాబోయే రోజుల్లో మరింత అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానన్నారు. సీఎం కేసీఆర్ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. వ్యవసాయానికి ఇరవై నాలుగు గంటల విద్యుత్ దేశానికే అదర్శంగా నిలిచిందన్నారు. అనేక మంచి పనులుచేస్తున్న ప్రభుత్వాన్ని ప్రజలు ఆశీర్వదించాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ వైనాల విజయ, ఎంపీటీసీ బొమ్మకంటి సుజాత, తహసీల్దార్ వెంకట భాస్కర్, ఎంపీపీ రమాదేవి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ నిమ్మల మహేందర్, ఎంపీటీసీ బగ్గి రమేశ్, పీఆర్ ఏఈ రవీందర్‌రెడ్డి, టీఆర్‌ఎస్ మండల కార్యదర్శి పోతు రమణారెడ్డి, సంయుక్త కార్యదర్శి కుమారస్వామి, రైతు సమన్వయ సమితి సభ్యుడు ప్రభాకర్, పాడి ప్రతాప్‌రెడ్డి, అశోక్, సమ్మిరెడ్డి, సారయ్య పాల్గొన్నారు.

తల్లిదండ్రుల ఆశయాలు నెరవేర్చాలి : ఎర్రబెల్లి దయాకర్‌రావు



భోజనం వడ్డిస్తున్న ఎమ్మెల్యే ఎర్రబెల్లి దయాకర్‌రావు

కొడకండ్ల : విద్యార్థులు తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలని పాలకుర్తి ఎమ్మెల్యే ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. శనివారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో దాతలు, ఎమ్మెల్యే సహకారంతో చేపట్టిన మధ్యాహ్న భోజన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. ప్రభుత్వం అందజేస్తున్న ప్రతీ సంక్షేమ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వ కళాశాలల బలోపేతం కోసం సర్కారు కృషి చేస్తోందని చెప్పారు. పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు సీఎం కేసీఆర్ గురుకుల పాఠశాలలను, కళాశాలలను ఏ ర్పాటు చేసి అన్ని విద్యా సంస్థల్లో మౌలిక వసతులు కల్పిస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వ నిధులతో పాటు తన సొంత ఖర్చులతో వసతులు కల్పించేందుకు ప్రయత్నిస్తానని హామీ ఇచ్చారు. నియోజకవర్గంలోని ప్రభుత్వ కళాశాలలో మధ్యాహ్న భోజనం సౌకర్యం కల్పించేందుకు కృషి చేస్తానని, స్థానికులు, విద్యాభిమానులు సహకరించాలని కోరారు. ఐఈ ఆర్‌జేడీ సుహాసిని మాట్లాడుతూ కళాశాలల్లో విద్యార్థులకు మౌలిక వసతులను ప్రభుత్వం ఏర్పాటు చేస్తోందని చెప్పారు. ఈ కార్యక్రమంలోరాష్ట్ర గిరిజన సహకా ర సంస్థ చైర్మన్ మోహన్‌గాంధీ నా యక్, ఉన్నత విద్యా జిల్లా అధికారి ఇం ద్రాణి పాల్గొన్నారు.



చేనేత కార్మికులతో మాట్లాడుతున్న ఏడీ హిమజకుమార్

చేనేత పరిశ్రమలో మహిళలకు పెద్దపీట

- వీవర్స్ సర్వీస్ సెంటర్ హైదరాబాద్ అసిస్టెంట్ డైరెక్టర్ హిమజకుమార్
- శాయంపేట క్లస్టర్ అభివృద్ధికి చర్యలు

శాయంపేట, జనవరి 06 : చేనేత పరిశ్రమలో మహిళలకు పె ద్దపీట వేస్తున్నట్లు వీవర్స్ సర్వీస్ సెంటర్ హైదరాబాద్ అసిస్టెంట్ డైరెక్టర్ హిమజకుమార్ అన్నారు. శాయంపేట చేనేత సహకార సంఘాన్ని శనివారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా వీవర్స్ సర్వీస్ సెంటర్ తరపున అమలు చేస్తున్న బ్లాక్ లెవల్ క్లస్టర్ ప్రోగ్రాంను ఆయన తనిఖీ చేశారు. అనంతరం ఏడీ మాట్లాడుతూ శాయంపేట చేనేత సంఘంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తరపున బ్లాక్‌లెవల్ క్లస్టర్ పో గ్రాంను అమలు చేస్తున్నామన్నారు. ఇందులో భాగంగా ఇప్పటికే 40 మంది కార్మికులకు వీవింగ్, డైయింగ్‌ల్లో శిక్షణ ఇచ్చామన్నారు. బీడీ కార్మికులు ఆ పని మానేసి మగ్గం నేసేందుకు ముందుకు రావడంతో ఇరవై మందికి వీవింగ్‌లో శిక్షణ పూర్తి చేశామన్నారు. చేనేత మగ్గం పనిచేసేందుకు ఇక్కడి మహిళలు ముందుకు వస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి 80 మంది మహిళల శిక్షణకు ప్రతిపాదనలు పంపించామని ఆమోదం రాగానే శిక్షణ ప్రారంభిస్తామని చెప్పారు. ఒక మహిళ నెలకు రూ.5వేలు సంపాదిస్తుందన్నారు. టవల్స్, బెడ్‌షీట్స్ ఇక్కడ తయారు చేస్తున్నారని దీనిని మార్చి ఆధునిక ఉత్పత్తుల వైపు మరలిస్తున్నామన్నారు. మహిళా సాధికారత సాధించడమే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉద్దేశమని సమయం ఉన్నపుడు వచ్చి వస్త్రం ఉత్పత్తి చేసి మళ్లీ కుటుంబాన్ని చూసుకునే వీలు ఉందని చెప్పారు. శాయంపేట వంటి గ్రామాల్లో ఉద్యోగ అవకాశాలున్నది చేనేత రంగంలోనేనన్నారు. దీనిని పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలన్నారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం త్రిఫ్ట్ పథకం కింద 8 శాతం నుంచి 16 శాతానికి పెంచి కార్మికులకు లాభం చేకూర్చిందన్నారు. యారన్‌లో యాభై శాతం సబ్సిడీ ఇస్తుందన్నారు. చేనేత పరిశ్రమ ఎక్కడికి పోదని ఇప్పుడు పుంజుకుంటుందని ఇదో సర్కిల్‌గా పనిచేస్తుందన్నారు. చేనేత కార్మికులు వేరే పనుల్లోకి వెళ్తే వారు మళ్లీ తిరిగిరావాలన్నారు. ఈ సందర్భంగా చేనేత పథకాలపై నమస్తే తెలంగాణ వివరణాత్మకంగా అనేక కథనాలు ఇవ్వడం వల్ల విస్తృత ప్రచారం లభించిందని అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో టెక్నికల్ సూపరింటెండెంట్ శ్రీనివాస్, డీవో సంపత్, ఏడీవో రవీంద్ర, చైర్మన్ శంకర్‌లింగం, అధికారులు పాల్గొన్నారు.